- ఉత్పత్తివల్ల ఆదాయం సృష్టించబడును. ఆదాయం వస్తుసేవలకు డిమాండ్‌ను కల్పించును. డిమాండ్‌వల్ల వస్తుసేవలపై వ్యయం జరుగును. వ్యయం తిరిగి ఉత్పత్తికి దారితీయును.




- అందుచే వీటిని Production – Distribution – Disposition గా చూపుతారు.
- కాబట్టి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి, ఆదాయం, వ్యయం సమానంగా ఉంటాయి. అందుచే జాతీయాదాయాన్ని మూడు పద్ధతుల్లో గణిస్తారు.

  1) Net Product Method (or) Value Added Method (ఉత్పత్తి మదింపు పద్ధతి)

  2) Income Method (ఆదాయ మదింపు పద్ధతి)

  3) Expenditure Method (వ్యయ మదింపు పద్ధతి)

**1. ఉత్పత్తి మదింపు పద్ధతి:**

దీనిని Product Method, Value Added Method, Industrial Origin Method, Net Output Method అని పిలుస్తారు. సైమన్ కుజినెట్స్ దీనిని 'ఉత్పత్తి సేవా పద్ధతి' అని పిలిచెను.

- ఆర్థిక వ్యవస్థలో సంవత్సరకాలంలో అంతిమ వస్తుసేవల ఉత్పత్తిని చేరిస్తే నికర ఉత్పత్తి వచ్చును.
- ఆర్థిక వ్యవస్థలో గల ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలో జరిగిన ఉత్పత్తిని చేరిస్తే మొత్తం ఉత్పత్తి (Gross Output) వస్తుంది. అయితే ఒక రంగంలో జరిగిన ఉత్పత్తిని మరొక రంగంలో ఉత్పత్తి కారకం (మధ్యంతర వస్తువు)గా వాడవచ్చు. అట్లాంటపుడు వాటి విలువను తీసివేయాలి.

**ఉదా:** మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్ Steel, Tyres మొ॥ వానిని కొని మారుతీ కార్లను ఉత్పత్తిచేస్తే, నికర ఉత్పత్తిలో జాతీయోత్పత్తి గణించేటపుడు మొత్తం Steel, Tyres, కార్ల ఉత్పత్తిని కాకుండా ప్రతిదశలో అదనంగా చేరిన విలువనే (Value Added) తీసుకోవాలి. అనగా కార్ల విలువనుంచి దాని తయారీకి ఉపయోగించిన మధ్యంతర వస్తువిలువ (Steel, Tyres) ను తీసివేయాలి.

- Gross Value Added = Gross value of output – Intermediate consumption
- Net value Added (NVA) = Gross valve Added (GVA) – Depreciation
- $NVA_{FC}$ = $NVA_{MP}$ – Net Indirect Taxes
- $NVA_{FC}$ నే ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర దేశీయోత్పత్తి అందురు. దీనికి NFIA చేరిస్తే $NNP_{FC}$ వచ్చును. ఇదే జాతీయాదాయం.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



దీనిని క్రిందివిధంగా చూపవచ్చు.

Gross value of output

↓

( – ) Intermediate consumption

↓

Gross Value Added ($GVA_{MP}$) or $GDP_{MP}$

↓

( – ) తరుగుదల

↓

Net Value Added ($NVA_{MP}$) or $NDP_{MP}$

↓

( – ) నికర పరోక్ష పన్నులు

↓

ఉత్పత్తికారకాల దృష్ట్యా నికర దేశీయ ఉత్పత్తి $NDP_{FC}$/ $NVA_{FC}$

↓

(+) నికర విదేశీకారక ఆదాయం (NFIA)

↓

జాతీయాదాయం ($NNP_{FC}$)

**ఉత్పత్తి మదింపు పద్ధతిలో తీసుకోవలసిన జాగ్రత్తలు (Precautions):**

1) ఒకే వస్తువు రెండుసార్లు లెక్కించకుండా జాగ్రత్తపడాలి. ఇందుకుగాను...
   ఎ) అంతిమ వస్తువులనే లెక్కలోకి తీసుకోవాలి (లేదా)
   బి) విలువ చేర్చిన పద్ధతినైనా వాడాలి.
2) ధరల పెరుగుదల ప్రభావం లేకుండా చూడాలి. దీనికై రెండు మార్గాలున్నాయి.
   ఎ) స్థిర ధరలలో జాతీయోత్పత్తిని గణించాలి (లేదా)
   బి) ప్రస్తుత ధరలలో గణించినప్పటికీ, డిఫ్లేటర్ సహాయంతో వాస్తవ ఆదాయంలోకి మార్చాలి.
3) స్వయం వినియోగం (Self consumption) మార్కెట్ ధరలలోకి రాదుకాబట్టి చేర్చాలి. **ఉదా:** రైతు సొంతానికి వాడుకున్న ఆహారధాన్యాలు.
4) సొంతంగా యజమాని ఉంటున్న ఇంటిసేవలు (Imputed Rent of owner occupied houses) చేర్చాలి. **ఉదా:** Imputed Rent, Imputed Interest.
5) గృహిణిసేవలు (Services of house wives) ద్రవ్యరూపంలో అంచనా వేయలేం. కాబట్టి జాతీయాదాయన్నుంచి మినహాయించాలి. **ఉదా:** వంట చేయుట, పిల్లల సంరక్షణ.
6) Second - hand goods లేదా existing commodities క్రయ, విక్రయాలు చేర్చరాదు. **ఉదా:** పాతకారు, పాత ఇల్లు, పాత పెయింటింగ్‌ల అమ్మకం చేర్చరాదు.
   **Note:** అయితే పాతవస్తువులు అమ్మేటపుడు బ్రోకర్ (Broker) కమీషన్ చేర్చాలి (అతని సేవలు ప్రస్తుత సంవత్సరానికి చెందినవి కాబట్టి)
7) Bonds and Shares అమ్మకాలు జాతీయాదాయంనుంచి మినహాయించాలి. (దీనివల్ల ఆస్తులు బదిలీ అవుతాయి కాని, నూతనంగా ఏవీ సృష్టించబడవు) అయితే Shares, Bonds అమ్మేటపుడు బ్రోకర్ సేవలు లెక్కించాలి.
8) మధ్యంతర వస్తువులను జాతీయాదాయంలో చేర్చరాదు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**Note:** ఇన్వెంటరీలలో పెరుగుదల జాతీయాదాయంలో చేర్చాలి, తరుగుదలను తీసివేయాలి.

**ఉత్పత్తి మదింపు పద్ధతిలో ఎదురయ్యే సమస్యలు:**

1) ఇన్వెంటరీలలో పెరుగుదల జాతీయాదాయానికి చేర్చాలి. అయితే ధరలలో మార్పువల్ల వీటి విలువను అంచనా వేయుటకష్టం.
2) తరుగుదలను అంచనా వేయుట కష్టం (కొన్న ధరపై అంచనావేయాలా? లేదా Replacement Cost ఆధారంగా అంచనావేయాలా? అనేది సమస్య).
3) విద్య, రవాణా వ్యయం లాంటివి అంతిమ వస్తువులా లేదా మధ్యంతర వస్తువులా అనేది చెప్పలేం.
4) మధ్యంతర వస్తువు, అంతిమ వస్తువు మధ్య స్పష్టమైన గీత గీయలేం. అది వాటి ఉపయోగంపై ఆధారపడును. పిండి (Flour) అనేది గృహాలకు అంతిమ వస్తువు కాగా, రొట్టెలు తయారు చేసేవాడి (Baker)కి అది మధ్యంతర వస్తువు.
5) జీవనాధార రంగంలోను, సొంత వ్యాపారంలోని ఉత్పత్తులకు సంబంధించి సరైన సమాచారం లభ్యం కావడంలేదు.
6) వస్తుసేవల విలువను ఉత్పత్తి వ్యయధరలలో లెక్కించాలా? టోకు ధరలా? చిల్లర ధరలలో లెక్కించాలా అనేది సమస్య.
7) మార్కెట్‌లోకి రాని Self - consumption, owner - occupied buildings Rents లాంటి వాటికి ధరలు నిర్ణయించుట కష్టం.
8) సేవలను తీసుకోవాలా? వద్దా? అనేది మరొక సమస్య.


వివిధ రంగాల నుంచి (Industrial Origin) జాతీయాదాయానికి ఎంతెంత వాటా వస్తున్నదీ? వివిధ రంగాల సాపేక్ష ప్రాధాన్యతలు ఎట్లా ఉంది? తెలుసుకొనేందుకు ఈ పద్ధతి ఉపయోగపడును.

**2. ఆదాయ మదింపు పద్ధతి (Income Method):**

- దీనిని **Factor Payment Method, Distributed Share Method, Income Paid Method, Income received Method** అని పిలుస్తారు.
- ఉత్పత్తికారకాలు (భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపన) తమ సేవలు అందించుటద్వారా ప్రతిఫలాలు (బాటకం, వేతనం, వడ్డీ, లాభాలు) పొందుతాయి. ఈ ప్రతిఫలాలను కలిపితే జాతీయాదాయం వస్తుంది.
- ఉత్పత్తి కారకాల సహాయంతో ఉత్పత్తి జరుగుతుంది. ఆ ఉత్పత్తి విలువ ఉత్పత్తి కారకాలకు చేరుతుంది. ఆ కారక ప్రతిఫలాలన్నీ కలిపితే జాతీయాదాయం వచ్చును. జాతీయాదాయం = భాటకం + వేతనం + వడ్డీ + లాభాలు + మిశ్రమ ఆదాయం
- ఉత్పత్తి కారకాలకు వచ్చే ఆదాయం రెండు రకాలుగా విభజించవచ్చు.

I) దేశీయ కారక ఆదాయం (Domestic Factor Income)

II) నికర విదేశీకారక ఆదాయం (Net Factor Income from abroad)






www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**I). దేశీయకారక ఆదాయాన్ని** 3 రకాలుగా విభజించవచ్చు.

1) శ్రమను అందిస్తే వచ్చే ఆదాయం (Labour Income/ Compensation of Employees)

2) మూలధనం/ ఆస్తులనుంచి ఆదాయం (Property Income/ Operating Surplus)

3) మిశ్రమ ఆదాయం (Mixed Income) ఒకే వ్యక్తి పై రెండింటిని అందిస్తే వచ్చే ఆదాయం.

**1. Compensation of Employees:** శ్రామికులు, ఉద్యోగస్థులు తమ శ్రమను అందించుట ద్వారా పొందే పరిహారం (ప్రతిఫలాలు) మూడు విధాలుగా ఉండును.

ఎ) ద్రవ్యరూపంలోగల వేతనాలు, జీతాలు. **ఉదా:** జీతం, డి.ఎ., హెచ్ఆర్ఎ, ఒటిఎ., బోనస్, కమీషన్, LTC (Leave Travel Concession) etc.

బి) వస్తురూపంలో అందించే పరిహారం (Compensation in Kind). **ఉదా:** ఉచిత గృహం, వైద్యం, ఉచితయూనిఫారం, ఆహారం, ఉచితవిద్య, రవాణా, వడ్డీలేకుండా రుణసదుపాయం, Creches for children of Employees etc.

సి) యాజమాన్యం ఉద్యోగులకిచ్చే సాంఘిక భద్రతా చెల్లింపులు (Employer's Contribution to social security schemes). **ఉదా:** పి.ఎఫ్, జీవితబీమా, రిటైర్‌మెంట్ పెన్షన్‌కి అందించే వాటా, గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాడ్యుటీ మొ॥

**2. Operating Surplus:** మూలధనాన్ని, యజమాన్యాన్ని కల్గి ఉండుటవల్ల వచ్చే ఆదాయం. అంటే ఆస్తులు, వ్యవస్థాపననుంచి వచ్చే ఆదాయం (Income from Property and entrepreneurship).

ఎ) భూములు, భవనాలు కల్గి ఉండుటవల్ల బాటకం వచ్చును. Rent of Self-occupied house (Imputed Rent) కూడా బాటకంలో భాగమే.

- రుణాలపై, డిపాజిట్‌లపై వచ్చే వడ్డీ.
- గనులు లీజుకిచ్చినపుడు వచ్చే రాయల్టీ, పేటెంట్ హక్కులు, కాపీ రైట్స్‌పై వచ్చే రాయల్టీలు దీనిలో భాగం.
- Rent, Interest, Royalties అనేవి Income from property గా చెప్పవచ్చు.

బి)కంపెనీ వాటాదారులకు పంచే డివిడెండ్‌లు:

- పెద్ద కంపెనీలు తమ మొత్తం ఆదాయాన్ని షేర్ హోల్డర్స్‌కి డివిడెండ్‌ల రూపంలో పంచిపెట్టవు. కొంత ఆదాయాన్ని పంచిపెట్టకుండా ఉంచుతాయి. దీనిని పంచిపెట్టబడని లాభాలు (Undistributed profits) అందురు.
- ఈ పంచిపెట్టబడని లాభాలలో కొంతభాగం Corporate Profit Tax గానూ, కొంతభాగం Corporate Saving గానూ ఉంటుంది. అంటే Dividends, Undistributed Profits, Corporate Tax అనేవి Income from entre preneurship గా పిలవబడతాయి.

**3. Mixed Income:** ఉత్పత్తి ప్రక్రియలో ఒకే వ్యక్తి శ్రమను, మూలధనాన్ని అందిస్తే వచ్చే ఆదాయం మిశ్రమ ఆదాయం. అంటే కొంత Labour Income కాగా, కొంత Property and Entrepreneurship నుంచి వచ్చే ఆదాయమగును. **ఉదా:** సొంత వ్యాపారం, Carpenters ఆదాయం, సొంత క్లినిక్‌వద్ద డాక్టర్ అందించే సేవలు, తన పొలంలో పనిచేసే రైతు.

**II) నికర విదేశీకారక ఆదాయం (NFIA)** = కారకాలను అందించినందుకు విదేశాలనుంచి పొందిన ఆదాయం (R) – దేశభూభాగంలో విదేశస్థులు అందించిన కారకసేవలకు చెల్లించే చెల్లింపులు (P).

- $NDP_{FC}$ = ఉద్యోగుల పరిహారం + Operating Surplus + మిశ్రమ ఆదాయం.
- $NNP_{FC} = NDP_{FC} + NFIA$ దీనినే జాతీయాదాయమందురు.

జాతీయాదాయం = [COE + OS + mixed Income] + NFIA

= దేశీయకారక ఆదాయం + విదేశీ నికర కారక ఆదాయం.

**ఆదాయ మదింపు పద్ధతి – తీసుకోవల్సిన జాగ్రత్తలు :**

1) స్వయం వినియోగ విలువ (Self - consumption), Imputed rent of the Self - occupied houses కలపాలి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



2) బదిలీ చెల్లింపులు చేర్చరాదు. **ఉదా:** Old age Pensions, నిరుద్యోగభృతి, స్కాలర్‌షిప్‌లు, కరువు సమయంలో ప్రభుత్వం అందించే సహాయం. ఇవి ప్రస్తుత ఉత్పత్తికి ఎలాంటి తోడ్పాటును అందించవు.

3) చట్టవ్యతిరేక ద్రవ్యం చేర్చరాదు. **ఉదా:** స్మగ్లర్స్ ఆదాయం, illegal drug Traders (ఇవి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వచ్చినవి. మరియు గణింపలేనివి).

4) జాతీయరుణంపై వడ్డీ చేర్చరాదు. ప్రభుత్వం సాధారణంగా వినియోగ అవసరాలకే రుణం తీసుకుంటుంది అనే ప్రమేయంవల్ల రుణంపై వడ్డీ చేర్చరు (ఇది అనుత్పాదక ఉద్దేశంతో తీసుకోబడింది కాబట్టి)

5) Second hand goods, bonds, shares అమ్మితే వచ్చే ఆదాయం చేర్చరాదు. అయితే వీటి అమ్మకాలలో బ్రోకర్ కమీషన్ లెక్కించాలి.

6) ప్రైవేటు బదిలీ చెల్లింపులుచేర్చరాదు. **ఉదా:** తల్లిదండ్రులు పిల్లలకిచ్చె Pocket Money, పిల్లలు వృద్ధులకిచ్చె ద్రవ్యం మొ॥ (దీనిలో ఒకరినుంచి మరొకరికి కేవలం ద్రవ్యం మాత్రమే బదిలీ అగుచున్నది)

7) గాలివాటు లాభాలు (windfall gains) జాతీయాదాయ గణనలో చేర్చరాదు. **ఉదా:** లాటరీల ద్వారా, prizes ద్వారా వచ్చే ఆదాయం (ఇవి కూడా ప్రస్తుత ఉత్పత్తికి ఎలాంటి తోడ్పాటును అందించవు).

8) కార్పొరేషన్ పన్ను తీయకపూర్వం ఉన్న లాభాలను జాతీయ గణనలో తీసుకుంటారు. కాబట్టి ప్రత్యేకంగా కార్పొరేషన్ పన్నును తీసుకోనవసరంలేదు.

9) సంపదపన్ను, బహుమతిపన్ను లాంటివి ప్రస్తుత ఆదాయం నుంచికాక, పూర్వపు పొదుపుల నుంచి చెల్లిస్తారు. కాబట్టి జాతీయాదాయంలో భాగం కాదు.

**ఆదాయ మదింపు పద్ధతి – ఎదుర్కొనే సమస్యలు:**

1) మిశ్రమ ఆదాయాన్ని గణించుట కష్టం (అవ్యవస్థీకృతరంగంలో సరైన సమాచారం లభ్యంకాదు).

2) కొంతమంది ఆర్థికవేత్తలు ప్రభుత్వ రుణంలో కొంతభాగం ఉత్పాదక కార్యకలాపాలకు దోహదపడును. కాబట్టి రుణంపై వడ్డీ జాతాయాదాయంలో చేర్చాలని వాదించిరి.

3) అల్పాభివృద్ధి దేశాలలో ఆదాయానికి చెందిన సరైన గణాంకాలు లభ్యంకావు (ఈ దేశాలలో కొద్దిమంది మాత్రమే పన్నులు చెల్లిస్తారు).

➤ జాతీయాదాయం వివిధ ఉత్పత్తి కారకాలమధ్య ఎట్లా పంపిణీ అయిందో తెల్సుకొనేందుకు ఆదాయ మదింపు పద్ధతే ఉపయోగించాలి.

**3. వ్యయ మదింపు పద్ధతి (Expenditure Method):**

దీనిని Income Disposal Method, Consumption and Investment Method అని అందురు.

➤ ఆర్థిక వ్యవస్థలో జరిగే అంతిమ వ్యయం లెక్కించుటద్వారా GDP ని పొందవచ్చు. అంతిమ వస్తువులపైచేసే అంతిమ వ్యయం ద్వారా దీనిని గణిస్తారు. అంతిమ వస్తువులు అనేవి వినియోగానికిగాని, పెట్టుబడికి కాని కావచ్చు. అంటే అంతిమ వినియోగ వ్యయం, అంతిమ పెట్టుబడి వ్యయం కలుపుట ద్వారా దీనిని పొందవచ్చు. అందుచే దీనిని Consumption and Invest ment Method అందురు.

ఒక దేశ భూభాగంలో అంతిమ వ్యయం చేసే రంగాలు నాలుగుంటాయి.

1) గృహరంగం (Household sector)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



2) సంస్థల / వ్యాపార రంగం (Business/ Producing Sector)

3) ప్రభుత్వరంగం (Government Sector)

4) ఇతర ప్రపంచరంగం Rest of the World (Row)

అంతిమ వస్తు సేవలపై ఈ నాలుగు రంగాలు చేసే వ్యయం ఈ విధంగా ఉంటుంది.

ఎ) వినియోగ వ్యయం (Consumption Expenditure) C

బి) పెట్టుబడి వ్యయం (Investment Expenditure) I

సి) ప్రభుత్వ వ్యయం (Government Expenditure) G

డి) నికర ఎగుమతులు (Exports – Imports) X – M

**ఎ) ప్రైవేట్ అంతిమ వినియోగ వ్యయం (C):**

వినియోగ వస్తువులు, సేవలపై గృహరంగం, లాభ ఉద్దేశంలేని స్వచ్ఛంద సంస్థలు చేసే వ్యయం దీనిలో భాగాలు.

- మన్నికలేని (non-durables goods) ఆహారం, పానీయాలు, సబ్బులు, టూత్‌పేస్ట్‌లపై చేసే వ్యయం.
- మన్నికగల (durable goods) TV, ఫర్నిచర్, కార్లు, బైక్‌లు, AC లు మొ॥ వాటిపై వ్యయం.
- రవాణాసేవలు, వైద్యసేవలు లాంటి సేవలపై వ్యయం.
- వీటిపై చేసే వ్యయాన్ని మార్కెట్‌లోని రిటైల్ ధరలు (Retail Prices) ఆధారంగా గణిస్తారు.

**Note:** నూతన ఇల్లు కొనుగోలు వినియోగ వ్యయంకాదు. అది పెట్టుబడి వ్యయం క్రిందికి వస్తుంది.

ప్రస్తుత ఉత్పత్తిపై వ్యయమే తీసుకోవాలి. పాతకార్లు, పాత్రవస్తువులపై వ్యయం తీసుకోరాదు.

ఉత్పత్తిదారు తనకై ఉంచిన Self-Consumption కూడా వినియోగ వ్యయంలో భాగమే.

Imputed Rent on Self - occupied houses కూడా వినియోగ వ్యయంలో భాగమే.

**B) పెట్టుబడి వ్యయం (I):**

- భౌతిక మూలధన వస్తువుల పెరుగుదలే పెట్టుబడి **ఉదా:** యంత్రాలు, ఫ్యాక్టరీలు రెసిడెన్షియల్ ఇండ్లు, సంస్థ ఇన్వెంటరీల పెరుగుదల.
- పెట్టుబడి వ్యయాన్నే Gross Domestic Capital Formation (GDCF) అందురు. దీనిలో మూడు భాగాలు గలవు.

**a) స్థిరపెట్టుబడి/స్థూల స్థిర మూలధనకల్పన:** నూతన ప్లాంట్, యంత్రాలు, ఎక్విప్‌మెంట్, ఫ్యాక్టరీలు, రవాణా ఎక్విప్‌మెంట్, నిర్మాణపనులు (డ్యాంలు, టెలిఫోన్‌లైన్స్) మొ॥ వానిపై చేసే వ్యయం.

**b) రెసిడెన్షియల్ హౌస్‌పై చేసే వ్యయం:** నూతన ఇండ్ల నిర్మాణంపై వ్యయం (ఇనుము, సిమెంట్, వుడ్, ఇటుకలు, శ్రమ మొ॥ వానిపై బిల్డర్‌చేసే వ్యయం). దీనిని Commodity Flow Approach అందురు. Major repairs, Renovations దీనిలో భాగమే. ఇండ్ల నిర్మాణమనేది పెట్టుబడిలోభాగం.

**Note:** Capital goods లో పెట్టుబడికి, ఇండ్లనిర్మాణంలో పెట్టుబడికి కొద్దిగా తేడా ఉంది. ఇండ్లు అనేవి గృహరంగంచే కొనుగోలు చేయబడగా, మూలధన వస్తువులు సంస్థలచే కొనగోలు చేయబడును.

**c) నిల్వలోమార్పు (ఇన్వెంటరీలు):** ముడిసరుకు, సగం తయారైన వస్తువులు, అమ్మకానికి సిద్ధంగాఉన్న అంతిమవస్తువులు (Final goods awaiting sale) మొ॥వి ఇన్వెంటరీలు. ఈ ఇన్వెంటరీలలో వచ్చే మార్పుని పెట్టుబడి వ్యయంగా తీసుకుంటారు.

- Change in stock = closing stock – opening stock.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



- స్థిరపెట్టుబడి + రెసిడెన్షియల్ ఇండ్ల నిర్మాణం + ఇన్వెంటరీలలో మార్పుపై చేసే వ్యయాన్ని స్థూలపెట్టుబడిగా చెప్పవచ్చు. వీనిలో కొంతభాగం అరుగు, తరుగుదలకు గురి అయిన వాటి స్థానంలో పెట్టుబడి కాబడవచ్చు. ఈ Replacement amount ని తరుగుదల (Depreciation) అందురు. కాబట్టి స్థూలపెట్టుబడినుండి ఈ తరుగుదలను తీసివేస్తే నికర పెట్టుబడి వచ్చును.

Net Domestic Investment = Gross Fixed Business Investment + Inventory Investment + Gross Residential Investment - Depreciation.

**C) ప్రభుత్వవ్యయం (G):**

- దీనిని ప్రభుత్వ అంతిమ వినియోగ వ్యయమందురు.
- పరిపాలన, రక్షణ, శాంతి ఒప్పందాలు, విద్యా – వైద్య సంక్షేమ సేవలపై వ్యయం ప్రభుత్వ వ్యయం. ప్రభుత్వ వ్యయంవల్ల మార్కెట్‌లో అమ్మె వస్తువులు ఉత్పత్తికావు కాబట్టి, వీటికి మార్కెట్ ధరలుండవు. ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రభుత్వం ఉద్యోగస్థులపై చేసే వ్యయం, ప్రభుత్వం సేవలు అందించేటపుడు వస్తువులపై చేసే వ్యయం కలిపితే ప్రభుత్వ వ్యయం వచ్చును.
- అయితే ప్రభుత్వ సేవలు మార్కెట్ ధరలలో అమ్మకపోయినప్పటికీ, నామమాత్రపు రుసుం తీసుకోవచ్చు. (**ఉదా:** Hospitals లో నామమాత్రపు రుసుం, విద్యాసంస్థల ఫీజులు) అట్లాంటి రాబడిని, వ్యయం నుంచి తీసివేస్తే నికర వ్యయం వచ్చును.
- ఉద్యోగుల పరిహారం వేతనాలు, జీతాలు, సాంఘిక చెల్లింపుల రూపంలో ఉండును.
- ప్రభుత్వ అంతిమ వినియోగ వ్యయం = ఉద్యోగుల పరిహారం + దేశీయ మార్కెట్‌లో వస్తుసేవల నికర కొనుగోళ్లు + విదేశాలనుంచి వస్తుసేవల నికర కొనుగోళ్లు.
- నికర అనగా కొనుగోళ్ల విలువ, అమ్మకాల విలువ మధ్యగల తేడా.

**D) నికర ఎగుమతులు Net Exports (X – M) :**

- వస్తుసేవల ఎగుమతుల విలువనుంచి దిగుమతుల విలువ తీసివేస్తే, నికర ఎగుమతులు వచ్చెను. ఇది ధనాత్మకంగా గాని, రుణాత్మకంగాగాని ఉండవచ్చు. Net Exports = Exports – Imports
- నికర ఎగుమతులు అనేవి దేశీయ ఉత్పత్తి (Domestic product) లో భాగం.
- Open Economy లో ఒకదేశం ఇతర దేశాలతో అంతర్జాతీయ వ్యాపారం చేసి ఒకదేశం ఇతర దేశాలకు వస్తువులు, సేవలు (షిప్పింగ్, బీమా, బాంకింగ్, రవాణా, పర్యాటక సేవలు) ఎగుమతిచేయవచ్చు. అట్లాగే విదేశస్థులు ఆ దేశానికొస్తే ఆహారం, handicrafts లాంటి వస్తువులను కొనవచ్చు. అదేవిధంగా విదేశాలనుంచి వస్తువులు, సేలు దిగుమతి చేసుకోవచ్చు.
- వ్యయ మదింపు పద్ధతిలో ఎగుమతులను, దిగుమతులను దేశీయ వ్యయంలో ఎందుకు తీసుకోవాలి?
- ఎగుమతులపై విదేశస్థులు వ్యయం చేసినప్పటికీ, ఆ వస్తువులు దేశీయ భూభాగంలో ఉత్పత్తికాబడివి కాబట్టి అవి దేశీయ ఉత్పత్తిలో భాగం.
- దిగుమతులు అనేవి విదేశాలలో ఉత్పత్తికాబడినప్పటికీ, వానిపై వ్యయం అనేవి దేశీయ వినియోగ పెట్టుబడి వ్యయలోభాగం.
- అయితే ఒక దేశ భూభాగంలో ఉత్పత్తి ఎంత అయినదీ తెల్సుకోవాలంటె దిగుమతులు తీసివేయాలి.
- నికర విదేశీ పెట్టుబడి = నికర ఎగుమతులు + NFIA.
- ఆర్థిక వ్యవస్థలో జరిగే వినియోగ, పెట్టుబడి, ప్రభుత్వ, నికర ఎగుమతులు కలిపితే GDP వచ్చును.

$GDP_{MP} = C + I + G + (X - M)$

Note : పెట్టుబడిని తీసుకొనేటపుడు నికర పెట్టుబడి తీసుకుంటె GDP కి బదులు NDP వచ్చును.

- $GDP_{MP}$ కి NFIA చేరిస్తే, $GNP_{MP}$ వచ్చును. దీనినుంచి తరుగుదల తీసివేస్తే $NNP_{MP}$ వచ్చును. దీనినుంచి నికర పరోక్ష పన్నులు తీసివేస్తే $NNP_{FC}$ వచ్చును. ఇదే జాతీయాదాయం.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



జాతీయాదాయం(NI) = C + I + G + (X – M) + NFIA – D – Net IT

దీనిని ఈ విధంగా చూపవచ్చు

C + I + G + (X – M)

↓

$GDP_{MP}$

↓

( + ) NFIA

↓

$GNP_{MP}$

↓

( – ) Depreciation

↓

$NNP_{MP}$

↓

( – ) Net IT


↓

$NNP_{FC}$ / National Income.

Note: * GDPలో నికర ఎగుమతులు (X – M) అనేవి భాగం.

* GDP కి NFIA (R–P), చేరిస్తే GNP వచ్చును.

వ్యయ మదింపు పద్ధతిలో జాతీయాదాయ భావనలు




**వ్యయ మదింపు పద్ధతిలో తీసుకోవల్సిన జాగ్రత్తలు:**

1) అంతిమ వస్తువులన్నింటిని తీసుకోవాలి (మార్కెట్‌లో వీటిపై వ్యయం జరిగినా, జరగకపోయినా).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**ఉదా:** Self - consumption, Imputed values.

2) మధ్యంతర వస్తువులపై వ్యయం లెక్కించరాదు (ఇది అంతిమ వ్యయంలో భాగం కాబట్టి).

3) Second - hand goods పై చేసే వ్యయం లెక్కించరాదు (ఇవి గత సంవత్సర ఉత్పత్తిలోకి వస్తాయి).

4) షేర్లు, బాండ్లు (Financial assets) పై చేసే వ్యయం లెక్కించరాదు (దీనిలో యాజమాన్యం మాత్రమే బదిలీ అగును. ఎలాంటి నూతన ఆస్తులు ఉత్పత్తికావు).

5) బదిలీ చెల్లింపులపై చేసే వ్యయం లెక్కించరాదు. **ఉదా:** పించన్లు, నిరుద్యోగ భృతి .

- భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యయానికి సంబంధించి సరియైన సమాచారం లేకపోవడంవల్ల ఈ పద్ధతిని అవలంబించలేం.
- ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు, ప్రభుత్వ వ్యయాల వాటాలు తెలుసుకొనేందుకు, వినియోగం, పెట్టుబడులు తెలుసుకొనేందుకు వ్యయమదింపు పద్ధతి అవలంబిస్తారు.

**జాతీయాదాయం గణించేటప్పుడు మినహాయించవలసిన అంశాలు :**

- **పెన్షన్ :** జాతీయాదాయంలో చేర్చరాదు. కారణం ఈ ప్రతిఫలం ప్రస్తుత ఉత్పాదక కార్యకలాపానికి ప్రతిఫలం కాదు.
- **గతంలో ఉత్పత్తి చేసిన వస్తువులు :** GNP లో ప్రస్తుతం ఉత్పత్తి అయిన వాటినే చేరుస్తారు. కాబట్టి వీటిని చేర్చరాదు.
- **విదేశాల నుంచి బదిలీలు :** ఇది సంపాదిత ఆదాయం కాదు కాబట్టి జాతీయాదాయంలో చేర్చరాదు.
- **కంపెనీ బాండ్ల అమ్మకం :** ఇది వస్తు సేవలను పెంచదు. ఇది కేవలం ద్రవ్యం బదిలీ మాత్రమే. కాబట్టి దీన్ని GNP లో కలపరాదు.
- **విశ్రాంతి :** దీనికి మార్కెట్ విలువ గణించుట కష్టం. కాబట్టి దీన్ని జాతీయాదాయంలో చేర్చరాదు.
- **సెక్యూరిటీల అమ్మకాలు, కొనుగోళ్లు :** బాండ్లు, షేర్లు కొనుగోళ్లు అనేవి కేవలం యాజమాన్యం బదిలీయే. దీనిలో ఉత్పాదక కార్యకలాపం ఇమిడి ఉండదు. కాబట్టి GNP లో కలపరాదు.
- **Purchase of Second Hand Machine of a Domestic Service :** ఇది గత సంవత్సర వ్యయంలో భాగం కాబట్టి జాతీయాదాయంలో కలపరాదు.
- **Purchase of New Shares of a Domestic firm :** నూతన షేర్లు కొనుగోలు కూడా యాజమాన్యం బదిలీగా పరిగణించవచ్చు. వస్తు కొనుగోలుగా పరిగణించరాదు. అందుచే GNP లో చేర్చరాదు.
- **ప్రభుత్వం విద్యార్థులకిచ్చిన స్కాలర్‌షిప్‌లు :** ఇవి బదిలీ చెల్లింపులు క్రిందకు వచ్చును. దీన్ని చేర్చరాదు.
- **ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్యం :** ఇది బదిలీ చెల్లింపు కాబట్టి NI లో కలపరాదు.
- **ప్రభుత్వ రుణంపై వడ్డీ :** ఇది కారక ఆదాయం కాదు. కాబట్టి చేర్చరు.
- **లాటరీల ద్వారా వచ్చే ఆదాయం :** ఇది గాలివాటు లాభం (Wind fall gain) కాబట్టి చేర్చరాదు.
- **Remittances from Abroad :** దీన్ని జాతీయాదాయంలో చేర్చరాదు. కారణం ఇది ఇతర దేశాల నుంచి వచ్చే బదిలీ చెల్లింపు.
- **తరుగుదల :** GNP లో భాగమే కాని NNP లో భాగం కాదు. కాబట్టి చేర్చరాదు.
- **విదేశీయులు మన దేశంలోని కంపెనీలో పొందిన లాభాలు :** దీనిని జాతీయాదాయంలో కలపరాదు. కారణం ఇది ఇతర దేశాల కారకాల ఆదాయం.
- **సంపద పన్ను :** ఎలాంటి ఉత్పాదకత పెంచదు. కాబట్టి GNP లో చేర్చరాదు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



❖ **Gift Tax :** జాతీయాదాయంలో భాగం కాదు.

❖ **పరోక్ష పన్నులు :** దీన్ని జాతీయాదాయంలో చేర్చరాదు.

**జాతీయాదాయం గణించేటప్పుడు పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాలు : (చేర్చాల్సిన అంశాలు)**

❖ **షేర్లను అమ్మే కమిషన్ ఏజెంట్ల ఆదాయం :** ఉత్పత్తి కారకంగా ఆదాయాన్ని పొందుతున్నారు కాబట్టి దీన్ని జాతీయాదాయంలో చేర్చాలి.

❖ **యజమాని ఉంటున్న ఇంటి సేవలు :** ఇది imputed value గా చెప్పవచ్చు. జాతీయాదాయంలో చేర్చాలి.

❖ **డాక్టరు యొక్క కన్సల్టేషన్ ఫీజు :** ఇది కారక ప్రతిఫలం కాబట్టి కలపాలి.

❖ **రోగి మందుల వ్యయం :** ఇది గృహ వ్యయంలో భాగం కాబట్టి జాతీయాదాయంలో కలపాలి.

❖ **నర్సులకు అందించిన ఉచిత యూనిఫాంలు :** ఇది వేతనాలు, జీతాలలో భాగం కాబట్టి జాతీయాదాయంలో కలపాలి.

❖ **బోనస్ :** ఇది వారి ఆదాయం/జీతంలో భాగం కాబట్టి జాతీయాదాయంలో చేర్చుతారు.

❖ **WHO సంస్థలో పనిచేసే భారతీయుల ఆదాయం :** ఇది కారక ఆదాయం కాబట్టి కలుపుతారు.

❖ **Provident Fund నకు ఉద్యోగుల వాటా :** దీనిని ఉద్యోగుల వేతనాల నుంచి చెల్లిస్తారు కాబట్టి దీనిని జాతీయాదాయంలో చేర్చుతారు.

❖ **నూతన ఇండ్ల నిర్మాణము :** జాతీయాదాయంలో చేరును. కారణం ఇది పెట్టుబడి వ్యయం

❖ **సుప్రీంకోర్టు జడ్జికిచ్చే జీతం :** జాతీయాదాయంలో చేరును. కారణం అది కారకానికిచ్చే ఆదాయం.

❖ **MP కి ఇచ్చే అలవెన్సు :** జాతీయాదాయంలో చేరును. కారణం ఇది కారక ఆదాయం.

**జాతీయాదాయానికి సంబంధించి కొన్ని ముఖ్యాంశాలు :**

1) పాతకారు అమ్మకం : దీనిని GNP లో కలుపరాదు. కారణం ఇది ప్రస్తుత సంవత్సర ఉత్పత్తికి సంబంధించినది కాదు.
గమనిక : పాత కార్లను GNP లో కలుపకపోయినప్పటికీ పాత కార్లను అమ్మే డీలరు యొక్క సేవలకు వచ్చే ప్రతిఫలంను (కమిషన్) GNP లో కలపవచ్చును.

2) **రక్షణాధికారి జీతం :** దీనిని GNP లో చేర్చుతారు. కారణం ఇది ఉత్పత్తి కారకంగా చెల్లించే ప్రతిఫలం కాబట్టి.

3) **జాతి ఖనిజ సంపద :** దీనిని GNP లో చేర్చుతారు. కారణం ఇది ఒక సంవత్సర కాలంలోని ఖనిజ సంపదలోని భాగం.

4) **కళాకారులు యొక్క ఆదాయం :** వీరు సేవలను అందించడం ద్వారా ప్రతిఫలం పొందుతున్నారు. అందువలన జాతీయాదాయంలో చేర్చాలి.

5) **గృహిణి సేవ :** వీరి సేవలకు ద్రవ్య రూపేణా ప్రతిఫలం చెల్లించడం జరగదు. ఇది భావనాత్మకమైన సమస్య. అందుచే GNP లో దీనిని కలుపరు.

6) **చట్ట వ్యతిరేక ద్రవ్యం (illegal money) :** దీనిని గణించడం కష్టం. GNP లో భాగం కాదు.

**జాతీయాదాయ గణనలో - భారతదేశంలో అవలంభించే పద్ధతి :**

❖ మన దేశంలో నమ్మదగిన దత్తాంశాలు లేకపోవుట వలన ఏ ఒక్క పద్ధతిని ఉపయోగించి సంపూర్ణంగా జాతీయాదాయాన్ని కొలవలేము.
ఉదా : వ్యవసాయ రంగంలో ఆదాయ పద్ధతి ద్వారా దత్తాంశ సేకరణ జరగదు. అందువలన మనదేశంలో వివిధ రంగాల్లో వివిధ పద్ధతులను అవలంభిస్తున్నారు. అందుచే మన దేశంలో అనుసరించే పద్ధతి మిశ్రమ పద్ధతి అంటాము.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| పద్ధతి | రంగం |
|---|---|
| 1) ఉత్పత్తి మదింపు పద్ధతి Value Added Method | 1) ప్రాథమిక రంగం. (వ్యవసాయం, అటవీ సంపద, చేపల పెంపకం, గనుల తవ్వకం) |
| | 2) Manufacturing (రిజిస్టర్డు అయినవి) |
| | 3) నిర్మాణ రంగము (పట్టణ ప్రాంతాలలో) |
| 2) ఆదాయ మదింపు పద్ధతి | 1) Manufacturing (రిజిస్టర్డు కానివి) |
| | 2) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా |
| | 3) తృతీయ రంగం, (రవాణా, కమ్యూనికేషన్లు, వర్తకం, బ్యాకింగ్, బీమా ప్రభుత్వ సేవలు మొదలగునవి). |
| 3) వ్యయ మదింపు పద్ధతి | 1) నిర్మాణ రంగం (గ్రామీణ ప్రాంతాలలో) |

అంటే జాతీయాదాయం గణనలో మన దేశంలో మూడు పద్ధతులను ఉపయోగిస్తున్నారు.

**C.S.O. రంగాలవారీ విభజన :**

CSO వారు మన ఆర్థిక వ్యవస్థను స్థూలంగా క్రింది విధంగా విభజించిరి. ఈ విభజనలో పరిశ్రమలు కనపడవు.

1) ప్రాథమిక రంగము

ఎ) వ్యవసాయం (పశుపోషణ దీనిలో భాగం)

బి) అటవీ సంపద

సి) మత్స్య సంపద

పై మూడు అంశాలను కలిపి విశాల అర్థంలో "Agriculture, forestry and fishing" అందురు.

డి) గనులు త్రవ్వకం

ఈ నాల్గవ (డి) అంశాన్ని పై మూడు (ఎ,బి,సి) అంశాలకు కలిపితే ప్రాథమిక రంగము వచ్చును. ఈ కార్యకలాపాలన్నీ ప్రకృతిపై ఆధారపడినవి.

2) ద్వితీయ రంగము

ఎ) Manufacturing దీనిలో 2 అంశాలుంటాయి.

1) రిజిస్టర్డ్ (ఫ్యాక్టరీ చట్టం క్రింద నమోదైనవి)

2) అన్ రిజిస్టర్డ్ (ఫ్యాక్టరీ చట్టం క్రింద నమోదు కానివి)

బి) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా

సి) నిర్మాణ రంగము

పై మూడు (ఎ,బి,సి) అంశాలను కలిపి ద్వితీయ రంగం అందురు.

గమనిక :
- ❖ ప్రాథమిక రంగాలలో గల గనుల త్రవ్వకాన్ని తీసివేసి ద్వితీయ రంగానికి చేరిస్తే పరిశ్రమల రంగం వచ్చును
- ❖ పరిశ్రమల రంగం = గనుల త్రవ్వకం + ద్వితీయ రంగం
- ❖ ఆర్థిక వ్యవస్థను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజిస్తే గనుల త్రవ్వకం అనేది ప్రాథమిక రంగంలో భాగం. అట్లా కాక వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలుగా



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



విభజిస్తే పారిశ్రామిక రంగంలో గనుల త్రవ్వకం అనేది భాగం.

3) తృతీయ రంగము ఎ) వర్తకం, హోటల్స్, రెస్టారెంట్లు
బి) రవాణా, నిల్వ, సమాచారం
సి) ఫైనాన్స్, బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్ మరియు ఇతర వ్యాపార సేవలు
డి) సామాజిక, సాంఘిక వ్యక్తిగత సేవలు
పై నాలుగు (ఎ,బి,సి,డి) అంశాలను తృతీయ రంగము అంటారు.

అయితే ఈ విభజన సౌలభ్యం కొరకు చేసినది మాత్రమే. దేశాల మధ్య, వివిధ కాలాలలో ఒక దేశంలోనే మారుతూ ఉండును. నూతన వస్తువులు ఉత్పత్తి అయ్యే కొద్దీ జాతీయ లెక్కలు మారుతుంటాయి.

ఉదా : ఎల్‌పిజి గ్యాస్ ఒకప్పుడు ద్వితీయ రంగంలో విద్యుత్‌శక్తి, గ్యాస్, నీటి సరఫరాలో భాగంగా ఉండేది. కానీ ప్రస్తుతం ఉత్పత్తి రంగంలో భాగంగా ఉంది.

**భారతదేశంలో జాతీయాదాయ వృద్ధి నిర్మాణం, ధోరణులు :**

**జాతీయాదాయ, తలసరి ఆదాయ పెరుగుదల ధోరణులు :**

ప్రస్తుత సంవత్సర ధరలలో జాతీయాదాయాన్ని లెక్కిస్తే, జాతీయాదాయంలో పెరుగుదల అనేది...

ఎ) వస్తూత్పత్తి పెరుగుదల వలన సంభవించవచ్చు.

బి) ధరలు పెరుగుదల వలన సంభవించవచ్చు.

ధరలు పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు జాతీయాదాయాన్ని స్థిర ధరలలో లెక్కిస్తారు. లేదా ప్రస్తుత ధరలతో లెక్కిస్తే వాస్తవాదాయాన్ని పొందేందుకు జాతీయాదాయాన్ని డిఫ్లేట్ చేస్తారు. ధరలు పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు డిఫ్లేటర్‌ను ఉపయోగిస్తారు.

❖ అయితే జాతీయాదాయం అనేది జనాభా ప్రభావాన్ని లెక్కించదు. దీనికై జాతీయాదాయానికి బదులు తలసరి ఆదాయం గణించాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణంను సూచించును.

**1. జాతీయ, తలసరి ఆదాయ వృద్ధి రేట్లు (Growth Rates)**

| **కాలం** | **జాతీయాదాయ వృద్ధి రేటు** | **తలసరి ఆదాయ వృద్ధి రేటు** |
|---|---|---|
| 1950-51 నుండి 1980-81 | 3.5% | 1.4% |
| 1980-81 నుండి 2000-01 | 5.6% | 3.2% |
| 2000-01 నుండి 2004-05 | 6.4% | 4.7% |
| 2004-05 నుండి 2008-09 | 7.0% | 5.7% |

మొదటి 30 సంవత్సరాల కాలంలో జాతీయాదాయ పెరుగుదల రేటు సగటున 3.5%గా నమోదు అయింది. తలసరి ఆదాయ పెరుగుదల రేటు 1.4%గా నమోదైంది. ఇంత సుదీర్ఘ కాలంలో వృద్ధి రేటు తక్కువగా ఉండుట, వృద్ధి రేటు పెరుగుటకు బదులు తగ్గుట వలన ప్రొ॥ రాజ్‌కృష్ణగారు దీనిని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తూ "హిందూ వృద్ధి రేటు"గా పిలిచారు. అంతేకాక ఈకాలంలో జాతీయాదాయ పెరుగుదల రేటుకన్నా, తలసరి ఆదాయం పెరుగుదలరేటు తక్కువగా ఉంది. దీనికి కారణం అధిక జనాభా పెరుగుదల రేటే. తరువాత రెండు దశాబ్దాలలో 1980 నుంచి చెప్పుకోదగిన విధంగా వృద్ధి కనిపిస్తుంది. ఈ కాలంలో జాతీయాదాయ వృద్ధి రేటు 5.6%గాను, తలసరి ఆదాయ వృద్ధి రేటు 3.2%గా నమోదైంది. అంటే మొదటి 30 సంవత్సరాలలో వృద్ధి రేటు కంటే తరువాత 20 సంవత్సరాలలో వృద్ధిరేటు మెరుగుగా ఉంది. అంటే



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



భారత ఆర్థిక వ్యవస్థ రాజ్‌కృష్ణగారు పేర్కొన్న హిందూ వృద్ధిరేటును అధిగమించగలిగింది.

2000-01 నుండి 2007-08 మధ్య జాతీయాదాయ వృద్ధి రేటు 7%పైన, తలసరి ఆదాయ వృద్ధి రేటు 5%పైన నమోదైంది. ఇది చాలా ఆశించదగ్గ అభివృద్ధి.

❖ 1980 తరువాత జాతీయాదాయ వృద్ధికి తలసరి ఆదాయ వృద్ధికి మధ్య అంతరం తగ్గడానికి కారణం జనాభా పెరుగుదలరేటు తగ్గుటయే.

**భారతదేశంలో అత్యధిక వృద్ధి రేట్లు సంభవించిన సంవత్సరాలు :**

| | $GDP_{FC}$ | $NNP_{FC}$ |
|---|---|---|
| 1975-76 | 9.2% | 9.5% |
| 1988-89 | 10.2% | 10.3% |
| 2005-06 | 9.5% | 9.5 |
| 2006-07 | 9.6% | 9.5 |
| 2007-08 | 9.3% | 9.6 |

మనదేశంలో అత్యధిక వృద్ధి రేటు సంభవించిన సంవత్సరం 1988-89 (10.3%)

మనదేశంలో 9, అంతకంటే ఎక్కువ వృద్ధి రేటు నమోదైన సందర్భాలు 5 సార్లు (2007-08ను కలుపుకొని)

రెండవ అత్యధిక **GDP** వృద్ధిరేటు నమోదైన సంవత్సరం 10వ ప్రణాళిక చివరి సంవత్సరం (2006-07)

**అత్యల్ప వృద్ధి రేట్లు :**

| | $NNP_{FC}$ | ($GDP_{FC}$) |
|---|---|---|
| 1957-58 | -1.8% | -1.4 |
| 1965-66 | -4.5% ⇐ | -3.4 |
| 1972-73 | -0.8% | -0.3 |
| 1979-80 | -6.0% | -4.9 |

అత్యధిక రుణాత్మక వృద్ధిరేటు నమోదైన సంవత్సరం 1979-80 (-6.0).

**ప్రణాళికా కాలంలో సాంవత్సరిక వృద్ధి రేట్లు**

| | ప్రణాళిక | $NNP_{FC}$ | PCI (Per Capita Income) |
|---|---|---|---|
| 1. | 1951-56 | 4.4% | 2.6% |
| 2. | 1956-61 | 4.0% | 2.0% |
| 3. | 1961-66 | 2.6% | 0.4% |
| 4. | 1969-74 | 3.1% | 0.8% |
| 5. | 1974-79/78 | 4.9% | 2.6% |
| 6. | 1980-85 | 5.4% | 3.1% |
| 7. | 1985-90 | 5.5% | 3.3% |
| 8. | 1992-97 | 6.7% | 4.5% |
| 9. | 1997-2002 | 5.3% | 3.3% |
| 10. | 2002-2007 | 7.8% | 6.1% |
| 11. | 2007-2012 | 9% లక్ష్యం | |

(Source : Economic Survey 2010 -11)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



❖ అనుకున్న లక్ష్యం కంటే చాలా తక్కువ వృద్ధి రేటు సాధించిన ప్రణాళిక - 3వ ప్రణాళిక
దీనికి కారణం 1965-66 తీవ్ర కొరత, 1966-67 కరువు సంభవించడం, 1962 చైనా దురాక్రమణ,

❖ 1965 పాకిస్థాన్‌తో యుద్ధం మొదలగు ప్రతికూల సంఘటనలు సంభవించుట వలన ఈ ప్రణాళిక ఘోరంగా విఫలమైంది.
ఇప్పటివరకూ అత్యధిక వృద్ధి రేటు 10వ ప్రణాళిక సాధించింది.(7.8%)
రెండవ అత్యధిక వృద్ధి రేటు సాధించిన ప్రణాళిక 8వ ప్రణాళిక. (6.7%)

❖ 10వ పంచవర్ష ప్రణాళికలో సంవత్సరాలు వారీగా వృద్ధిరేట్లు ($GDP_{FC}$)

2002-03 - 3.8%
2003-04 - 8.5%
2004-05 - 7.5%
2005-06 - 9.5%
2006-07 - 9.6%
10 వ ప్రణాళిక సగటు 7.8%

❖ 11వ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల GDP వృద్ధిరేట్లు

2007 - 08 ⟶ 9.3%
2008 - 09(PE) 6.8%
2009 - 10(QE) 8.0%
2010 - 11(AE) 8.6%

**2. జాతీయ, తలసరి ఆదాయాలు:**

| | స్థిర ధరలలో (2004-2005) | | ప్రస్తుత ధరలలో | |
|---|---|---|---|---|
| సం॥ | జాతీయాదాయం $NNP_{FC}$ (కోట్ల రూ॥) | ← తలసరి ఆదాయం (రూ॥) | జాతీయాదాయం $NNP_{FC}$ | తలసరి ఆదాయం PCI (రూ॥) |
| | (1999 -2000) | | | |
| 1950 - 51 | 2,04,924 | 5,708 | 9,152 | 255 |
| | (2004 -2005) | | | |
| 2007 - 08 | 34,54,264 | 30,354 | 40,76,352 | 35,820 |
| 2008 - 09 (P) | 36,69,890 | 31,801 | 46,85,873 | 40,605 |
| 2009 - 10 (Q) | 39,46,540 | 33,731 | 54,39,557 | 46,492 |

❖ స్థిర ధరలలో జాతీయాదాయం 1950-51 నుండి 2009-10 నాటికి 2 లక్షల కోట్లనుండి 39 లక్షల కోట్లకు పెరిగెను. అనగా ఈ కాలంలో జాతీయాదాయం 19 రెట్లు పెరిగింది.

❖ స్థిరధరలలో తలసరి ఆదాయం ఇదే కాలంలో సుమారు రూ.5,700/- నుంచి రూ.33,700/-కు పెరిగెను. అంటే తలసరి ఆదాయం 5.9 రెట్లు పెరిగెను.

❖ జాతీయాదాయం కంటె తలసరి ఆదాయం తక్కువుగా పెరగడానికి కారణం జనాభా పెరుగుదల రేటు ఎక్కువుగా ఉండుటయే. 2009-10 (Q) సం.లో తలసరి ఆదాయం రూ.33,700/-కు పెరిగెను.

❖ ప్రస్తుత ధరలలో జాతీయాదాయం ఇదేకాలంలో 9,000 కోట్లనుంచి, 54 లక్షల కోట్లకు పెరిగెను. అంటే 594 రెట్లు పెరిగెను. ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయం ఈ కాలంలో రూ॥ 255/- నుంచి రూ॥ 46,400/-కు పెరిగెను. అంటే 180 రెట్లు పెరిగెను.

❖ స్థిర ధరలకంటే, ప్రస్తుత ధరలలో జాతీయ, తలసరి ఆదాయాలు ఎక్కువగా పెరగడానికి కారణం దేశంలో ధరలు పెరుగుదల అధికంగా ఉండుటయే.

❖ 2009-10 (Q) సంవత్సరంలో ప్రస్తుత ధరలలో దేశ తలసరి ఆదాయం రూ॥ 46,400/-.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**జాతీయాదాయంలో వివిధ రంగాల వాటాలు :**

| | 1950-51 | 2008-09 | 2009-10 (Q) |
|---|---|---|---|
| 1. వ్యవసాయం & అనుబంధ రంగాలు | 55.4% | 16.9% | 14.6 |
| 2. మైనింగ్ & మాన్యుఫాక్చరింగ్(పరిశ్రమల రంగం) | 15.0% | 25.8% | 28.09 |
| ఎ) మైనింగ్ & క్వారీయింగ్ | 1.4% | 2.0% | 2.33 |
| బి) మాన్యుఫాక్చరింగ్ | 8.9% | 14.5% | |
| సి) నీటి సరఫరా, విద్యుత్, గ్యాస్ | 0.3% | 2.0% | |
| డి) నిర్మాణ రంగం | 4.4% | 7.3% | |
| 3) సేవల రంగం | 29.6% | 57.3% | |
| ఎ) రవాణా, కమ్యూనికేషన్లు & వర్తకం | 11.3% | 28.6% | 26.55 |
| బి) బ్యాంకింగ్, ఫైనాన్స్ & రియల్ ఎస్టేట్ | 7.7% | 14.8% | 17.17 |
| సి) సామాజిక వ్యక్తిగత సేవలు | 10.6% | 13.9% | 13.56 |
| ఎ) వస్తు రంగము 1 + 2 | 70.4% | 42.7% | 42.7 |
| బి) సేవా రంగము | 29.6% | 57.3% | 57.3 |
| మొత్తం | 100% | 100% | |

| రంగం | 1950-51 | 2009-10 (Q) |
|---|---|---|
| ప్రాథమిక రంగం | 56.8 | 16.9 |
| ద్వితీయ రంగం | 13.6 | 25.8 |
| తృతీయ రంగం | 29.6 | 57.3 |

- ప్రధాన రంగాల వారీగా చూస్తే ప్రాథమిక రంగం వాటా 1950-51లో 56.8 % నుంచి (మైనింగ్ & క్వారీయింగ్ కలిపి) 2009-10 నాటికి 16.9%కి తగ్గింది.
- ప్రస్తుతం ప్రాథమిక రంగం వాటా ప్రారంభం నుంచి తగ్గుతూ ఉండడంతో ద్వితీయ, తృతీయ రంగాల కంటే కూడా తక్కువగా ఉంది.
- ద్వితీయ రంగం వాటాను పరిశీలిస్తే 1950-51లో 13.6%గా ఉన్న భాగం (మైనింగ్ & క్వారీయింగ్ మినహాయించి) 2009-10 నాటికి 25.8%కి పెరిగింది. ఇప్పుడు జాతీయాదాయంలో దీని వాటా తృతీయ రంగం కంటే తక్కువగాను, ప్రాథమిక రంగం కంటే ఎక్కువగాను నమోదు చేసుకుంటుంది.
- తృతీయ రంగం వాటా 1950-51లో 29.6% నుంచి 2009-10 నాటికి 57.3%కు పెరిగింది. ప్రస్తుతం జాతీయాదాయంలో అత్యధిక వాటాను అందించేది తృతీయ రంగమే.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**ఉపరంగాల వారీగా పరిశీలిస్తే...**

**ప్రాథమిక రంగం :**

ఎ) ప్రాథమిక రంగంలో పెద్ద వాటాదారు వ్యవసాయమే.

వ్యవసాయం వాటా 50% నుంచి 2009-10కి 15%కి తగ్గింది.

బి) చేపల పెంపకం నుంచి వచ్చే వాటా 0.8% చేరింది.

సి) అటవీ సంపదను పరిశీలిస్తే ప్రారంభంలో 6.7% ఉండేది. ప్రస్తుతం 1.5% కి తగ్గిపోయింది.

డి) గనులు త్రవ్వకాన్ని పరిశీలిస్తే 1.4% నుంచి 2.33%కి కొద్దిగా మాత్రమే పెరిగింది.

**ద్వితీయ రంగం :**

ఎ) ద్వితీయ రంగంలో ప్రధాన వాటాదారు మాన్యుఫాక్చరింగ్. దీనిలో ఎ) రిజిస్టర్డ్, బి) అన్‌రిజిస్టర్డ్ అను రెండు ఉపభాగాలు కలవు. అన్ రిజిస్టర్డ్ విభాగం కంటే రిజిస్టర్డ్ విభాగం ఎక్కువ వాటా కలిగి ఉండుటయే కాక, ఎక్కువ వృద్ధి రేటు నమోదైంది.

బి) నిర్మాణ రంగం వాటా కూడా పెరుగుతూ వచ్చింది. మాన్యుప్యాక్చరింగ్ తరువాత రెండవ స్థానంలో ఉంది.

**తృతీయ రంగం :**

ఎ) వర్తకం రవాణా, కమ్యూనికేషన్లు, పరిశీలిస్తే 2009-10 నాటికి అత్యధిక వాటానందించేది ఈ విభాగమే (26.55%).

బి) బ్యాంకింగ్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్‌ల వాటా పెరుగుతూ వచ్చింది.

సి) ప్రభుత్వ పాలన, విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం పెరుగుట వలన సామాజిక సేవల వాటా కూడా పెరుగుతూ వచ్చింది.

❖ మనదేశంలో జాతీయాదాయంలో వచ్చిన ఈ వ్యవస్థాపూర్వక మార్పులకు కారణం ప్రణాళికల వలన జరిగిన కృషియే.

❖ 1990-91 తర్వాత రవాణా, సమాచారములలో వృద్ధిరేటు చాలా వేగంగా ఉంది.

ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో వ్యవస్థాపూర్వక మార్పులు రావడం సహజం కాని ఈ మార్పులు చాలా నెమ్మదిగా సంభవిస్తున్నాయి. దీనికి కారణం మాన్యుఫాక్చరింగ్ రంగం నెమ్మదిగా వృద్ధి చెందడమే.

<u>గమనిక :</u> మనదేశం పారిశ్రామికీకరణ దశకు చేరకుండా పారిశ్రామికీకరణ తరువాత దశ అయిన సేవారంగంనకు దాటి వేయబడెను. దీనివలన తెలిసిందేమిటంటే మన దేశంలో పారిశ్రామికీకరణ చేపట్టి మాన్యుఫాక్చరింగ్ రంగాన్ని బలోపేతం చేయవలసి ఉంది. అలా అని వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయరాదు. వ్యవసాయ ఆధార పరిశ్రమలను స్థాపించాలి. పరిశ్రమలు కూడా వ్యవసాయానికి కావలసిన ఉత్పాదకాలను సప్లయ్ చేయాలి. అప్పుడే అభివృద్ధి చెందుతున్న భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందగలదు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**4. జాతీయాదాయంలో ప్రభుత్వరంగం వాటా :**

| | 1950-51 | 1993-94 | 2008-09 |
|---|---|---|---|
| జి.డి.పి.లో ప్రభుత్వ రంగం వాటా | 7.6 % | 25.9% | 20.8 % |

→ ప్రణాళికలు ప్రారంభించినప్పటినుంచి ప్రభుత్వరంగం రోజురోజుకీ విస్తరిస్తూ వచ్చింది.

→ 1955లో గోర్వాలా కమిటి సిఫార్సులపై ఇంపీరియల్ బాంక్ ఆఫ్ ఇండియాను SBI గా జాతీయం చేసిరి.

→ 1969లో 14 వాణిజ్య బ్యాంకులు
1980లో 06 వాణిజ్య బాంకులు
1956లో ఎల్ఐసి (LIC)
1972లో జిఐసి (GIC)లను జాతీయకరణ గావించిరి.

→ 1956లో STC (State Trading Corporation) ఏర్పాటు.

→ 2వ ప్రణాళికలో రూర్కెలా (పశ్చిమ జర్మనీ), బిలాయ్ (రష్యా), దుర్గాపూర్ (ఇంగ్లాండ్), 3వ ప్రణాళికలో బోకారో (రష్యా) ఉక్కు కర్మాగారాలను ప్రభుత్వరంగంలో స్థాపించెను.

వివిధ రంగాలలో ప్రభుత్వరంగం విస్తరిస్తూ రావడంవల్ల 1950-51లో GDP లో 7.6% కల్గిన ప్రభుత్వరంగం వాటా 1993-94 నాటికి 26%కి పెరిగింది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బొగ్గు, మైనింగ్, కంపెనీల జాతీయాకరణ, బ్యాంకుల జాతీయాకరణ, ఇన్సూరెన్స్ సంస్థలు, విద్యుత్ సంస్థలు, ఇనుము-ఉక్కు కర్మాగారం లాంటి పెద్ద సంస్థలను ప్రభుత్వము చేపట్టడం వలన 1993-94 వరకు ప్రభుత్వ రంగం వాటా విస్తరిస్తూ వచ్చింది. 1991 తరువాత నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టుట వలన నష్టాలు వచ్చే సంస్థల నుంచి ప్రభుత్వం తన పెట్టుబడులను ఉపసంహరించడం వలన జాతీయాదాయంలో ప్రభుత్వ రంగం వాటా 1993-94 తర్వాత తగ్గుతూ వచ్చి 2008-09 నాటికి 21% కి తగ్గింది.

**5. గ్రామీణ, పట్టణ రంగాల వాటా : నికర దేశీయ ఉత్పత్తి**

| రంగం | 1970-71 | 1999-2000 |
|---|---|---|
| గ్రామీణ ప్రాంతం | 62.4 | 48.3 |
| పట్టణ ప్రాంతం | 37.6 | 51.7 |

→ నికర దేశీయ ఉత్పత్తిలో గ్రామీణ రంగం వాటా క్రమంగా తగ్గుతూ 1999-2000 నాటికి 48%కి తగ్గింది.

→ నికర దేశీయ ఉత్పత్తిలో పట్టణ ప్రాంతం నుంచి వచ్చే వాటా 1970-71 నుంచి 1999-2000 మధ్య 37.6% నుంచి 51.7%కు పెరిగింది. అంటే నికర దేశీయ ఉత్పత్తిలో సగం కంటే ఎక్కువ వాటా పట్టణ రంగం నుండే లభ్యమగుచున్నది.

→ నికర దేశీయ ఉత్పత్తిలో పట్టణరంగం వాటా పెరగడం మనం కోరదగిన పరిణామమే అయినప్పటికీ గ్రామీణ రంగం నుంచి వచ్చే వాటా నేటికి 48% ఉండడం గ్రామీణ ఆధిక్యతను తెలియజేయును.

**తలసరి ఆదాయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్థితిగతులు :**

| రంగం | 1970-71 | 1993-94 | 1999-2000 |
|---|---|---|---|
| గ్రామీణ ప్రాంతం | 529 | 5783 | 10683 |
| పట్టణ ప్రాంతం | 1294 | 13525 | 30183 |
| మొత్తం (భారతదేశం) | 680 | 7834 | 16040 |



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



గ్రామీణ, పట్టణ తలసరి ఆదాయ వ్యత్యాస నిష్పత్తి : 1970-71 1993-94 1999-2000

2.45 2.34 2.82

గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తలసరి ఆదాయ వ్యత్యాస నిష్పత్తిని పరిశీలిస్తే 1970-71లో ఈ వ్యత్యాసం 2.45%గా ఉండేది. తరువాత 2.34%కి తగ్గింది. నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత ఈ వ్యత్యాసం 2.82%కి పెరిగింది. ఇది శుభ పరిణామం కాదు.

**6. జాతీయాదాయంలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల వాటా :**

CSO ప్రకారము ఒక రంగంను వ్యవస్థీకృత రంగంగా పిలవాలంటే

ఎ) అది ఏ చట్టం క్రిందనైనా నమోదై ఉండాలి.

బి) ఆ సంస్థ ప్రతి సంవత్సరం ఆస్తి, అప్పుల పట్టీని తయారు చేస్తూ ఉండాలి.

| రంగం | 1980-81 | 2007-08 |
|---|---|---|
| అవ్యవస్థీకృత రంగం | 70% | 57% |
| వ్యవస్థీకృత రంగం | 30% | 43% |

→ జాతీయాదాయంలో అవ్యవస్థీకృత రంగం వాటా తగ్గుతూ వచ్చి, 2004-05 నాటికి 58% కి చేరింది. అయినప్పటికీ సగంకంటె ఎక్కువ వాటా దీనినుంచే వస్తుంది.

→ జాతీయాదాయంలో వ్యవస్థీకృత రంగం నుంచి వచ్చే వాటా పెరుగుతూ ఉంది. ఇది ఆశించదగ్గదే కానీ ఇప్పటికీ అవ్యవస్థీకృత రంగం నుంచి వచ్చే వాటా ఎక్కువగా (57%) ఉంది. ఇది వెనుకబాటుతనాన్ని సూచించును.

**రంగాలవారీగా చూస్తే...**

ఎ) వ్యవసాయం, అడవులు, చేపల పెంపక రంగాలలో అవ్యవస్థీకృత రంగం వాటా 95% నుంచి 94%కి తగ్గింది.

బి) మైనింగ్, మాన్యుఫాక్చరింగ్ రంగాలను పరిశీలిస్తే వ్యవస్థీకృత రంగం వాటా 57% నుంచి 63%కు పెరిగింది.

సి) సేవారంగంను పరిశీలిస్తే 40% నుంచి 62%కు వ్యవస్థీకృతరంగం వాటా పెరిగింది.

**గ్రామీణ స్థూలదేశీయోత్పత్తి (Rural GDP) :**

| సం॥ | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|
| 1970-71 | 73.8 | 11.3 | 14.9 |
| 2007-08 | 42.0 | 29.6 | 28.4 |

❖ రాజేష్ శుక్లా మరియు కె.ఎ.సిద్ధిఖీ గ్రామీణ GDP లో వచ్చిన నిర్మాణాత్మక మార్పులను అధ్యయనం చేసిరి.

❖ 1970 దశకంలో వృద్ధిరేటు (2.3%) కంటె 2000 తరువాత వృద్ధిరేటు (5%) పెరిగింది.

❖ 1970-71లో గ్రామీణ GDP లో వ్యవసాయం వాటా 74% కాగా మిగిలిన పరిశ్రమలు, సేవలు వాటా 26%గా ఉంది.

❖ వ్యవసాయం వాటా నిరంతరం తగ్గుతూ, 2007-08 నాటికి 42% తగ్గింది. మరోవైపు పరిశ్రమలు, సేవలు వాటా 58%కి పెరిగింది.

❖ అంటే గ్రామీణ GDP లో నిర్మాణాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నవి. వ్యవసాయం వాటా తగ్గుతూ, వ్యవసాయేతర రంగాల వాటా పెరుగుచున్నది.

❖ గ్రామీణ GDP లో అత్యధిక వాటానందించేది వ్యవసాయం కాగా, రెండవ స్థానంలో పరిశ్రమలు, 3వ స్థానంలో సేవలుకలవు.

❖ దేశ GDP లో మొదటి స్థానం సేవలు, రెండవస్థానం పరిశ్రమలు, చివరిస్థానం వ్యవసాయం పొందెను.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**భారతదేశంలో జాతీయాదాయపు అంచనాలు :**

జాతీయాదాయపు అంచనాలు ప్రతి సంవత్సరం ఉత్పత్తి అవుచున్న వస్తు సేవలు గూర్చి తెలియజేస్తాయి. జాతీయాదాయం పెరుగుదల దేశాభ్యున్నతికి సూచిక. తలసరి ఆదాయంలోని పెరుగుదల ప్రజల జీవన ప్రమాణ స్థాయిని తెలియజేస్తుంది. వివిధ రంగాలలో ఉత్పత్తి పోకడలు వేర్వేరుగా తెలుసుకోవడానికి వీలుంటుంది. జాతీయాదాయ లెక్కలు ఉత్పత్తి సాధనాలు మధ్య ఆదాయం ఏ విధంగా పంపిణీ అయినది తెలియజేయును. మొత్తం ఆదాయంలో వేతనాల శాతం ఎంత? లాభాల వాటా ఎంత? తెలుపును. దేశంలో జరిగే పెట్టుబడి, పొదుపు వినియోగానికి సంబంధించిన వివరాలు లేకుండా ప్రణాళికలు తయారుచేయడం అసాధ్యం. అంటే తన ఆర్థిక విధానాలు రూపొందించుకోవడానికి జాతీయాదాయపు లెక్కలు తోడ్పడతాయి.

**స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో జాతీయాదాయపు లెక్కలు :**

→ బ్రిటిష్ పాలనలో జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వపరంగా పెద్దగా కృషి జరగలేదు. కొంతమంది ఆర్థికవేత్తలు వ్యక్తిగత హోదాలో జాతీయాదాయాన్ని అంచనా వేసిరి.

→ మనదేశంలో మొట్టమొదటిసారిగా దాదాబాయి నౌరోజి జాతీయాదాయం, తలసరి ఆదాయంల అంచనాలను 1867-68 సంవత్సరానికి సంబంధించి గణించడం జరిగింది. అప్పటి తలసరి ఆదాయం 20 రూపాయలు, జాతీయాదాయం రూ. 340 కోట్లు జనాభా 17 కోట్లు. భారత్‌లో పేదరిక సమస్యను తన "Poverty and unBritish Rule in India" అనే గ్రంథంలో తెలిపినారు.

→ 1875 అట్కిన్‌సన్ బ్రిటిష్ ఇండియా గవర్నమెంట్‌లో పనిచేశారు. 20 సంవత్సరాల వ్యవధిలో తలసరి ఆదాయం లెక్కించి 31% పెరిగిందనెను.

→ 1882 బారింగ్ & డెవిడ్ అంచనాలు చేశారు.

→ 1898-99లో విలియమ్ డిగ్బీ అంచనాలు ప్రకారం జాతీయాదాయం రూ. 428 కోట్లు., తలసరి ఆదాయం రూ. 19. ఇతను సేవల రంగాన్ని పరిగణలోనికి తీసుకోలేదు. అందుచే నౌరోజీ అంచనాలకన్నా తక్కువగా వచ్చింది.

→ 1901లో లార్డ్ కర్జన్, 1903లో ఆర్.గిప్పన్, 1911లో ఆర్.హార్న్, 1911-14లో వకీల్ & మురంజన్‌లు, 1913-14లో వాడియా & జోషి, 1919-20లో లిప్టన్, 1921లో బి.ఎస్.శర్మ మొదలగువారు జాతీయాదాయంను అంచనా వేసిరి.

→ 1921-22లో కె.టి.షా మరియు కంబట్టాలు "Wealth and Taxable capacity of India" అనే గ్రంథంలో జాతీయాదాయం రూ. 2,364 కోట్లు, తలసరి ఆదాయం 74 రూపాయలుగా అంచనా వేసిరి.

→ 1931-40లో ఆర్.సి.దేశాయ్ తన "Consumer expenditure in India 1931-32 to 1940-41" అనే పరిశోధనలో దేశంలోని కుటుంబాలు చేసే వ్యయాన్ని ఆధారంగా చేసుకుని జాతీయాదాయంను లెక్కించెను.

→ అయితే వీరందరూ వ్యక్తిగతంగా లెక్కించుట వలన తక్కువ ప్రాంతానికి పరిమితం అగుట వలన వీరి లెక్కలలో శాస్త్రీయత లేదు. అయినప్పటికీ డా॥ వి.కె.ఆర్.వి.రావుగారి జాతీయదాయ అంచనాలు ఎక్కువ శాస్త్రీయతతో కూడినవిగా చెప్పవచ్చు.

→ షిర్రాస్ 1911, 1922, 1931 సం॥లకుగాను జాతీయాదాయంను అంచనా వేసెను.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**ఆచార్య వి.కె.ఆర్.వి. రావు అంచనాలు :**

- స్వాతంత్ర్యానికి పూర్వం భారత జాతీయాదాయాన్ని ఒక క్రమ పద్ధతిలో అంచనా వేసిన ఘనత వి.కె.ఆర్.వి.రావుగారికి దక్కుతుంది.
- 1925-29లో "An essay on India's National Income" అనే వ్యాసంలో జాతీయాదాయం గూర్చి తెలియజేసెను.
- 1931-32లో "బ్రిటిష్ ఇండియా జాతీయాదాయం" అనే పుస్తకం,
- వి.కె.ఆర్.వి.రావుగారి 1931-32 సంవత్సరంనకు సంబంధించి జాతీయాదాయం 1689 కోట్లుగాను, తలసరి ఆదాయం 62 రూపాయలుగాను అంచనా వేసెను.
- వి.కె.ఆర్.వి.రావు ఆర్థిక వ్యవస్థను 1) వ్యవసాయ రంగం (వ్యవసాయం, అటవీసంపద, గనులు, పశుపోషణ, చేపలు పెంపకం మొదలగునవి), 2) కార్పొరేషన్ రంగం అను రెండు భాగాలుగా విభజించెను. (పరిశ్రమలు, నిర్మాణం, వ్యాపారం, రవాణా, పబ్లిక్ సర్వీసులు మొ॥నవి కార్పొరేషన్ రంగం కింద వస్తాయి).
- వ్యవసాయరంగంలో ఉత్పత్తి మదింపు పద్ధతిని, కార్పొరేషన్ రంగంలో ఆదాయ మదింపు పద్ధతిని జాతీయాదాయం అంచనా వేయుటకు ఉపయోగించెను. ఈ రెండు రంగాలకు విదేశీ నికర కారక ఆదాయం కలిపితే జాతీయాదాయం వచ్చును. వి.కె.ఆర్.వి.రావుగారు ఉపయోగించిన పద్ధతిని నేటికి కూడా భారతదేశంలో అనుసరిస్తున్నారు.

**గమనిక :** రావుగారు జాతీయ, తలసరి ఆదాయాలు నెమ్మదిగా పెరుగుతుందని పేర్కొంటే, దేశాయ్ ఇవి పెరగడం లేదని పేర్కొనెను. రావు కేవలం బ్రిటీష్ ఇండియాలో గణిస్తే, దేశాయ్ బ్రిటీష్ ఇండియాకు, Native India కు కలిపి గణించెను.

**జె.ఆర్.హిక్స్, ముఖర్జీ, ఎస్.కె.గోస్ :**

వీరు 1860-1945 మధ్య మన దేశంలోని తలసరి ఆదాయ వృద్ధి రేట్లను గణించెను. బ్రిటీష్ పాలనలో దీర్ఘకాలంగా 0.5% తలసరి ఆదాయ వృద్ధి ఉందని పేర్కొనెను. అంటే ఆర్థిక వ్యవస్థ స్థబ్దతలో ఉందని పేర్కొనిరి. "The frame work of the Indian Economy" అనే గ్రంథంలో ఈ గణాంకాలను తెలిపిరి.

**స్వాతంత్ర్యము తరువాత జాతీయాదాయం అంచనాలు :**

- జాతీయాదాయ అంచనాల ప్రాముఖ్యతను గుర్తించి భారత ప్రభుత్వం 1949లో పి.సి.మహల్ నోబిస్ అధ్యక్షతన డి.ఆర్.గాడ్గిల్, వి.కె.ఆర్.వి.రావులను సభ్యులుగా జాతీయాదాయ అంచనాల కమిటీని నియమించెను. దీనినే High Powered Expert Committee అంటారు. నాటికి అంతర్జాతీయ ఖ్యాతినొందిన సైమన్ కుజ్‌నెట్స్, స్టోన్, డెర్సన్ సలహా ఈ కమిటీ పొందింది. మొదటిసారిగా దేశం మొత్తానికి సంబంధించిన లెక్కలను చేపట్టుట వలన జాతీయాదాయ చరిత్రలో దీనిని Land Mark గా పిలుస్తారు.

1951లో ప్రథమ నివేదికను, 1954లో తుది నివేదికను అందించింది. మొదటి నివేదికలో 1948-49 ధరలలో తలసరి ఆదాయం రూ.225, జాతీయాదాయం రూ.8710 కోట్లు.

**దీనిలో ముఖ్యాంశాలు :**

ఎ) జాతీయాదాయంలో సగం ఆదాయం వ్యవసాయరంగం నుంచే వస్తుంది.

బి) మైనింగ్, ఉత్పత్తి, చేతివృత్తులు (పరిశ్రమల రంగం వాటా) 1/6గా ఉంది.

సి) వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్లు వాటా 1/6గా ఉంది.

డి) NDP లో ప్రభుత్వరంగ వాటా 7.6%గా ఉంది.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**C.S.O. అంచనాలు (కేంద్ర గణాంక సంస్థ) :**

→ Central Statistical Organisation ను ప్రభుత్వం 1951లో స్థాపించింది. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో గలదు. అప్పటివరకూ ఉన్న జాతీయాదాయ అంచనాల విభాగంను 1954లో CSO కి అప్పగించెను. CSO జాతీయాదాయాన్ని ప్రస్తుత ధరలలోను, ఆధార సంవత్సర ధరలలోను లెక్కిస్తుంది. మనదేశంలో నేటివరకు తీసుకున్న ఆధార సంవత్సరాలు

→ 1948-49, 1960-61, 1970-71, 1980-81, 1993-94, 1999-2000, 2004-05

→ 2009 నుంచి 2004-2005ను ఆధార సంవత్సరంగా తీసుకున్నారు.

→ 2000సం॥లో సి.రంగరాజన్ అధ్యక్షతన జాతీయ గణాంక కమీషన్‌ను నియమించెను. (National Statistical Com mission). రాష్ట్రగణాంక వివరాల సేకరణలో ఒక ఏజెన్సీకి మరొక ఏజెన్సీకి తేడాలున్నాయని, వాటిని సరిదిద్దడంపై దృష్టిని కేంద్రీకరించాలని దీనిని నియమించింది.

→ ప్రభుత్వం NSSO ను CSO ను మిళితము చేసి NSO (National Statistical Organisation) ను 2006లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేసెను. దీనికి ముఖ్య గణాంకుడుగా సురేష్ టెండూల్కర్‌ను నియమించారు. అయితే ఇది ఇంకా ఆచరణలోకి రాలేదు.

→ ప్రస్తుతం జాతీయాదాయ లెక్కలు C.S.O. పేరుతోనే ప్రచురితం అవుతున్నాయి.

→ 1950లో NSS ఏర్పడగా, 1970లో అది NSSO గా మారింది.

| | **2009-10 (Q)** | **2010-11 (AE)** |
|---|---|---|
| $GDP_{FC}$ (ప్రస్తుత ధరలలో) (కోట్లలో) | 65,50,271 | 78,77,947 |
| $GDP_{FC}$ (స్థిర ధరలలో) (కోట్లలో) | 44,93,743 | 48,79,232 |
| తలసరిఆదాయం (ప్రస్తుత ధరలలో) (రూపాయలలో) | 46,492 | 54,527 |
| తలసరిఆదాయం (స్థిర ధరలలో) (రూపాయలలో) | 33,731 | 36,003 |

1. భారతదేశంలో మొట్టమొదటిసారి జాతీయాదాయం, తలసరి ఆదాయంలను అంచనా వేసిన మొదటి వ్యక్తి – దాదాబాయి నౌరోజి (1876లో) (1867-68 సం॥నకు గాను)

2. స్వాతంత్ర్యానికి పూర్వం తొలిసారిగా శాస్త్రీయబద్ధంగా జాతీయాదాయాన్ని అంచనావేసినవారు – ఆచార్య వి.కె.ఆర్.వి.రావు

3. భారతదేశంలో మొట్టమొదటిసారిగా అధికారికంగా జాతీయాదాయంను అంచనా వేయుటకు 1949లో ఏర్పాటు చేసిన జాతీయాదాయ కమిటీకి అధ్యక్షుడు – ప్రొఫెసర్ పి.సి.మహలనోబిస్. ఈ కమిటీ జాతీయాదాయ గణనలో అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన సైమన్ కుజ్‌నెట్స్, జెఆర్ఎన్ స్టోన్ మరియు జె.బి.డి. డెర్క్‌సెన్‌ల సలహాలను పొందారు.

4. సాంఘిక గణన మొట్టమొదటిసారిగా 1940లో మిడ్, స్టోన్ అనే ఆర్థికవేత్తలు ప్రవేశపెట్టారు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**జాతీయాదాయ గణనలో ఎదురయ్యే సమస్యలు:**

జాతీయాదాయ గణనలో ఎదురయ్యే సమస్యలను స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు.

1) భావనాత్మక సమస్యలు 2) ఆచరణాత్మక సమస్యలు

**1) భావనాత్మక సమస్యలు:**

**ఎ) సేవలు:** జాతీయాదాయ గణనలో సేవలను లెక్కించాలా? మినహాయించాలా? అనేది సమస్య. మార్క్సియన్ ఆర్థికవేత్తలు (Marxian Economists) సేవలను మినహాయించాలి అని భావించగా, మిగిలిన వారు చేర్చాలని భావించిరి. సోషలిస్ట్ దేశాలు వీటిని మినహాయించగా, కేపటలిస్ట్ దేశాలు (ఇండియాతో కలిపి) వీటిని చేరుస్తున్నాయి.

**బి) గృహిణిసేవలు:** చాలారకాల సేవలకు ద్రవ్యరూపంలో చెల్లింపులుండవు. గృహిణి సేవలు (**ఉదా:** వంటచేయుట, పిల్లలసంరక్షణ), తోటపని, పిల్లలకు పాఠాలు చెప్పుట మొ॥ వానిలో Love, affection కలిసి ఉండుటచే, వానికి ద్రవ్యరూపంలో గణించుట కష్టం. ఇవే సేవలు బయట వారికి చేస్తే (**ఉదా:** Maid Servant, gardener, tutor) ఉత్పత్తి అదే అయినప్పటికీ జాతీయాదాయం పెరుగును. భారత దేశంలాంటి అల్పాభివృద్ధి దేశాలలో ఇలాంటి సేవలు ఎక్కువ కాబట్టి జాతీయాదాయం తక్కువగా (Under estimate) అంచనా వేయబడుతుంది.

సేవా సమస్యను పిగూ వివరించుటచే దీనిని పిగూ వైపరీత్యం (Pigou paradox) అందురు.

**సి) మధ్యంతర వస్తువుల గుర్తింపు సమస్య:**

జాతీయాదాయ గణనలో అంతిమ వస్తువులే తీసుకుంటారుగాని, మధ్యంతర వస్తువులను తీసుకోరు. అయితే వీనిమధ్య ఖచ్చితమైన తేడాను గుర్తించలేం. చాలా వస్తువులు వాటి వినియోగంబట్టి మారుతుంటాయి. బేకరీ వాడికి పిండి (Flour) మధ్యంతర వస్తువుకాగా, గృహిణికి అంతిమ వస్తువు. Office నకు చేరుకోవడానికి అయ్యే రవాణావ్యయం మధ్యంతర వ్యయంకాగా, కుటుంబం Holiday Trip కి పోయే రవాణా వ్యయం అంతిమ వ్యయమగును.

**డి) ప్రభుత్వ పరిపాలన** : ప్రభుత్వం అందించే సేవలు, పాలనా వ్యయంలో ఎంతమేర జాతీయోత్పత్తికి దోహదపడునో ఖచ్చితంగా చెప్పలేం. ఉదా: శాంతిభద్రతలు, పార్కులపై చేసే వ్యయం.

**ఇ) ఆధార సంవత్సరంలో లేని ఉత్పత్తి** : ఆధార సంవత్సరంలో లేకుండా, తరువాత కాలంలో నూతన వస్తువులు ఉత్పత్తి జరిగితే, వాటిని స్థిర ధరలలో లెక్కించేటపుడు సమస్యలు ఎదురగును.

**ఎఫ్) ఇన్వెంటరీలలో మార్పునకు విలువకట్టుట:** ఇన్వెంటరీలలో మార్పునకు విలువ కట్టేటపుడు Original Cost ఆధారంగా గణించాలా? లేదా ప్రస్తుత ధరలలో గణించాలా? అనేది మరో సమస్య.

**జి) తరుగుదల అంచనా** : తరుగుదల విలువను యంత్రం యొక్క Original cost పై అంచనా వేయాలా? లేదా Replacement cost ఆధారంగా గణించాలా? అనేది మరో సమస్య.

**హెచ్) దేశాలమధ్య సరిపోలిక సమస్య** : వేరు వేరు కొనుగోలు శక్తిగల కరెన్సీలుగల దేశాల మధ్య జాతీయ, తలసరి ఆదాయాలు, జీవన ప్రమాణాలు సరిపోల్చుట అర్థరహితమని కొందరి ఆర్థికవేత్తల అభిప్రాయం.

**2. ఆచరణాత్మక సమస్యలు:**

**ఎ) ద్రవ్యేతర రంగం** : భారతదేశం లాంటి వెనుకబడిన దేశాలలో అవ్యవస్థీకృత, ద్రవ్యేతర రంగం ఎక్కువ. ద్రవ్యం ఉపయోగించకుండా వస్తుసేవలు బార్టర్ పద్ధతి ద్వారా వినిమయం అయ్యే రంగాన్ని ద్రవ్యేతర రంగం అందురు. వ్యవసాయరంగంలో చాలా ఉత్పత్తి ద్రవ్య మార్కెట్‌లోకి రాకుండా, సొంత వినియోగం, వస్తుమార్పిడి ద్వారా వినియమంలోకి పోతుంది. ఫలితంగా జాతీయాదాయ లెక్కలు అంచనా పైనే (guess - work) జరుగుతున్నవి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| | | |
|---|---|---|
| **బి) వృత్తి ప్రత్యేకీకరణ లేకపోవుట** | : | భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో వృత్తి ప్రత్యేకీకరణ లేకపోవుటచే సంవత్సర కాలంలో ఒకదానికంటె ఎక్కువ కార్యకలాపాలలో పాల్గొన్నప్పటికీ, ఏదో ఒక కార్యకలాపంలో వచ్చే ఆదాయమే లెక్కలలోకి వస్తుంది. |
| **సి) చిన్న ఉత్పత్తిదార్లు** | : | అకౌంట్ల ప్రాధాన్యతను గుర్తించక అకౌంట్సు నిర్వహించకపోవుటచే సరియైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. |
| **డి) పెద్ద సంస్థలు, ఉత్పత్తిదార్లు** | : | పన్ను భారంనుంచి తప్పించుకొనేందుకు తప్పుడు లెక్కలు చూపుతున్నారు. |
| **ఇ) నివేదించబడని చట్ట వ్యతిరేక ద్రవ్యం** | : | ఆదాయపు సంపదపన్ను ఎగవేతకై సరియైన ఆదాయ, సంపద సమాచారాన్ని ఇవ్వలేదు. ఇది Black Money కి దారితీస్తుంది. చట్టబద్ధ, చట్టవ్యతిరేక ద్రవ్యాలుండడాన్ని Parallel (or) Hidden Economy అందురు. దీనివల్ల జాతీయాదాయం Under estimation జరుగుతున్నది. |
| **ఎఫ్) విశ్వసించదగ్గ గణాంకాలు లభ్యం కాకపోవుట** | : | భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రధాన సమస్య విశ్వసనీయమైన గణాంకులు లేకపోవుట. శిక్షణ పొందిన గణకులు కొరతవల్ల సరియైన సమాచారం రాకపోవుట, వ్యవసాయ ఉప ఉత్పత్తులైన కూరగాయాలు, పండ్లు, టింబర్ మొ॥ వానికి సంబంధించి సరియైన సమాచారం రాకపోవుట కనబడుతున్నది. |

**జాతీయాదాయ అంచనాలు - ప్రాధాన్యత:**

1) ఆర్థిక పురోగాభివృద్ధికి సూచీగా పనిచేయును.
2) వివిధ దేశాల జాతీయ, తలసరి ఆదాయాల సరిపోలికకు ఉపయోగపడును.
3) ఆర్థిక వ్యవస్థలో వచ్చే వ్యవస్థాపూర్వక మార్పులు అర్థం చేసుకునేందుకు ఉపయోగపడును.
4) వివిధరంగాలనుండి వచ్చే సాపేక్ష వాటాలను తెలుసుకోవచ్చు.
5) ఆర్థిక వ్యవస్థలోగల వివిధ వర్గాల ప్రజల ఆదాయ వ్యత్యాసాలు తెలుసుకోవచ్చు.
6) ప్రణాళికా రచనకు జాతీయాదాయం లెక్కలు దోహదపడతాయి.
7) ఒకదేశంలోనే వేర్వేరు కాలాలలో ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధిని సరిపోల్చవచ్చు.
8) రాష్ట్రాల ఉత్పత్తి సహాయంతో దేశంలో వివిధ ప్రాంతాల మధ్య ప్రాంతీయ వ్యత్యాసాలు గ్రహించవచ్చు.
9) తలసరి ఆదాయాన్ని గణించి, ప్రజల జీవన ప్రమాణాన్ని అంచనా వేయవచ్చు.
10) GNP లో శ్రామికులు పొందే వాటాలు ఆధారంగా Trade Union, Labour organisations తమ విధానాలు రూపొందించుకోవచ్చు.
11) జాతీయాదాయ లెక్కలు వ్యాపారసంస్థలు తమ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యూహాలు రూపొందించేందుకు దోహదపడతాయి.
12) ఆర్థిక వృద్ధిని గణించేందుకు జాతీయాదాయ లెక్కలు దోహదపడతాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్థిక వృద్ధిని గణించేందుకు, స్థూల ఆర్థిక విధానాలు రూపొందించేందుకు ఇవి దోహదపడతాయి. ఆర్థిక వ్యవస్థకు ఇవి ప్రతిబింబం వంటివి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



# 3. ఆదాయ చక్రీయ ప్రవాహం

## (Circular Flow of Income)

- జాతీయాదాయమనేది ప్రవాహభావన (Flow concept). కాబట్టి నిరంతరం ఒక రంగంనుంచి మరొక రంగానికి ప్రవహిస్తుంది.
- ఉత్పత్తి కారకాల సహాయంతో వస్తుసేవలు ఉత్పత్తి కాబడును. ఈ ఉత్పత్తి విలువ దానికి దోహదపడిన ఉత్పత్తికారకాలకు ఆదాయాలు రూపంలో చేరును. ఈ ఆదాయం తిరిగి వస్తుసేవలపై ఖర్చుపెట్టబడును. అంటే ఉత్పత్తి ఆదాయాన్ని ఇవ్వగా ఆదాయం వ్యయానికి దోహదపడును వ్యయం తిరిగి ఉత్పత్తి, ఆదాయానికి దోహదపడును.
- అంటే ఆర్థిక వ్యవస్థలో వస్తుసేవలు, ఉత్పత్తికారక సేవలు నిరంతరం ఉత్పత్తిదారులు, గృహరంగం మధ్య వినిమయం జరుగును.
- ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల మధ్య వస్తుసేవలు మరియు ఉత్పత్తి కారకసేవలకు చెల్లింపులు మరియు రాబడులు రూపంలో ప్రవహించుటయే ఆదాయ చక్రీయ ప్రవాహం.
- ఆదాయ చక్రీయ ప్రవాహంను, రెండు రకాలుగా విభజించవచ్చు.

  A) Real Flow B) Money Flow.

**A) Real Flow (వాస్తవ ప్రవాహం):** ఉత్పత్తికారక యజమానులు (కుటుంబరంగం) నుండి కారకసేవలు ఉత్పత్తిదార్లకు (సంస్థలకు), ప్రవహిస్తాయి. ఆ ఉత్పత్తి కారకాలను ఉపయోగించి తయారుచేసిన వస్తుసేవలు ఉత్పత్తిదార్లనుంచి, కొనేవారికి (గృహ/కుటుంబ రంగం) చేరును. అంటే కారకసేవలు, వస్తుసేవలు వివిధ రంగాల మధ్య ప్రవహించుటయే వాస్తవ ప్రవాహం.

**B) Money Flow (ద్రవ్య ప్రవాహం):** ఆధునిక ఆర్థిక వ్యవస్థలో అన్నీ వ్యవహారాలు ద్రవ్యంతోనే నిర్వహించబడతాయి. కుటుంబరంగం సంస్థలకు ఉత్పత్తి కారక సేవలు అందించినపుడు సంస్థలు కారకాలకు చెల్లింపులు చేస్తాయి. ఇది కుటుంబాలకు కారక ఆదాయం అగును. సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తుసేవలు కుటుంబాలు కొనుగోలు చేసినపుడు వ్యయం జరుగును. అంటే సంస్థలకు ఆదాయం వచ్చును. కారకసేవలకు ద్రవ్య ఆదాయంరాగా, అది వస్తుసేవలపై వ్యయం చేయుటద్వారా వివిధ రంగాల మధ్య ద్రవ్యప్రవాహం జరుగును.

నిజానికి Real Flow, Money Flow అనేవి ఒకే నాణెంనకు రెండు వైపులు వంటివి. వస్తుసేవల వాస్తవ ప్రవాహం అనేది, దాని వ్యతిరేక దిశలోగల ద్రవ్య ప్రవాహానికి సమానం (Real Flow of goods and services is matched by an equal but reverse money flow). **ఉదా:** సంస్థల రంగం 100 కోట్ల వస్తువులను గృహరంగానికిస్తే, గృహరంగం దానిపై 100 కోట్లు వ్యయం చేయును.

- అంటే కొనుగోలుదారుని వ్యయం అమ్మకందారుని ఆదాయమగును.
- ఆదాయ చక్రీయ ప్రవాహంను వివరించేందుకు ఆర్థిక వ్యవస్థను 4 రకాలుగా విభజించవచ్చు.

  1) గృహ/ కుటుంబ రంగం (House hold sector)

  2) సంస్థలు/ వ్యాపార రంగం (Firms/ Business sector)
| 10. | వచ్చిన విదేశీకారక ఆదాయం(R) – విదేశీ కారక చెల్లింపులు(P) | NFIA |
| 11. | మార్కెట్ ధరలలో ఆదాయానికి, ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయానికి తేడా | నికర పరోక్ష పన్నులు |
| 12. | మార్కెట్ ధరలలో ఆదాయం – నికర పరోక్ష పన్నులు = | ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం |
| 13. | ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం+నికరపరోక్ష పన్నులు= | మార్కెట్ ధరలలో ఆదాయం |
| 14. | నికర పరోక్ష పన్నులు అనగా | పరోక్ష పన్నులు – సబ్సిడీలు |
| 15. | GDP + NFIA = | GNP |
| 16. | GNP - తరుగుదల (D) | NNP |
| 17. | $NNP_{MP}$ - నికర పరోక్ష పన్నులు | $NNP_{FC}$ |
| 18. | ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తినే | జాతీయాదాయం అందురు |
| 19. | నిరుద్యోగ భృతి, విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్స్, వృద్ధులకు, రిటైర్ అయినవారికి ఇచ్చే ఫించన్లు, ప్రభుత్వ రుణంపై వడ్డీ | బదిలీ చెల్లింపులు |
| 20. | జాతీయాదాయం – ప్రభుత్వ ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం,పొదుపు + బదిలీ చెల్లింపులు | ప్రైవేట్ ఆదాయం |
| 21. | ప్రైవేట్ ఆదాయం – పంచిపెట్టబడని లాభాలు – కార్పొరేట్ పన్నులు | వ్యష్టి ఆదాయం |
| 22. | వ్యష్టి ఆదాయం – వ్యష్టి పన్నులు | వ్యయార్హ ఆదాయం |
| 23. | $\frac{\text{జాతీయాదాయం}}{\text{జనాభా}}$ = | తలసరి ఆదాయం |
| 24. | జాతీయాదాయ వృద్ధి రేటు – జనాభా వృద్ధి రేటు = | తలసరి ఆదాయ వృద్ధి రేటు |
| 25. | ప్రస్తుత మార్కెట్ ధరలలో జాతీయాదాయాన్ని లెక్కించుట | నామమాత్రపు జాతీయాదాయం |



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| | | |
|---|---|---|
| 26. | స్థిర ధరలలో జాతీయాదాయాన్ని లెక్కించుట | వాస్తవ జాతీయాదాయం |
| 27. | Value Added, Industrial origin, Net output method | ఉత్పత్తి మదింపు పద్ధతి |
| 28. | Gross value of output - intermediate consumption | Gross value added |
| 29. | Gross value added - Depreciation | Net value added |
| 30. | ఉత్పత్తి మదింపు పద్ధతిలో జాతీయాదాయ గణనలో, చేర్చాల్సిన అంశాలు | స్వయం వినియోగం Inputed Rent, Interest |
| 31. | ఉత్పత్తి మదింపు పద్ధతిలో మినహాయించవలసిన అంశాలు | గృహిణి సేవలు, పాత వస్తువుల అమ్మకం, షేర్లు, బాండ్లు అమ్మకాలవల్ల వచ్చే ఆదాయం |
| 32. | Factor Payment, Distributed share method | ఆదాయ మదింపు పద్ధతి |
| 33. | బోనస్, కమీషన్, ఉచిత యూనిఫారం, విద్య, రవాణా లాంటి వస్తు వేతనం, డివిడెండ్‌లు, పాత కారు అమ్మేటపుడు, షేర్లు అమ్మేటపుడు బ్రోకర్ కమీషన్ | ఆదాయ మదింపు పద్ధతిలో చేర్చాలి |
| 34. | చట్ట వ్యతిరేక ద్రవ్యం, బదిలీ చెల్లింపులు, లాటరీలద్వారా వచ్చిన ఆదాయం | ఆదాయ మదింపు పద్ధతిలో చేర్చారాదు |
| 35. | Income disposal, consumption and investment method ← | వ్యయ మదింపు పద్ధతి |
| 36. | వ్యయ మదింపు పద్ధతిలో GDP = | C + I + G + (X - M) |
| 37. | నికర ఎగుమతులు అనగా | ఎగుమతులు – దిగుమతులు |
| 38. | విదేశీ వ్యాపారం లేని ఆర్థిక వ్యవస్థ | Closed Economy / Autarky |
| 39. | భారతదేశ జాతీయాదాయ గణనలో ఉపయోగించే పద్ధతి | మూడు పద్ధతులు (ఉత్పత్తి + ఆదాయ + వ్యయ మదింపు పద్ధతులు) |
| 40. | గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణరంగంలో అవలంభించే పద్ధతి | వ్యయ మదింపు పద్ధతి |
| 41. | వ్యవసాయం అటవీ, మత్స్య సంపద + గనులు త్రవ్వకం | ప్రాథమిక రంగం |
| 42. | ద్వితీయ రంగం + గనులు త్రవ్వకం | పారిశ్రామిక రంగం |
| 43. | 1980 వరకు 3.5%గా ఉన్న వృద్ధిరేటును 'హిందూ వృద్ధి రేటు'గా వ్యాఖ్యానించినది | ప్రొ॥ రాజ్‌కృష్ణ |
| 44. | ఇండియాలో అత్యధిక వృద్ధి రేటు నమోదైన సంవత్సరం | 1988–89 |
| 45. | ఇండియాలో అత్యధిక వృద్ధి రేటు నమోదైన ప్రణాళిక | 10వ ప్రణాళిక (7.8%) |
| 46. | మనదేశంలో అధిక రుణాత్మక వృద్ధి రేటు సంభవించిన సంవత్సరం | 1979–80 |
| 47. | మనదేశంలో తక్కువ వృద్ధి నమోదైన ప్రణాళిక | 3వ ప్రణాళిక |
| 48. | ప్రస్తుతం జాతీయాదాయంలో అత్యధిక వాటానందించే రంగం | సేవారంగం (55%) |

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in

## ECONOMY

| | | |
|---|---|---|
| 49. | ప్రస్తుతం జాతీయాదాయంలో అతి తక్కువ వాటానందించే రంగం | ప్రాథమిక రంగం |
| 50. | ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అధిక వాటానందించేది | ప్రైవేట్ రంగం |
| 51. | గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అధిక వాటానందించే రంగం | పట్టణ ప్రాంతం |
| 52. | వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలలో అధిక వాటానందించే రంగం | అవ్యవస్థీకృత రంగం |
| 53. | గ్రామీణ స్థూల దేశీయ ఉత్పత్తిలో అధిక వాటాను అందించేది | వ్యవసాయరంగం |
| 54. | మొదటిసారిగా జాతీయాదాయాన్ని అంచనా వేసినది | దాదాబాయి నౌరోజీ |
| 55. | Poverty and UnBritish Rule in India గ్రంథకర్త | దాదాబాయి నౌరోజీ |
| 56. | స్వాతంత్ర్యం పూర్వపు అంచనాలలో ఎక్కువ శాస్త్రీయతతో కూడిన జాతీయాదాయ అంచనాలు | డా॥ వి.కె.ఆర్.వి. రావు |
| 57. | జాతీయాదాయ కమిటీ (1949)కి అధ్యక్షుడు | పి.సి. మహలనోబిస్ |
| 58. | C.S.O. (Central statistical organisation) కేంద్ర కార్యాలయం | న్యూఢిల్లీ |
| 59. | ప్రస్తుతం భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్కించేది | C.S.O |
| 60. | జాతీయాదాయ అంచనాలకు ప్రస్తుతం తీసుకొనే ఆధార సంవత్సరం | 2004-2005 |
| 61. | గృహిణి సేవలు లెక్కింపు, ఇన్వెంటరీ మార్పు విలువ కట్టుట ద్రవ్య మార్కెట్‌లోకి రాని వస్తువులు, చట్ట వ్యతిరేక ద్రవ్యం, వృత్తి ప్రత్యేకీకరణ లేకపోవుట etc. ← | జాతీయాదాయ గణన సమస్యలు |
| 62. | గృహ రంగం + సంస్థల రంగం గల ఆర్థిక వ్యవస్థ | Two sector Economy |
| 63. | రెండు రంగాల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ చక్రీయ ప్రవాహానికి చిద్రం | పొదుపు |
| 64. | రెండు రంగాల నమూనాలో ఆదాయ ప్రవాహానికి Injection ఏది | పెట్టుబడి |
| 65. | రెండు రంగా ఆర్థిక వ్యవస్థలో ఆదాయ సమతౌల్య నిబంధన | పొదుపు = పెట్టుబడి |
| 66. | గృహ + సంస్థల రంగానికి ప్రభుత్వ రంగం చేరితే | Three Sector Economy |
| 67. | మూడు రంగాల ఆర్థిక వ్యవస్థలో Leakageగా పిలువబడేది | పన్నులు |
| 68. | మూడు రంగాల ఆర్థిక వ్యవస్థలో Injectionగా పని చేయునది | ప్రభుత్వ వ్యయం |
| 69. | Closed Economy + విదేశీ వ్యాపార రంగం | Four Sector / Open Economy |
| 70. | నాలుగు రంగాల నమూనాలో Leakageగా పనిచేయునది | దిగుమతులు |
| 71. | నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థలో Injectionగా పనిచేయునది | ఎగుమతులు |
| 72. | HDIని 1990 నుంచి రూపొందించేది | UNDP |
| 73. | HDI రూపశిల్పి | మహబూబ్-ఉల్-హాక్ |
| 74. | ఆయుర్దాయం + అక్షరాస్యత + తలసరి GDP అనేది | HDIలోని అంశాలు |
| 75. | UNDP వారు రూపొందించే HDIలో తలసరి GDP | US$లో కొనుగోలు శక్తి సమానత (PPP) రూపంలో తీసుకుంటారు |



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| | | |
|---|---|---|
| 76. | HDR 2010లో ఇండియా స్థానం | 119వ ర్యాంక్ (0.519) |
| 77. | 15 రాష్ట్రాలలో $HDI_1$, $HDI_2$, $HDI_3$, $HDI_4$ గణించినది | బిష్వజిత్ గుహ |
| 78. | జాతీయ మానవాభివృద్ధి నివేదిక (NHDR 2001) రూపొందించినది | ప్రణాళికా సంఘం |
| 79. | NHDR 2001లో ప్రథమ, చివరి స్థానాలు పొందిన రాష్ట్రాలు | కేరళ, బీహార్ |
| 80. | NHDR 2001లో AP స్థానం | 10వ ర్యాంక్ (0.416) |
| 81. | మనదేశంలో మొదటిగా మానవాభివృద్ధి సూచీని తయారుచేసిన రాష్ట్రం | మధ్యప్రదేశ్ |
| 82. | ఆంధ్రప్రదేశ్‌లో HDIని తయారుచేసినది | CESS |
| 83. | AP HDRలో మానవాభివృద్ధి సూచీ (2001)లో మొదటి, చివరి స్థానాలు | హైదరాబాద్, మహబూబ్‌నగర్ |
| 84. | మన రాష్ట్రంలో రాష్ట్ర ఉత్పత్తి (GSDP)ని గణించేది | DES (ఆర్థిక, గణాంక డైరెక్టరేట్) |
| 85. | రాష్ట్రంలో GSDPని గణించే పద్ధతి | ఉత్పత్తి + ఆదాయ + వ్యయ మదింపు పద్ధతుల్లో |
| 86. | రాష్ట్ర ఆదాయాన్ని (GSDP), లెక్కించేందుకు ప్రస్తుత ఆధార సంవత్సరం | 2004-05 |
| 87. | GSDPలో అత్యధిక వాటాను అందించే రంగం | సేవారంగం |
| 88. | 2010-11(A) అంచనాలలో ప్రస్తుత ధరలలో రాష్ట్ర తలసరి ఆదాయం | 60,000 (పైగా) |
| 89. | 2010-11 (A) అంచనాలలో స్థిర ధరలలో రాష్ట్ర తలసరి ఆదాయం | 39,200 (పైగా) |
| 90. | అత్యధిక నికర రాష్ట్రాదాయం (NSDP) గల రాష్ట్రం | మహారాష్ట్ర |
| 91. | 2009-10లో అత్యధిక తలసరి ఆదాయం (ప్రస్తుత ధరలలో) గల ప్రాంతం | చండీఘర్ |
| 92. | 2008-09లో అత్యధిక తలసరి ఆదాయం గల (ప్రస్తుత ధరలలో) రాష్ట్రం | గోవా |
| 93. | 2009-10(Q)లో అత్యధిక జిల్లా ఆదాయం (GDDP) గల జిల్లా | హైదారాబాద్ |
| 94. | 2009-10(Q)లో అత్యల్ప జిల్లా ఆదాయం (GDDP) గల జిల్లా | విజయనగరం(ప్రస్తుత ధరలలో) |
| 95. | ప్రస్తుత ధరలలో అధిక తలసరి ఆదాయం గల జిల్లా 2009-10(Q) | హైదారాబాద్ |
| 96. | స్థిర ధరలలో అధిక తలసరి ఆదాయం గల జిల్లా (2009-10) | హైదారాబాద్ |
| 97. | ప్రస్తుత ధరలలో అత్యల్ప తలసరి ఆదాయం గల జిల్లా (2009-10) | శ్రీకాకుళం |
| 98. | స్థిర ధరలలో అత్యల్ప తలసరి ఆదాయం గల జిల్లా (2009-10) | శ్రీకాకుళం |

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



# ONE WORD QUESTIONS

1. నిర్ధిష్ట కాలానికి (Point of Time) చెందినది.
జ. నిల్వ చలాంకం (Stock variable).
2. నియమిత కాలానికి (Period of Time) చెందినది.
జ. ప్రవాహ చలాంకం (Flow variable).
3. జాతీయ సంపద దేనికి చెందినది.
జ. Stock variable.
4. జాతీయాదాయం అనేది దేనికి చెందినది.
జ. ప్రవాహ చలాంకం (National Income is Flow concept).
5. దేశ జనాభా ఏరకమైన చలాంకం.
జ. Stock variable.
6. జనన, మరణాల సంఖ్య ఏ రకమైన చలాంకంలు.
జ. Flow variables.
7. ఉత్పత్తి ప్రక్రియలో పాల్గోని ఇతర వస్తువుల ఉత్పత్తికి దోహదపడే వస్తువులనేమందురు?
జ. మధ్యంతర వస్తువులు (Intermediate goods).
8. మధ్యంతర వస్తువులను ఉపయోగించేవారు.
జ. ఉత్పత్తిదారులు.
9. మానవ కోర్కెలను ప్రత్యక్షంగా తీర్చే వస్తువులు.
జ. అంతిమ వస్తువులు (Final goods).
10. అంతిమ వస్తువులను ఉపయోగించేవారు?
జ. ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులు.
11. నికర పరోక్ష పన్నులనగా?
జ. పరోక్ష పన్నుల విలువనుంచి సబ్సిడీలు తీసివేయగా వచ్చినవి.

## జాతీయాదాయ అర్థం - నిర్వచనాలు

12. దేశంలోని వ్యక్తుల, సంస్థల ఆదాయాల మొత్తాన్ని ఈ విధంగా పిలుస్తారు.
జ. జాతీయాదాయం.
13. జాతీయాదాయం అనేది ప్రవాహ చలాంకం కాబట్టి సాధారణంగా ఎంతకాలానికి లెక్కిస్తారు?
జ. ఒక సంవత్సరంనకు.
14. జాతీయాదాయమనేది ఏరకమైన ఉత్పత్తిని తెలుపుతుంది.
జ. అంతిమ వస్తు ఉత్పత్తిని (ఇది దేశంలోపలగాని, వెలుపలగాని జరిగి ఉండవచ్చు).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



15. ద్రవ్యంతో కొలవడానికి వీలై, విదేశాలనుండి వచ్చే నికర ఆదాయమె జాతీయాదాయమని నిర్వచించినది?

జ. పీగూ.

16. శ్రమ, మూలధనం ను ఉపయోగించి, సహజవనరులు సహాయంతో ప్రతిసంవత్సరం ఉత్పత్తి చేసే భౌతిక, అభౌతిక నికరవస్తుసేవల ఉత్పత్తే జాతీయాదాయమని నిర్వచించినది?

జ. మార్షల్.

17. ఒకే వస్తువును రెండుసార్లు విలువకట్టకుండా అన్ని వస్తువులను లెక్కించుటయే జాతీయాదామన్నది?

జ. జాతీయాదాయకమిటి (NIC).

18. వేతనాలు, భాటకం, వడ్డీ, లాభాలు రూపంలో సృష్టించే ఉత్పత్తి కారకాల ఆదాయమే జాతీయాదాయం?

జ. కేంద్రగణాంక సంస్థ (CSO).

## ముఖ్యమైన భావనలు మధ్య తేడా

**A) స్థూల ఉత్పత్తి (Vs) నికర ఉత్పత్తి**

19. స్థిరమూలధనం అనగా?

జ. కొంతకాలముపాటు నిరాటంకంగా ఉత్పత్తినిచ్చేవాటిపై చేసే పెట్టుబడిని స్థిరమూలధనం అందురు.

20. స్థిరమూలధనం నకు ఉదాహరణ?

జ. యంత్రాలు, భవనాలు, పరికరాలు మొ॥నవి.

21. స్థిరమూలధనాన్ని ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించేటపుడు కొంత అరుగు,తరుగు (Wear and Tear) నకు లోనగును. దీనిని ఏమందురు?

జ. తరుగుదల (Depreciation).

22. స్థిరమూలధన వినియోగం (Consumption of fixed capital) నకు మరొకపేరు?

జ. తరుగుదల (దీనినే user cost అని అందురు).

23. తరుగుదల విలువతోకలిపి ఉత్పత్తిని లెక్కిస్తే వచ్చేది?

జ. స్థూల ఉత్పత్తి (Gross product).

24. తరుగుదలను మినహాయించి ఉత్పత్తిని లెక్కిస్తే వచ్చేది?

జ. నికర ఉత్పత్తి (Net product).

25. స్థూల ఉత్పత్తికి, నికర ఉత్పత్తికి తేడా?

జ. తరుగుదల.

26. స్థూల ఉత్పత్తి అనగా?

జ. స్థూల ఉత్పత్తి = నికర ఉత్పత్తి + తరుగుదల



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



27. నికర ఉత్పత్తి అనగా?

జ. నికరుత్పత్తి = స్థూల ఉత్పత్తి – తరుగుదల.

28. ఏ రెండింటిమధ్య తేడాను తరుగుదల సూచిస్తుంది?

జ. స్థూల ఉత్పత్తి, నికర ఉత్పత్తుల మధ్య

(స్థిరమూలధన వినియోగం = స్థూల ఉత్పత్తి – నికర ఉత్పత్తి.)

**బి) దేశీయ ఉత్పత్తి Vs జాతీయోత్పత్తి**

29. దేశీయోత్పత్తి (Domestic Product) అనగా?

జ. ఒక దేశ భౌగోళిక సరిహద్దుల లోపల జరిగే ఉత్పత్తిని దేశీయ ఉత్పత్తి అందురు.

NOTE : ఈ ఉత్పత్తి దేశీయులచేగాని, విదేశీయులచేగాని చేయబడవచ్చు.

30. దక్షిణకొరియాకు చెందిన కార్ల కంపెనీ, భారతదేశంలో హుందాయ్ కార్లను ఉత్పత్తి చేస్తే ఆ ఉత్పత్తి విలువను భారతదేశ ఉత్పత్తిలో చూపిస్తే అది ఏరకమైన ఉత్పత్తి ?

జ. దేశీయ ఉత్పత్తి (ఎందుకనగా, ఆ కార్లు భారత భౌగోళిక సరిహద్దుల్లో ఉత్పత్తి కాబడుచున్నవి).

31. మన దేశానికి చెందిన టాటా కంపెనీవారు నానో కార్లను దక్షిణకొరియాలో ఉత్పత్తి చేస్తే ఆ ఉత్పత్తిని భారత 'దేశీయ ఉత్పత్తి' లో చూపవచ్చా ?

జ. చూపరాదు ( అది దేశభౌగోళిక సరిహద్దులు దాటి ఉత్పత్తి జరుగుతున్నది కాబట్టి)

32. జాతీయోత్పత్తి(National Product) అనగా?

జ. సంవత్సరకాలంలో ఒక దేశ పౌరులచే (Normal Residents) చేయబడిన ఉత్పత్తిని జాతీయోత్పత్తి అందురు.

**Note :** ఆ దేశ పౌరులు ఆ దేశంలోగాని, ప్రపంచంలో మరెక్కడైనా గాని ఉత్పత్తి చేయవచ్చు. అంటె ఇది ప్రదేశం కంటే, పౌరులకు ప్రాధాన్యత ఇచ్చును.

33. టాటావారు దక్షిణ కొరియాలో నానో కార్లను ఉత్పత్తి చేస్తే, ఆ ఉత్పత్తి విలువను భారత ఉత్పత్తి విలువలో చూపితే అది ఏ రకమైన ఉత్పత్తి?

జ. జాతీయోత్పత్తి (టాటావారు భారతీయులు కాబట్టి ప్రపంచంలో ఎక్కడ ఉత్పత్తి చేసినా, అది జాతీయోత్పత్తిలో భాగమే)

34. విదేశీ నికర కారక ఆదాయం (Net Factor Income from abroad NFIA) అనగా?

జ. ఒక దేశ ఉత్పత్తి కారకాలను ఇతర దేశస్థులు వాడుకుంటే వచ్చే ఆదాయంలో నుంచి, విదేశీ ఉత్పత్తి కారకాలను ఆదేశం వాడుకుంటే చెల్లించే ఆదాయాన్ని తీసివేయగా మిగిలిన ఆదాయం

విదేశీనికర ఆదాయం = విదేశాలనుంచి వచ్చిన కారక ఆదాయం (R) – విదేశాలకు చెల్లించిన కారక ఆదాయం. (P)

35. జాతీయోత్పత్తి ఏవిధంగా వస్తుంది?

జ. జాతీయోత్పత్తి = దేశీయోత్పత్తి + విదేశీ నికరకారక ఆదాయం (NFIA)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



36. దేశీయోత్పత్తిని ఏవిధంగా పొందవచ్చు?

జ. దేశీయోత్పత్తి = జాతీయోత్పత్తి – విదేశీ నికర కారక ఆదాయం (NFIA)

37. జాతీయోత్పత్తి, దేశీయోత్పత్తుల మధ్య తేడా?

జ. విదేశీ నికర కారక ఆదాయం (NFIA).

38. దేశీయ, జాతీయ ఉత్పత్తులలో దేనివిలువ ఎక్కువగా ఉంటుంది?

జ. దేని విలువ ఎక్కువ ఉంటుందనేది విదేశీనికర కారకాదాయంపై ఆధారపడును.

39. విదేశీనికర కారక ఆదాయం (NFIA) ధనాత్మకమనగా?

జ. విదేశీకారకాలకు చెల్లించే ఆదాయం (P) కంటే, విదేశాలనుంచి వచ్చిన కారక ఆదాయం (R) ఎక్కువగా ఉండుట (R>P).

40. విదేశీ నికర కారక ఆదాయం (NFIA) రుణాత్మకం అనగా ?

జ. విదేశాలనుంచి వచ్చిన కారక ఆదాయం (R) కంటే, విదేశాలకు చెల్లించిన కారక ఆదాయం (P)ఎక్కువగా ఉండుట (R<P).

41. విదేశీ నికర కారక ఆదాయం (NFIA) శూన్యం అనగా?

జ. విదేశాలనుంచి వచ్చిన కారక ఆదాయం (R), విదేశాలకు చెల్లించిన కారకాదాయం సమానంగా ఉండుట (R=P)

42. దేశీయోత్పత్తి కంటె జాతీయోత్పత్తి ఏ సందర్భంలో ఎక్కువగా ఉంటుంది?

జ. NFIA ధనాత్మకంగా ఉన్నపుడు.

43. జాతీయోత్పత్తి కంటే దేశీయోత్పత్తి ఏ సందర్భంలో ఎక్కువుగా ఉంటుంది?

జ. NFIA రుణాత్మకంగా ఉన్నపుడు.

44. దేశీయోత్పత్తి, జాతీయోత్పత్తి ఏ సందర్భంలో సమానంగా ఉండును?

జ. NFIA 'సున్న'గా ఉన్నపుడు.

45. ఇండియాలో ఏ ఉత్పత్తి ఎక్కువ ఉంది?

జ. దేశీయోత్పత్తి ఎక్కువగా ఉంది ((NFIA రుణాత్మకం కాబట్టి).

**సి. మార్కెట్ ధరలు (Vs) ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం**

46. వస్తుసేవల ఉత్పత్తికి ఉపయోగించే ఉత్పత్తి కారకాలేవి?

జ. భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపకుడు.

47. ఉత్పత్తి కారకాల ద్రవ్యరూప ప్రతిఫలాలేవి?

జ. భూమికి భాటకం, శ్రమకు వేతనం, మూలధనానికి వడ్డీ, వ్యవస్థాపనకు లాభం.

48. ఉత్పత్తి కారకాలకు వచ్చేప్రతిఫలాలను కలిపితే వచ్చేది?

జ. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం.

(ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం = భాటకం+వేతనాలు+వడ్డీ+లాభాలు)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



49. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం దీనికి సమానంగా ఉంటుంది?
 జ. ఉత్పత్తి వ్యయం.
50. ఉత్పత్తి వ్యయానికి సమానమైన ధరను విధించి, అమ్మేటప్పుడు ప్రభుత్వ జోక్యం ఏవిధంగా ఉంటుంది?
 జ. పరోక్షపన్నులు విధించవచ్చు, కొన్ని సందర్భాలలో సబ్సిడీ ఇవ్వవచ్చును.
51. ఉత్పత్తి కారకాల చేతికొచ్చిన ఆదాయానికి మార్కెటధరల్లో వస్తుసేవలు విక్రయిస్తే వచ్చే ఆదాయానికి మధ్యతేడా?
 జ. పరోక్షపన్నులు, మరియు సబ్సిడీలు.
52. ఉత్పత్తి వ్యయానికి సమానమైన ధరను విధించి మార్కెట్‌లో వస్తుసేవలను అమ్మేటప్పుడు ప్రభుత్వం అదనంగా విధించేది?
 జ. పరోక్షపన్నులు.
53. పరోక్షపన్నులు దీనిలో కలసి ఉండును?
 జ. మార్కెట్ ధరల్లో గల ఆదాయంలో.
54. మార్కెట్ ధరల్లో గల ఆదాయం నుండి పరోక్షపన్నులు మినహాయిస్తే వచ్చేది. ?
 జ. ఉత్పత్తి కారకాల చేతికొచ్చే ఆదాయం.
55. ప్రభుత్వ సంస్థలకు సబ్సిడీ ఇచ్చిన ఎడల వస్తుధర ఏవిధంగా ఉండును?
 జ. తక్కువగా ఉండును.
56. సబ్సిడీల దృష్ట్యా చూచినపుడు ఉత్పత్తి కారకాల ఖరీదుదృష్ట్యా ఆదాయం కంటే మార్కెట్ ధరల్లో ఆదాయం?
 జ. తక్కువగా ఉండును.
57. మార్కెట్ ధరల్లోని ఆదాయాలకు సబ్సిడీలను చేరిస్తే వచ్చేది?
 జ. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం.
58. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం?
 జ. మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం – పరోక్షపన్నులు + సబ్సిడీలు.
59. మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం?
 జ. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం + పరోక్షపన్నులు – సబ్సిడీలు.
60. నికర పరోక్షపన్నులు అనగా?
 జ. పరోక్షపన్నులు – సబ్సిడీలు.
61. మార్కెట్ ధరలలో ఆదాయం నుండి నికరపరోక్ష పన్నులు మినహాయిస్తే వచ్చేది?
 జ. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం.
62. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయానికి నికరపరోక్ష పన్నులు చేరిస్తే వచ్చేది?
 జ. మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**సి. నామమాత్రపు ఆదాయం Vs వాస్తవ ఆదాయం**

63. ఆదాయాన్ని ప్రస్తుత సం॥ ధరల్లో గణిస్తే వచ్చేది?

జ. నామమాత్రపు ఆదాయం (ద్రవ్య ఆదాయం).

64. ద్రవ్య ఆదాయాన్ని గణించుటవలన ప్రధానంగా ఎదురయ్యే సమస్య?

జ. ఉత్పత్తి పెరగకుండానే ధరల పెరుగుదల వలన ఆదాయం పెరిగినట్లు కనపడవచ్చు.

65. ధరల పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు ఏ ఆదాయాన్ని గణించుటమంచిది?

జ. వాస్తవ ఆదాయాన్ని.

66. వాస్తవిక ఆదాయం అనగా?

జ. స్థిరసంవత్సర ధరలు లేదా ఆదార సం॥ ధరల్లో జాతీయాదాయాన్ని గణించుట.

67. మనదేశంలో ఇప్పటివరకు తీసుకొన్న ఆధార సంవత్సరాలు?

జ. 1948-49, 1960-61, 1970-71, 1980-81, 1993-94, 1999-2000

68. ప్రస్తుతం దేశంలో జాతీయాదాయాన్ని గణించేందుకు తీసుకొనే ఆధార సం.?

జ. 2004-05.

69. నామమాత్రపు ఆదాయం నుంచి వాస్తవిక ఆదాయాన్ని ఏవిధంగా పొందుతారు?

జ. ధరల సూచిచే సర్దుబాటు చేయుట ద్వారా.

70. వాస్తవిక ఆదాయం =?

జ. నామమాత్రపు ఆదాయం/ ధరల సూచీ ×100 (లేదా) ప్రస్తుత సం॥ ధరల్లో ఆదాయం/ ధరల సూచీ ×100.

**జాతీయాదాయ భావనలు :**

71. స్థూల నికర ఉత్పత్తులు, దేశీయ, జాతీయోత్పత్తుల సహాయంతో నాలుగు భావనలు పేర్కొనవచ్చు అవి :?

జ. 1. GDP (Gross Domestic Product).
2. GNP (Gross National Product).
3. NDP (Net Domestic Product).
4. NNP (Net National Product).

72. మార్కెట్ ధరలు, ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా అనే అంశాలతో 8 భావనలు చెప్పవచ్చును. అవి?

జ. 1. మార్కెట్ ధరల్లో స్థూల దేశీయ ఉత్పత్తి ($GDP_{MP}$).
2. మార్కెట్ ధరల్లో స్థూల జాతీయ ఉత్పత్తి (($GNP_{MP}$).
3. మార్కెట్ ధరల్లో నికర దేశీయ ఉత్పత్తి ($NDP_{MP}$).
4. మార్కెట్ ధరల్లో నికర జాతీయ ఉత్పత్తి ($NNP_{MP}$).
5. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా GDP ($GDP_{FC}$).
6. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా GNP ($GNP_{FC}$).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



7. ఉత్పత్తి కారకాలు ఖరీదు దృష్ట్యా NDP ($NDP_{FC}$).

8. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా NNP ($NNP_{FC}$).

73. ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో జరిగే అంతిమవస్తు సేవలను మార్కెట్ ధరలచే హెచ్చిస్తే వచ్చేది?

జ. మార్కెట ధరల్లో స్థూల దేశీయోత్పత్తి ($GDP_{MP}$).

74. మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి లక్షణాలు ?

జ. 1. ఇది ప్రవాహభావన, (ఒక సం.లో జరిగే ఉత్పత్తిని తెలుపును, ముందు సం. ఉత్పత్తి ఇందులో భాగం కాదు)

2. $GDP_{MP}$ అనేది ప్రస్తుత ధరల్లో GDPని తెలుపును.

3. ఇది మొత్తం ఉత్పత్తి విలువను తెలపదు. అనగా మధ్యంతర వినియోగాన్ని తీసివేయాలి. అంటే ఇది Sum Total of value added మాత్రమే.

4. రెండుసార్లు ఒకే వస్తువును లెక్కించకుండా ఉండేందుకు అంతిమ వస్తువులనే తీసుకోవలెను.

5. స్థూల ఉత్పత్తి కనుక ఇందులో తరుగుదల ఉంటుంది.

6. ఈ ఉత్పత్తి దేశీయులుచేగాని, విదేశీయులచే గాని చేయబడవచ్చు.

75. సంవత్సర కాలంలో ఆదేశ పౌరులచే (దేశంలోపలగాని, వెలుపలగాని) ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవలను వాటి మార్కెట్ ధరలచే హెచ్చిస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి ($GNP_{MP}$).

76. మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి లక్షణాలు?

జ. 1. దీనిలో నికర విదేశీ కారక ఆదాయం (Net Factor income from Abroad (NFIA) కలిసి ఉంటుంది.

2. ఈ ఉత్పత్తి దేశం లోపలగాని, వెలుపలగాని ఆదేశ జాతీయులచే చేయబడవచ్చు.

77. మార్కెట్ ధరల్లో GDP, మార్కెట్ ధరల్లో GNPకి గల తేడా?

జ. విదేశీ నికర కారక ఆదాయం (NFIA).

78. మార్కెట్ ధరల్లో GDPకి NFIA చేరిస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో GNP.

79. మార్కెట్ ధరల్లో GNP నుంచి NFIA తీసివస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో GDP.

80. నికర విదేశీ కారక ఆదాయం ఏ విధంగా వస్తుంది?

జ. ఒక దేశ ఉత్పత్తి కారకాలను విదేశస్తులు వాడుకొంటే వచ్చే కారక ఆదాయం – విదేశీ ఉత్పత్తి కారకాలను ఒకదేశం వాడుకొంటే చెల్లించే ఆదాయం (R-P).

81. GDP, GNPలలో ఏది ఎక్కువగా ఉంటుందనేది దేనిపై ఆధారపడును?

జ. NFIA పై ఆధారపడును.

82. NFIA ఏవిధంగా ఉంటుంది?

జ. ధనాత్మకంగా కాని, ఋణాత్మకంగా గాని అరుదుగా 'O'గా గాని ఉండవచ్చు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



83. $GNP_{MP}$ =?

జ. $GDP_{MP}$ + NFIA.

84. $GDP_{MP}$ =?

జ. $GNP_{MP}$ - NFIA.

85. నికర విదేశీ కారక ఆదాయం (NFIA) ధనాత్మకం అయితే ? (గ్రూప్ – 2, 2008)

జ. $GNP_{MP} > GDP_{MP}$.

86. నికర విదేశీ కారక ఆదాయం (NFIA) ఋణాత్మకం అయితే?

జ. $GDP_{MP} > GNP_{MP}$ (లేదా) $GNP_{MP} < GDP_{MP}$.

87. GDP, GNPలు ఏ సందర్భంలో సమానంగా ఉండును?

జ. NFIA శూన్యమైతే.

88. GDP, GNP కి ప్రధానమైన రెండు తేడాలు.?

జ. 1. GDP లో దేశం లోపల దేశీయులు మరియు విదేశీయులు చేయు ఉత్పత్తి కలిసి ఉండును. GNPలో దేశంలోపల గాని, వెలుపల గాని ఆదేశీయులుచే చేయబడిన ఉత్పత్తి కలిసి ఉండును.

2. GDP కంటే GNP విశాలమైన భావన ఎందువలననగా GNPలో నికర విదేశీ కారక ఆదాయం కలిసి ఉండును.

89. GDP, GNPలలో ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని గణించేమాపనం ఏది?

జ. GNP.

90. GDP, GNPలలో ప్రధానమైన లోపం ఏది?

జ. ఈ రెండు తరుగుదలను మినహాయించవు కాబట్టి వస్తుసేవల వాస్తవ ప్రవాహం తెలియదు.

91. $GDP_{MP}$ నుండి తరుగుదలను మినహాయిస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో నికరదేశీయోత్పత్తి ($NDP_{MP}$)

92. మార్కెట్ ధరల్లో నికరదేశీయోత్పత్తికి తరుగుదలను చేరిస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో GDP.

93. మార్కెట్ ధరల్లో GDPకి, మార్కెట్ ధరల్లో NDPకి తేడా?

జ. తరుగుదల.

94. $NDP_{MP}$ = ?

జ. $GDP_{MP}$ - Depreciation.

95. $GDP_{MP}$ = ?

జ. $NDP_{MP}$ + Depreciation.

96. మార్కెట్ ధరల్లో GNPనుంచి తరుగుదలను మినహాయిస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో NNP ($NNP_{MP}$).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



97. మార్కెట్ ధరల్లో NNPకి తరుగుదల చేరిస్తే వచ్చేది?

జ. మార్కెట్ ధరల్లో GNP ($GNP_{MP}$).

98. మార్కెట్ ధరల్లో GNPకి, మార్కెట్ ధరల్లో NNPకితేడా. ?

జ. తరుగుదల (స్థిరమూలధన వినియోగం).

99. $NNP_{MP}$ = ?

జ. $GNP_{MP}$ - Depreciation

100. $GNP_{MP}$ =

జ. $NNP_{MP}$ + Depreciation.

101. మార్కెట్ ధరల్లో GNPకి, ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా GNPకి తేడా?

జ. నికరపరోక్ష పన్నులు (Net indirect tax).

102. $GDP_{MP}$కి, $GDP_{FC}$కి తేడా?

జ. నికర పరోక్ష పన్నులు.

103. $GNP_{MP}$కి $GNP_{FC}$కి తేడా?

జ. నికరపరోక్ష పన్నులు.

104. $NDP_{MP}$కి $NDP_{FC}$కి తేడా?

జ. నికర పరోక్ష పన్నులు.

105. $NNP_{MP}$కి $NNP_{FC}$ కి తేడా?

జ. నికరపరోక్ష పన్నులు.

106. $NNP_{FC}$ = ?

జ. $NNP_{MP}$ — పరోక్షపన్నులు, + సబ్సిడీలు.

107. $NNP_{MP}$ = ?

జ. $NNP_{FC}$ + పరోక్షపన్నులు – సబ్సిడీలు.

108. సాధారణంగా జాతీయాదాయమని దేనిని పిలుస్తారు?

జ. $NNP_{FC}$ (ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి).

109. $NDP_{FC}$ + NFIA = ?

జ. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి ($NNP_{FC}$).

110. $GNP_{FC}$నుంచి తరుగుదల మినహాయిస్తే?

జ. $NNP_{FC}$ (జాతీయాదాయం) వచ్చును.

111. వ్యష్టి ఆదాయ మనగా?

జ. జాతీయాదాయం – కార్పొరేట్ పన్నులు, పంచిపెట్టబడని లాభాలు, సాంఘిక భద్రతా విరాళాలు + బదిలీ చెల్లింపులు

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



112. ఎటువంటి ఉత్పాదక కార్యకలాపాల్లోనూ పాల్గొనకుండా ఏకపక్షంగా పొందే ప్రతిఫలాలను ఏమంటారు?

జ. బదిలీ చెల్లింపులు.

113. ప్రస్తుత ఉత్పత్తికి ఎలాంటి సహకారం అందించకుండా పొందే ప్రతిఫలాలు?

జ. బదిలీ చెల్లింపులు.

114. బదిలీ చెల్లింపులకు ఉదాహరణ :?

జ. వృద్ధాప్య పింఛన్లు, నిరుద్యోగభృతి, సంక్షేమ చెల్లింపులు (Welfare Payments), బహుమతులు, Donations, Fains (పెనాల్టీలు), పన్నులు (Taxes), విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌లు, శరణార్థుల కిచ్చే సహాయం మొదలగునవి.

115. బదిలీ చెల్లింపులను ఎన్ని రకాలుగా వర్గీకరిస్తారు. ?

జ. రెండు అవి 1. Current Transfers (ప్రస్తుత ఆదాయంనుండి చెల్లించబడేవి కనుక ఇవి పొందేవారి ప్రస్తుత ఆదాయం పెరుగును).

2. Capital Transfers (ఇవి మూలధనం నుంచి లేదా సంపద నుంచి చెల్లించబడును కనుక ఇవి పొందేవారి మూలధనం లేదా సంపద పెరుగును).

116. జాతీయాదాయాన్ని గణించేటప్పుడు బదిలీ చెల్లింపులు?

జ. మినహాయిస్తారు.

117. వృష్టి ఆదాయంలో వ్యక్తి రెండు రకాలుగా ఆదాయం పొందును?

జ. అవి 1. ఉత్పత్తి కారకాల ప్రతిఫలాలుగా వచ్చే ఆదాయం, (Factor Income).

2. ప్రస్తుత బదిలీ చెల్లింపులు (Current Transfer Payments).

118. వృష్టి ఆదాయంలో వ్యక్తులు తమ ఇష్టానుసారం ఖర్చుపెట్టుకోవటానికి అందుబాటులో ఉండే ఆదాయం?

జ. వ్యయార్హ ఆదాయం.

119. వృష్టి ఆదాయం నుంచి ప్రత్యక్ష పన్నులు పోగా మిగిలినది?

జ. వ్యయార్హ ఆదాయం.

120. వ్యయార్హ ఆదాయం ఏ ఆదాయ భావన కంటే తక్కువగా ఉంటుంది?

జ. వృష్టి ఆదాయం.

121. వృష్టి ఆదాయం కంటే వ్యయార్హ ఆదాయం తక్కువగా ఉండటానికి కారణం?

జ. వృష్టి ఆదాయం నుండి ప్రత్యక్ష పన్నులు తీసివేస్తున్నాం కాబట్టి వ్యయార్హ ఆదాయం తక్కువగా ఉండును.

122. గృహరంగం తమకు వచ్చిన వ్యయార్హ ఆదాయాన్ని వినియోగం, పొదుపుపై వెచ్చిస్తాయి కాబట్టి వ్యయార్హ ఆదాయం =?

జ. వినియోగం + పొదుపు.

123. దేశ జాతీయాదాయాన్ని ఆదేశ జనాభాచే భాగిస్తే వచ్చేది?

జ. తలసరి ఆదాయం.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



124. తలసరి ఆదాయం =?

జ. జాతీయాదాయం / జనాభా.

125. తలసరి ఆదాయం పెరగాలంటే?

జ. జాతీయాదాయం పెరిగినా, జనాభా తగ్గినా, రెండు జరిగినా తలసరి ఆదాయం పెరుగును.

126. ప్రస్తుత ధరల్లో జాతీయాదాయాన్ని జనాభాచే భాగిస్తే వచ్చేది?

జ. నామమాత్రపు తలసరి ఆదాయం.

127. స్థిరధరలలో జాతీయాదాయాన్ని జనాభాచే భాగిస్తే వచ్చేది?

జ. వాస్తవ తలసరి ఆదాయం.

128. సాంప్రదాయకంగా ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక సంక్షేమానికి సూచికగా ఉపయోగించే మాపనం?

జ. వాస్తవ తలసరి ఆదాయం.

129. తలసరి ఆదాయ వృద్ధిరేటును గణించేందుకుపయోగించే సూత్రం?

జ. జాతీయాదాయంవృద్ధిరేటు – జనాభావృద్ధిరేటు.

130. ఒకదేశ GDP వృద్ధిరేటు 5%, జనాభా వృద్ధిరేటు 2% కాగా తలసరి ఆదాయ వృద్ధిరేటు ఎంత?

జ. 3%.

131. ఉత్పత్తి ప్రక్రియతో వస్తుసేవలు ఉత్పత్తి కాబడును. ఈ ఉత్పత్తి విలువ ఉత్పత్తి కారకాలకు ఆదాయాల రూపంలో చేరును. ఈ ఆదాయం తిరిగి వినియోగ, ఉత్పాదక వస్తువులపై వ్యయం చేయబడును.దీనిని చక్రీయ ప్రవాహంలో ఏవిధంగా చూపవచ్చును?

జ. ఉత్పత్తి ఆదాయాన్ని ఇవ్వగా ఆదాయం వ్యయాన్ని పెంచగా వ్యయం తిరిగి ఉత్పత్తికి దోహదపడును.

1. ఉత్పత్తి కారకాలను ఉపయోగించి వస్తు సేవలను ఉత్పత్తి చేస్తారు.
2. ఉత్పత్తి విలువ ఉత్పత్తి కారకాలకు ఆదాయాలుగా పంచబడును.
3. ఆదాయాన్ని అంతిమ వినియోగ, ఉత్పాదక వస్తువులపై ఖర్చుపెడతారు.

132. జాతీయాదాయాన్ని ఎన్ని విధాలుగా గణించవచ్చును?

జ. మూడు విధాలు :

ఎ) వస్తుసేవల ఉత్పత్తి (ఉత్పత్తి మధింపు పద్ధతి).

బి) కారకాల ఆదాయం (ఆదాయ మదింపు పద్ధతి).

సి) వస్తుసేవలపై వ్యయం (వ్యయ మదింపు పద్ధతి).

**ఎ. ఉత్పత్తి మదింపు పద్ధతి :**

133. ఉత్పత్తి మదింపు పద్ధతికి మరొక పేరు. (Product method)?

జ. Net product method (or) Value added method (Or) Industrial Origin method.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



134. ఉత్పత్తి మదింపు పద్ధతిని ఉత్పత్తి సేవాపద్ధతిగా పిలిచినది?

జ. సైమన్ కుజ్‌నెట్స్.

135. ఒక రంగంలో జరిగిన ఉత్పత్తి మరొకరంగంలో ఉత్పత్తి కారకంగా వినియోగించబడినపుడు Gross value added కనుగొనేందుకు?

జ. Gross Value added = gross value out put - Intermediate consumption.

136. Gross Value added కి Net value added కి తేడా?

జ. తరుగుదల (స్థిర మూలధన వినియోగం).

137. Net value addedకి మరొకపేరు?

జ. నికర దేశీయ ఉత్పత్తి (NDP).

138. NDP లేదా NVA కి NFIA ని చేరిస్తే?

జ. నికర జాతీయోత్పత్తి వచ్చును (NNP).

139. NNP నుండి నికర పరోక్ష పన్నులు తీసివేస్తే వచ్చేది?

జ. $NNP_{FC}$ (ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి).

140. ఉత్పత్తి మదింపు పద్ధతిలో జాతీయాదాయం ఏ విధంగా వస్తుంది?

జ. జాతీయాదాయం = $NDP_{FC}$ + NFIA.

141. ఉత్పత్తి మదింపు పద్ధతిలో ఒకే వస్తువును రెండుసార్లు విలువ కట్టకుండా ఉండాలంటే ?

జ. అంతిమవస్తువునే తీసుకోవాలి (లేదా) వాల్యూయాడెడ్ పద్ధతి అవలంబించాలి.

142. ఉత్పత్తి మదింపు పద్ధతిలో ధరల పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు తీసుకోవల్సిన జాగ్రత్త ఏది?

జ. స్థిర ధరలలోనే ఆదాయాన్ని గణించుట (లేదా) ప్రస్తుత ధరలతో గణించినప్పటికీ ధరలసూచీతో సర్దుబాటు చేయాలి.

143. Value Added Method(ఉత్పత్తి మదింపు పద్ధతి)లో స్వయం వినియోగాన్ని?

జ. జాతీయాదాయగణనలో కలపాలి eg: రైతు సొంతానికి వాడుకున్న ఆహార దాన్యాలు.

144. యజమాని సొంతంగా ఉంటున్న సొంత భవనం యొక్క అద్దె జాతీయాదాయంలో...?

జ. చేర్చాలి (యజమాని సొంతంగా ఉంటున్న ఇంటికి అద్దె చెల్లించడు. ఇలాంటి అద్దెను జాతీయ గణనలో తీసుకోవాలి. దీనినే 'Imputed Rent' అందురు.)

145. జాతీయాదాయ గణనలో గృహిణి సేవలు (Services of House wives)?

జ. లెక్కించరాదు. (ఉదా : వంటవండుట, పిల్లలసంరక్షణ వంటి గృహిణి సేవలను ద్రవ్యరూపంలో అంచనా వేయలేం కాబట్టి జాతీయాదాయగణనలో తీసుకోరాదు).

146. పాతకార్లు, అప్పటికే ఉంటున్న ఇల్లు, Old Paintings లాంటి అంశాలను జాతీయాదాయగణనలో ...?

జ. లెక్కించరాదు. ఇవి Second-hand goods క్రిందికి వస్తాయి. జాతీయాదాయమనేది ఆ సంవత్సరంలో జరిగిన ఉత్పత్తిని లెక్కించును గాని, ముందు సంవత్సర ఉత్పత్తిని లెక్కించదు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



147. Second-handవస్తువులు అమ్మేటపుడు బ్రోకర్ కొచ్చే కమీషన్ ...?

జ. జాతీయాదాయ గణనలో తీసుకోవాలి. ఎందువలననగా బ్రోకర్ అందించే సేవలు ప్రస్తుత సంవత్సరానికి చెందినవి.

148. ఇన్వెంటరీ లలో పెరుగుదల (Inventories) జాతీయాదాయంలో...?

జ. చేర్చాలి. ఎందువలననగా ఇన్వెంటరీలలో పెరుగుదల ప్రస్తుత సంవత్సరానికి చెందినవి.

149. ఉత్పత్తి మదింపు పద్ధతిలో జాతీయాదాన్ని గణించేటపుడు ఎదుర్కొనే సమస్యలు?

జ. 1. ఇన్వెంటరీలను అంచనావేయడం కష్టం (కారణం ధరల పెరుగుదలలో మార్పులు).

2. తరుగుదల అంచనా వేయుట కష్టం (కొన్న ధరపై అంచనా వేయాలా? లేదా Replacement వ్యయంపై అంచనా వేయలా అనేది సమస్య).

3. విద్య, రవాణా వ్యయం లాంటివి అంతిమ వస్తువులా లేదా మధ్యంతర వస్తువులా అంచనావేయుట కష్టం.

4. ఒక వస్తువు అంతిమవస్తువా? లేదా మధ్యంతర వస్తువా అనేది నిర్ణయించుట కష్టం.

5. జీవనాదార రంగంలోను, సొంతవ్యాపారంలోని ఉత్పత్తులకు సంబంధించి సరైన సమాచారం లభ్యంకావడంలేదు.

150. వివిధ రంగాల నుంచి జాతీయాదాయానికి వచ్చే వాటాలను తెల్సుకోవాలంటే ఏ మదింపు పద్ధతి ఉపయోగపడును?

జ. Value Add (ఉత్పత్తి మదింపు) పద్ధతి.

151. జాతీయాదాయానికి వ్యసాయ రంగం అందించే వాటా తెల్సుకొనేందుకు ఏ పద్ధతిలో జాతీయాదాయాన్ని మదించాలి?

జ. Value add లేదా Net Product Method.

**బి. ఆదాయ మదింపు పద్ధతి :**

152. ఆదాయ మదింపు పద్ధతికి మరొక పేరు?

జ. Factor payment Method లేదా Distributed share Method లేదా Income paid Method లేదా Income received Method.

153. ఆదాయ మదింపు పద్ధతిలో ఆదాయాన్ని ఎట్లు గణిస్తారు?

జ. ఉత్పత్తి కారకాలు పొందే ఆదాయాలను చేర్చుట ద్వారా పొందవచ్చు (ఉదా : బాటకం + వేతనాలు + వడ్డీ +లాభాలు + మిశ్రమ ఆదాయం).

154. ఉత్పత్తి కారక ఆదాయాన్ని ఎన్ని రకాలుగా విభజించవచ్చు?

జ. 1) దేశీయ కారక ఆదాయం (Domestic Factor Income).

2) నికర విదేశీ కారక ఆదాయం (NFIA).

155. దేశీయకారక ఆదాయాన్ని ఎన్ని రకాలుగా విభజిస్తారు?

జ. మూడు:

1) శ్రామిక ఆదాయం లేదా Compensation of Employees.

2) మూలధన లేదా ఆస్తులపై ఆదాయం లేదా Operating Surplus.

3) సొంతవ్యాపారం నుంచి లభించే మిశ్రమ ఆదాయం (Mixed Income of the self-employed).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



156. Compensation of Empolyees అనగా?

జ. శ్రామికులు, ఉద్యోగస్థులు తమ శ్రమను అందించినందుకుగాను పొందే ప్రతిఫలం.

157. Compensation of Employees లో భాగాలేవి?

జ. శ్రామికులు, ఉద్యోగుల పరిహారం 3 రకాలుగా ఉండవచ్చు.

ఎ) ద్రవ్యరూపంలో వేతనాలు జీతాలు.

బి) వస్తురూపంలో చెల్లింపులు.

సి) యాజమాన్యం ఉద్యోగులకిచ్చే సాంఘిక భద్రతా చెల్లింపులు .

158. జాతీయాదాయగణనలో ద్రవ్యరూపంలో జీతాలు అనే అంశాలలో గల భాగాలేవి?

జ. బోనస్, కమీషన్, DA, HRA, TA, LTC, Sick leave alowance తోకూడిన వేతనాలు, జీతాలు.

159. ఉద్యోగస్తులకు వస్తురూపంలో చేసే చెల్లింపులలో ముఖ్యమైనవి ఏవి?

జ. ఉద్యోగుల కందించే ఉచితవైద్యం, విద్య, సబ్సిడీపై భోజనం యూనిఫారంలు, ఉచిత రవాణా, శెలవుదినాల సౌకర్యం Creches for Children of Employee etc.,

160. యాజమాన్యం ఉద్యోగులకిచ్చే సాంఘిక భద్రతా చెల్లింపులకు ఉదాహరణ?

జ. యాజమాన్యం ఉద్యోగులకిచ్చే సాంఘిక భద్రతా చెల్లింపులు ex : PF, LIC, Gratuity ఫించనులలో యాజమాన్యం అందించేవాటా.

161. Operating Surplus (OS) అనగా?

జ. ఆస్తులు, వ్యవస్థాపన నుంచి వచ్చే ఆదాయం.

162. ఆస్తులనుంచి వచ్చే ఆదాయమేది?

జ. భూమి భవనాలు కల్గి ఉండుటవల్ల భాటకం, మూలధనం కల్గి ఉండుటవల్ల వడ్డీ, గనులు ఇతరులకు ఇచ్చుటవల్ల, పేటెంట్‌లు కాపీరైట్స్ నుంచి వచ్చే రాయల్టీలుదీనిలో భాగం.

163. వ్యవస్థాపకత్వం (Entrepreneurship) వల్ల వచ్చే ప్రతిఫలం ఏది?

జ. డివిడెండులు మరియు పంచిపెట్టబడని లాభాలు.

164. డివిడెండ్ అనగా?

జ. కంపెనీ షేర్‌హోల్డర్స్‌కు పంచే లాభాలు.

165. Undistributed Profits అనగా?

జ. పెద్ద సంస్థలు తమ మొత్తం లాభాలను షేర్ హోల్డర్స్‌కి డివిడెండ్‌ల రూపంలో పంచిపెట్టవు. కొంత లాభాన్ని తమ వద్ద ఉంచుతాయి. వీటినే పంచిపెట్టబడనిలాభాలు అందురు. దీనిలో కొంత భాగం కార్పోరేట్ టాక్స్‌క్రింద చెల్లించి, కొంత కార్పోరేట్ పొదుపుగా ఉంచును.

166. మిశ్రమ ఆదాయం (Mixed Income of Self-employed) అనగా?

జ. కొంత శ్రామిక ఆదాయం, కొంత మూలధన ఆదాయం కల్సి ఉండేది. మిశ్రమ ఆదాయం అనగాఉత్పత్తి ప్రక్రియలో



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



ఒకే వ్యక్తి శ్రమను, మూలధనాన్ని అందించుట ద్వారా పొందే ఆదాయం ఉదా : తన సొంత క్లినిక్ వద్ద డాక్టర్ సేవలు, తన పొలంలో పనిచేసే రైతు.

(దీనిలో Wage Incomeని Property Income ని విడదీసి చూపుటకష్టం)

167. దేశీయ కారక ఆదాయం =?

జ. Compensation of Employees + Operating surplus + Mixed Income

168. నికర విదేశీ కారక ఆదాయం అనగా ?

జ. కారకాలను అందించినందుకు విదేశాలనుంచి పొందిన ఆదాయం – దేశ భూభాగాలలో నాన్ రెసిడెంట్స్ అందించిన కారక సేవలకు చెల్లించే ఆదాయం. .

169. ఆదాయ మదింపు పద్ధతిలో జాతీయాదాయం = ?

జ. Compensation of employees + operating surplus + Mixed Incomes + Net Factor Income From Abroad.

170. ఆదాయ మదింపు పద్ధతిలో బదిలీ చెల్లింపుల ద్వారా వచ్చిన ఆదాయం .....?

జ. జాతీయాదాయగణనలో తీసుకోరాదు ఉదా : వృద్ధాప్య పింఛన్లు నిరుద్యోగభృతి, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వరదలు, కరువు లాంటి ప్రకృతి వైపరీత్యాలలో ప్రభుత్వ సహాయం మొదలగునవి.

171. బదిలీ చెల్లింపులను ఎందుకు జాతీయాదాయంలో చేర్చరాదు.....?

జ. ప్రస్తుత సం॥లో ఎలాంటి ఉత్పాదక సేవలను అందించకుండా ఆదాయాన్ని పొందుతున్నవి కాబట్టి చేర్చరాదు.

172. చట్ట వ్యతిరేక ద్రవ్యాన్ని జాతీయాదాయగణనలో .....?

జ. చేర్చరాదు. ఉదా : స్మగ్లర్స్ ఆదాయం, illegal drug traders, gamblers, illegal arm dealers ల ఆదాయం మినహాయించాలి. వారి కార్యకలాపాలు చట్ట వ్యతిరేకమైనవి మరియు గణింపలేనివి.

173. జాతీయరుణంపై వడ్డీ (interst on National debt).......?

జ. జాతీయాదాయ గణనలో మినహాయించాలి. ప్రభుత్వం తీసుకున్న రుణం వినియోగ అవసరాలకు వినియోగించును అనే ప్రమేయం చేయుటవల్ల దీనిపై ప్రభుత్వం ఇచ్చే వడ్డీ బదిలీ చెల్లింపుగా భావిస్తారు.

174. Second hand goods, bonds, shares అమ్ముట వల్ల వచ్చే ఆదాయం.......?

జ. జాతీయాదాయంలో లెక్కించరాదు. (ఎందువలననగా ప్రస్తుత వస్తుసేవల ఉత్పత్తికి ఎలాంటి సహకారాన్ని ఇవి అందించవు. దీనిలో కేవలం Ownership ఒకరినుంచి మరొకరికి బదిలీ అగును).

175. Shares, bonds, second - hand goods అమ్మెటపుడు బ్రోకర్ తీసుకొనే కమీషన్......?

జ. జాతీయాదాయంలో చేర్చాలి.

176. ప్రైవేట్ బదిలీ చెల్లింపులు జాతీయాదాయంలో.......?

జ. చేర్చరాదు. (ఉదా : తల్లిదండ్రులు పిల్లలకిచ్చె Pocket Money పిల్లలు వృద్ధులకిచ్చె ద్రవ్యం etc. దీనిలో కూడా ద్రవ్యం ఒకరినుంచి మరొకరికి బదిలీ అగుచున్నది).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



177. గాలివాటు లాభాలు (windfall gains) అనగా?

జ. లాటరీల ద్వారా వచ్చె ఆదాయం. ఇవి అకస్మాత్తుగా వస్తుంటాయి. వీటిని కూడా జాతీయాదాయంలో చేర్చరాదు.

178. కార్పోరేషన్ టాక్స్‌ను జాతీయాదాయంలో........?

జ. సంస్థలు పొందిన లాభాలలో కార్పోరేషన్ టాక్స్ భాగం కాబట్టి కార్పోరేషన్ టాక్స్‌ను ప్రత్యేకంగా జాతీయాదాయంలో చేర్చాల్సిన అవసరం లేదు.

179. సంపద పన్ను, బహుమతి పన్ను అనేవి?

జ. వీటిని ప్రస్తుత ఆదాయంనుంచి కాక పొదుపులనుంచి చెల్లిస్తారు. కాబట్టి ఇవి జాతీయాదాయంలో భాగం కావు.

180. Imputed rent of self-occupied building, self-consumption అనేవి?

జ. జాతీయాదాయంలో చేర్చాలి.

181. ఆదాయమదింపు పద్ధతిలో ఎదుర్కొనే సమస్యలు?

జ. 1. మిశ్రమ ఆదాయాన్ని (సొంత వ్యాపారరంగంలో) గణించుట కష్టం.

2. ప్రభుత్వ రుణాలపై చెల్లించే వడ్డీ అనుత్పాదకమని, జాతీయాదాయంలో చేర్చలేదు. కాని కొంతమంది ఆర్థికవేత్తలు ప్రభుత్వ రుణాలలో కొంత భాగం ఉత్పాదక కార్యకలాపాలకు ఉపయోగిస్తారని దీనిని చేర్చాలని విభేదించిరి.

3. అల్పాభివృద్ధి దేశాలలో ఆదాయాలకు సంబంధించి సరైన గణాంకాలు లభ్యంకావు.

182. జాతీయాదాయంలో వేతనాలు వాటా, లాభాలవాటా తెల్సుకోవాలంటే ఏ పద్ధతిలో ఆదాయాన్ని గణించాలి?

జ. ఆదాయ మదింపు పద్ధతి.

**సి. వ్యయ మదింపు పద్ధతి**

183. వ్యయ మదింపు పద్ధతికి మరొకపేరు?

జ. consumption and investment method లేదా Income disposal method.

184. అంతిమ ఉత్పత్తిపై చేసే వ్యయాలుకలుపుట ద్వారా జాతీయ ఆదాయాన్ని పొందే పద్ధతి?

జ. వ్యయమదింపు పద్ధతి.

185. అంతిమ వస్తువులపై చేసే వ్యయం ఆధారంగా ఆర్థిక వ్యవస్థను ఎన్ని రకాలుగా విభజిస్తారు.?

జ. నాలుగు 1) గృహరంగం 2) వ్యాపారరంగం 3) ప్రభుత్వరంగం 4) Rest of the world

186. అంతిమవస్తువులపై చేసే వ్యయములో భాగాలేవి?

జ. 1) వినియోగ వ్యయం (గృహరంగం చేసే వ్యయం).

2) పెట్టుబడి వ్యయం (వ్యాపారరంగం చేసే వ్యయం).

3. ప్రభుత్వ వ్యయం (ప్రభుత్వ రంగం చేసే వ్యయం).

4. నికర ఎగుమతులు (Rest of the World చేసే వ్యయం).

187. ప్రైవేట్ అంతిమ వినియోగ వ్యయమనగా?

జ. గృహరంగం, స్వచ్ఛందసంస్థలు మన్నికలేని వస్తువులు (ఉదా : ఆహారం), మన్నికగల వస్తువులు (ఉదా: టి.వి., కార్)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



సేవలు (ఉదా : రవాణా, వైద్యం) పై చేసే వ్యయం.

188. నూతన ఇండ్ల నిర్మాణం పైచేసే వ్యయాన్ని ఏవ్యయంగా తీసుకుంటారు?

జ. దీనిని వినియోగ వ్యయంగా తీసుకోరాదు. ఇది కూడా పెట్టబడి వ్యయంలో భాగం.

189. పాతకార్లు, పాత యంత్రాలపై వ్యయం జాతీయాదాయంలో.....?

జ. తీసుకోరాదు. (ఇది ప్రస్తుతం సంవత్సర ఉత్పత్తిని తెల్పదు).

190. పెట్టుబడి వ్యయంలో భాగాలేవి?

జ. 1) యంత్రాలు, ఎక్విప్‌మెంట్‌పై ఉత్పత్తి దారులు చేసే వ్యయం. దీనినే సంస్థల స్థిరపెట్టుబడి అందురు. ఉదా : నూతన యంత్రాలు, ఫ్యాక్టరీలు రవాణా ఎక్విప్‌మెంట్, నీటిపారుదల, డ్యాంలు (Dams) టెలిఫోన్ లైన్ వంటి వాటిపై చేసే వ్యయం.

2) ఇన్వెంటరీలలో పెట్టుబడి వ్యయం ఉదా : ముడిసరుకు నిల్వ, సగం తయారైన వస్తువులు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న అంతిమ వస్తువుల నిల్వలో మార్పు మొదలగునవి. closing Stock నుంచి Opening stock తీసివేయటం ద్వారా దీనిని పొందవచ్చును.

3) రెసిడెన్షియల్ హౌస్‌లపై వ్యయం ఉదా : నూతన ఇండ్ల కొనుగోలు.

191. స్థూల దేశీయ పెట్టుబడి = ?

జ. సంస్థల స్థిరపెట్టుబడి + ఇన్వెంటరీలలో పెట్టుబడి + రెసిడెన్షియల్ పెట్టుబడి.

192. స్థూలపెట్టుబడిలో కొంతభాగం అరుగు, తరుగుదలకు గురి అయిన వాటి స్థానంలో పునఃస్థాపన చేయాల్సి వస్తుంది. ఈ పునఃస్థాపన పెట్టుబడికే మరొకపేరు?

జ. తరుగుదల.

193. స్థూలపెట్టుబడినుండి తరుగుదల (Replacement Investment) తీసివేస్తే వచ్చేది?

జ. నికర పెట్టుబడి.

194. నికర పెట్టుబడి = ?

జ. స్థూల స్థిర పెట్టుబడి + ఇన్వెంటరీలలో పెట్టుబడి + రెసిడెన్షియల్ పెట్టుబడి – తరుగుదల.

195. ప్రభుత్వ వ్యయంలోని భాగాలేవి?

జ. ఎ) పరిపాలన, రక్షణ, శాంతిభద్రతలు, విద్య, వైద్య, ఆరోగ్యసేవలపై వ్యయం. ఉద్యోగుల జీతాలు, వేతనాలు, సాంఘిక భద్రతా చెల్లింపులద్వారా దీన్ని అంచనా వేస్తారు.

బి) పరిపాలన, రక్షణ, శాంతిభద్రతలు, విద్య వైద్య, ఆరోగ్యసేవలకు చెందిన వస్తువులు కొనుగోలుపై వ్యయం. వీటిని అందించేటపుడు నామమాత్రపు ఫీజువసూలు చేస్తారు కాబట్టి వ్యయంనుంచి అమ్మకపు రాబడి తీసివేస్తే నికర వస్తు కొనుగోలు వచ్చును.

సి) అట్లాగే నికర విదేశీ వస్తు సేవల కొనుగోలు పై వ్యయం జరుగును.

196. ప్రభుత్వ అంతిమ వినియోగ వ్యయం = ?

జ. ఉద్యోగుల పరిహారం + దేశీయ మార్కెట్‌లో నికర వస్తుసేవల కొనుగోలు + విదేశాలనుంచి నికరవస్తుసేవల కొనుగోలు



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



197. నికర ఎగుమతులనగా?

జ. వస్తుసేవల ఎగుమతులు – వస్తుసేవల దిగుమతులు.

198. వ్యయమదింపు పద్ధతిలో దేశీయ వ్యయంలో భాగంగా ఎగుమతులను ఎందుకు తీసుకోవాలి?

జ. ఎగుమతులు జరిగినపుడు విదేశస్థులు దేశీయ వస్తువులపై వ్యయం చేస్తారు. కాబట్టి ఎగుమతులు దేశీయ వ్యయంలో భాగం.

199. వ్యయమదింపు పద్ధతిలో దేశీయ వ్యయంలో భాగంగా దిగుమతులను ఎందుకు తీసుకోవాలి?

జ. దిగుమతులు అనేవి ఆదేశంలోఉత్పత్తి కాక పోయినప్పటికీ ఆదేశస్థులు చేసే వినియోగ వ్యయంలో భాగం కాబట్టి దేశీయ వ్యయంలో చేర్చాలి.

200. వ్యయమదింపు పద్ధతిలో మార్కెట్ ధరలలో నికరదేశీయ ఉత్పత్తి = ?

జ. వినియోగవ్యయం + పెట్టుబడి వ్యయం + ప్రభుత్వ వ్యయం + నికర ఎగుమతులు

$NDP_{MP} = C + I + G + (x\text{-}m)$.

201. మార్కెట్ ధరలలో నికర దేశీయోత్పత్తికి నికర పరోక్షపన్నులు తీసివేస్తే ?

జ. ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా నికరదేశీయోత్పత్తి ($NDP_{FC}$) వచ్చును.

202. జాతీయాదాయాన్ని పొందేందుకు ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర దేశీయోత్పత్తికి చేర్చాల్సిన అంశం?

జ. నికర విదేశీకారక ఆదాయం (NFIA).

జాతీయాదాయం = $C + I + G + (x\text{-}m) + NFIA$.

203. మధ్యంతర వస్తువులపై వ్యయం జాతీయాదాయ గణనలో....?

జ. లెక్కించరాదు (అంతిమవ్యయంలో ఇవి భాగం కాబట్టి లెక్కించరాదు).

204. మధ్యంతర వ్యయాన్ని లెక్కిస్తే ఏర్పడే సమస్య?

జ. double counting వల్ల జాతీయాదాయం Overestimate చేయబడును.

205 Second hand goods పై చేసే వ్యయం?

జ. జాతీయాదాయ గణనలో తీసుకోరాదు.

206. విత్త సంబంధ ఆస్తులు (Financial assets) పై చేసే వ్యయం ?

జ. జాతీయాదాయంలో లెక్కించరాదు. ఉదా : Shares, bonds పైచేసే వ్యయం. దీనివల్ల Ownership మాత్రమే బదిలీఅగును.

207. బదిలీ చెల్లింపులపై ప్రభుత్వం చేసే వ్యయం?

జ. ఇది వ్యయంలో భాగంకాదు. కాబట్టి జాతీయాదాయంలో భాగంకాదు. ఇవి వస్తు ఉత్పత్తిని పెంచవు.

208. భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో సమాచారం లభ్యత లేకపోవుటవల్ల ఏ పద్ధతిని ఉపయోగించుట కష్టం?

జ. వ్యయ మదింపు పద్ధతి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



209. వినియోగస్థాయి, పెట్టుబడి స్థాయి తెలియాలంటే ఉపయోగించాల్సిన పద్ధతి ఏది?

జ. వ్యయమదింపు పద్ధతి.

210. ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు, ప్రభుత్వ వ్యయాల పాసేక్ష వాటాలు తెల్సుకోవాలంటే ఏ పద్ధతి అవసరం?

జ. వ్యయమదింపు పద్ధతి.

211. సిద్ధాంత రీత్యా జాతీయాదాయం?

జ. జాతీయ ఉత్పత్తి = జాతీయ ఆదాయం = మొత్తం వ్యయం.

212. భారతదేశ జాతీయాదాయగణనలో ఉపయోగించే పద్ధతి? (గ్రూప్ - 2, 2008)

జ. ఏ ఒక్కపద్ధతి ద్వారా సంపూర్ణంగా గణించుట లేదు. వివిధరంగాలలో వివిధ పద్ధతులు ఉపయోగిస్తున్నాం. అంటే 3 పద్ధతులను ఉపయోగిస్తున్నాం.

213. కేంద్రగణాంక సంస్థ (CSO) ఆర్థికవ్యవస్థను ఎన్ని రంగాలుగా విభజించినది?

జ. 3. అవి. 1. ప్రాథమిక రంగం.

2. ద్వితీయ రంగం.

3. తృతీయ రంగం.

214. ప్రాథమిక రంగం లోని అంశాలేవి?

జ. 1. వ్యవసాయం 2. అటవీసంపద 3. మత్స్య సంపద 4. గనుల త్రవ్వకం

215. C.S.O విభజనలో ద్వితీయ రంగంలోని అంశాలేవి?

జ. 1. మాన్యుఫాక్చరింగ్ (రిజిష్టర్డ్, అన్‌రిజిష్టర్డ్) 2. విద్యుత్ గ్యాస్, నీటిసరఫరా 3. నిర్మాణం (గ్రామీణ, పట్టణ).

216. C.S.O విభజన ప్రకారం గనులు త్రవ్వకం దేనిలో భాగం?

జ. ప్రాథమిక రంగం.

217. ప్రాథమిక రంగంలో గల గనుల త్రవ్వకాన్ని ద్వితీయ రంగానికి చేరిస్తే ఏర్పడే రంగం?

జ. పారిశ్రామిక రంగం.

218. పారిశ్రామిక రంగంలో భాగాలేవి? (గ్రూప్ - 2, 2008)

జ. గనుల త్రవ్వకం + ద్వితీయరంగం.

219. గనుల త్రవ్వకం ఏరంగంలో భాగం?

జ. ఆర్థికవ్యవస్థను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజిస్తే, ప్రాథమిక రంగంలో భాగం. ఆర్థికవ్యవస్థను వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలుగా విభజిస్తే పారిశ్రామిక రంగంలో భాగం.

220. మనదేశంలో ఉత్పత్తి మదింపు పద్ధతిని ఏఏ రంగాలలో ఉపయోగిస్తున్నారు?

జ. ఎ) మొత్తం ప్రాథమికరంగం.

బి) మాన్యుఫాక్చరింగ్ రంగం (రిజిష్టర్డ్).

సి) నిర్మాణ రంగం (పట్టణాల్లో).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



221. C.S.O విభజనలో తృతీయ రంగంలోగల అంశాలేవి?

జ. 1) వర్తకం, హోటళ్లు, రెస్టారెంట్లు.

2. రవాణా, నిల్వ, సమాచారం.

3) బ్యాంకింగ్, భీమా, రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారసేవలు.

4) సామాజిక, వ్యక్తిగతసేవలు.

222. మనదేశంలో ఆదాయ మదింపు పద్ధతిని ఏ రంగాలలో అవలంభిస్తున్నారు?

జ. ఎ) మాన్యుఫాక్చరింగ్ రంగం (అన్ రిజిస్టర్డ్).

బి) విద్యుత్, గ్యాస్, నీటిసరఫరా.

సి) మొత్తం తృతీయ రంగం .

223. మనదేశంలో వ్యయమదింపు పద్ధతి (Expenditure - cum-commodity flow method) ఏ రంగంలో అవలంబిస్తున్నారు?

జ. నిర్మాణరంగం (గ్రామీణ ప్రాంతంలో).

224. జాతీయాదాయ గణనలో ఎదురయ్యే భావనాత్మక (Conceptual difficulties) సమస్యలేవి?

జ. 1) సేవలను గణించాలా వద్దా అనే సమస్య, ఉదా : గృహిణి సేవలు.

2) మధ్యంతర వస్తువుల గుర్తింపు సమస్య.

3) కారక ఆదాయం, కారకాదాయం కానిది అనే గుర్తింపు సమస్య.

4) ఇన్వెంటరీల్లో మార్పు గణించుటలో సమస్య.

5) తరుగుదల గణింపు సమస్య.

6) ఆధార సం॥లో లేకుండా తరువాత కాలంలో వస్తూత్పత్తి జరిగితే వాటి లెక్కింపు సమస్య.

7) ప్రభుత్వ పాలనా వ్యయం అంచనా వేయుటలో సమస్య.

225. జాతీయాదాయ గణనలో ఎదరయ్యే ఆచరణాత్మక (Practical difficulties) సమస్య లేవి?

జ. 1) ద్రవ్యమార్కెట్‌లోకి రాకుండా వస్తు మార్పిడి ద్వారా వినిమయమయ్యే వస్తుసేవల లెక్కింపు సమస్య.

2) వృత్తి ప్రత్యేకీకరణ లేకపోవుట.

3) నివేదించబడని చట్టవ్యతిరేక ద్రవ్యము. ఉదా : పన్నుఎగవేత, నల్లద్రవ్యం.

4) నిరక్షరాస్యత వలన చిన్న ఉత్పత్తిదారులు అకౌంట్‌లు నిర్వహించకపోవుట.

5) పెద్దఉత్పత్తిదారులు పన్ను ఎగవేతకు తప్పుడు లెక్కలు చూపించుట.

6) నమ్మదగిన దత్తాంశం లేకపోవుట.

226. మార్క్సియన్ ఆర్థికవేత్తల ప్రకారం సేవలు, జాతీయాదాయగణనలో ......?

జ. లెక్కించరాదు. (సామ్యవాద దేశాల్లో లెక్కించుట లేదు).

నోట్ : పెట్టుబడిదారీ దేశాల్లోనూ, ఇండియాలోనూ సేవలను లెక్కిస్తున్నారు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



227. గృహిణి సేవలు, దానిని పోలిన ఇతరసేవలు జాతీయాదాయ గణనలో ......?

జ. లెక్కించుటలేదు. ఉదా : గృహిణి ఇంటివద్ద చేసే తోటపని, పిల్లలకు చెప్పుకొనే పాఠాలు, జాతీయాదాయంలో గణించబడలేదు.

228. మనదేశంలో ద్రవ్యమార్కెట్‌లోకి రాకుండా, ద్రవ్యేతర మార్కెట్‌లో జరిగే వినిమయానికి ఉదా : ?

జ. ఉత్పత్తి దారుడు తన సొంతానికి వినియోగించుకొన్న ఉత్పత్తి, రైతు పండించిన పంటలో కొంత భాగాన్ని ప్రక్క రైతుకిచ్చి వేరే వస్తువును పొందే వస్తు మార్పిడి.

229. సమాంతర ఆర్థిక వ్యవస్థ (Parallel / Hidden economy) అనగా?

జ. ఒకవైపు చట్టబద్ధ ద్రవ్యము, మరోవైపు నల్లద్రవ్యము ఆర్థికవ్యవస్థను నడిపించుట.

**జాతీయాదాయ అంచనాలు**

230. స్వాతంత్రానికి పూర్వం మొదటిసారిగా మనదేశంలో జాతీయాదాయాన్ని గణించినవారు? (గ్రూప్ – 2, 2008)

జ. దాదాభాయ్ నౌరోజీ.

231. దాదాబాయ్ నౌరోజీ పేదరిక సమస్య ప్రాధాన్యతను నొక్కి చెప్పేందుకు జాతీయాదాయ లెక్కలను దీనిలో ప్రచురించెను.?

జ. Poverty and Un British Rule in India.

232. దాదాబాయ్ నౌరోజీ 1867–68 సంవత్సరానికి సంబంధించి జాతీయాదాయాన్ని అంచనా వేసినపుడు జాతీయ తలసరి ఆదాయాలు వరుసగా :?

జ. రూ।। 340 కోట్లు మరియు 20 రూ।।

233. నౌరోజీ తరువాత జాతీయాదాయాన్ని అంచనావేసిన వారిలో ముఖ్యులు?

జ. విలియం డిగ్బీ, (1899), ఫిండ్లే షిర్రాస్, షా మరియు కంబట్టా, వి.కె. ఆర్.వి. రావ్, ఆర్.సి. దేశాయ్. వాడియా మరియు జోషి, కర్జన్ ప్రభువు, అట్కిన్‌సన్ మొ।।వారు.

234. Weath and Taxable capacity of India అనే గ్రంథాన్ని రచించింది ?

జ. షా మరియు కంబట్టా.

235. Consumer Expenditure In India అనే గ్రంథాన్ని రచించినది?

జ. ఆర్.సి. దేశాయ్.

236. స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయాదాయాన్ని శాస్త్రీయపద్ధతిలో అంచనావేసినవారు ?

జ. Dr. V.K.R.V. Rao

237. Dr. V.K.R.V. Rao ఆర్థిక వ్యవస్థను ఎన్ని రంగాలుగా విభజించెను?

జ. రెండు రంగాలు 1. వ్యవసాయ రంగం (వ్యవసాయం, అడవులు, చేపలు, వేట, గనులు).

2. కార్పోరేషన్ రంగం (పరిశ్రమలు, నిర్మాణం, రవాణా, ప్రభుత్వ సేవలు).

238. Dr. V.K.R.V. Rao గారు వ్యవసాయ రంగంలో జాతీయాదాయాన్ని గణించేందుకుపయోగించిన పద్ధతి?

జ. ఉత్పత్తి పద్ధతి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



239. Dr. V.K.R.V. Rao గారు కార్పొరేషన్ రంగంలో జాతీయాదాయాన్ని గణించేందుకు ఉపయోగించిన పద్ధతి?

జ. ఆదాయ మదింపు పద్ధతి.

240. Dr. V.K.R.V. Rao గారు 1931-32 సం.రానికి జాతీయాదాయాన్ని అంచనావేసినపుడు భారత జాతీయ తలసరి ఆదాయాలు?

జ. రూ।। 1689 కోట్లు మరియు 62 రూ।।

241. 1860-1945 మధ్య జె. ఆర్. హిక్స్, ముఖర్జీ, ఘోష్‌లు భారత తలసరి ఆదాయ వృద్ధిని అంచనా వేసినపుడు దీర్ఘకాలంలో తలసరి ఆదాయ వృద్ధిరేటు ఎంత?

జ. 0.5%.

242. హిక్స్, ఘోష్, ముఖర్జీలు తలసరి ఆదాయ వృద్ధిరేటును ఏ గ్రంథంలో పేర్కొనిరి. ?

జ. Frame work of Indian Economy.

243. India's National Income అనే గ్రంథ రచయిత?

జ. వి.కె.ఆర్.వి.రావ్.

244. స్వాతంత్ర్యానంతరం దేశం మొత్తం మీద జాతీయాదాయాన్ని శాస్త్రీయ పద్ధతిలో మొట్టమొదట గణించిన ఘనత ఎవరికి దక్కింది?

జ. జాతీయాదాయ కమిటీ (దీనినే High powered Expert committee).

245. జాతీయాదాయ కమిటీ నియమించబడిన సంవత్సరం ?

జ. 1949.

246. జాతీయాదాయ కమిటీ అధ్యక్షుడు, మరియు ఇతర సభ్యులు?

జ. పి.సి. మహలనోబీస్, (అధ్యక్షుడు).

గాడ్గిల్, Dr. V.K.R.V. Rao లు సభ్యులు.

247. జాతీయాదాయ కమిటీకి ఈ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ఎవరి సహాయం లభించింది?

జ. సైమన్ కుజ్‌నెట్స్, JRN స్టోన్; JBD డెర్క్‌సన్.

248. జాతీయాదాయ కమిటీ అంచనాల్లో 1948-49 ధరలలో భారత జాతీయ తలసరి ఆదాయాలు వరుసగా?

జ. 8710 కోట్లు మరియు 225 రూ.

249. జాతీయాదాయ కమిటీ అందించిన నివేదికలోని ముఖ్యాంశాలు?

జ. 1) 1950-51 లో వ్యవసాయం అనుబంధ రంగాలనుంచి జాతీయాదాయంలో సగం వాటా వస్తుంది.

2) పారిశ్రామిక రంగం నుంచి 1/6 వంతు లభిస్తుంది.

3) సేవారంగంను మినహాయించి ఉత్పత్తి రంగంనుండి 2/3 వంతు లభిస్తుంది.

4) సేవారంగంనుంచి 1/3 వంతు లభిస్తుంది.

5) NDPలో ప్రభుత్వరంగం అందించే వాటా 7.6%గా ఉంది.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



250. కేంద్ర గణాంక సంస్థ (CSO) ప్రధాన కార్యాలయం ఎచట కలదు
జ. న్యూఢిల్లీ (దీని ఒక శాఖ కలకత్తాలో కలదు).

251. కేంద్ర గణాంక సంస్థ ఏ సం. నుండి జాతీయాదాయాన్ని National Accounts Statastics పేరుతో ప్రచురిస్తుంది?
జ. 1975 (దీనినే శ్వేతపత్రమని పిలుస్తారు).

252. ప్రస్తుత జాతీయాదాయా గణనలో CSO ఏ సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకొంటుంది?
జ. 1999-2000.

253. రాష్ట్ర గణాంక వివరాల సేకరణలో ఒక ఏజెన్సీకి, మరొక ఏజెన్సీకి తేడాని సరిదిద్దేందుకు ఎవరి అధ్యక్షతన "జాతీయ గణాంక కమీషన్" నియమించబడినది?
జ. రంగరాజన్.

254. ప్రస్తుతం జాతీయాదాయాన్ని గణించే సంస్థ?
జ. కేంద్ర గణాంక సంస్థ. (CSO)

255. NSS అనేది (National Sample survey) ఏ సం॥లో స్థాపించబడినది?
జ. 1950.

256. NSS, అనేది NSSO (National Sample survey organisation)గా ఎప్పుడు మార్పుచెందినది?
జ. 1970.

**జాతీయాదాయ పెరుగుదల - ధోరణులు**

257. ప్రస్తుత ధరలలో జాతీయాదాయాన్ని గణిస్తే జాతీయాదాయం పెరుగుదల ఏ రెండు అంశాల వలన ప్రభావితం కావచ్చు?
జ. ఎ) వస్తుసేవల ఉత్పత్తి పెరుగుట.
బి) ధరల పెరుగట.

258. వస్తుసేవల ఉత్పత్తి పెరుగటవలన జాతీయాదాయం పెరిగినచో ......?
జ. అది నిజమైన / వాస్తవమైన వృద్ధిని సూచించును. (ఎందువలననగా ప్రజలకు గతం కంటే అధికంగా వస్తుసేవలు అందుబాటులో ఉంటాయి.)

259. ధరల పెరుగుదల వలన జాతీయాదాయం పెరిగినచో .....?
జ. అది వాస్తవ వృద్ధిని సూచించదు. (జాతీయాదాయంలో కలసి ఉన్న ధరల పెరుగుదలను డిఫ్లేట్ చేసి వాస్తవ ఆదాయంలోకి మార్చాలి.)

260. వాస్తవ జాతీయాదాయంను గణించినప్పటికీ అది ప్రధానంగా విస్మరించే అంశమేది.?
జ. జనాభా పెరుగదల ప్రభావాన్ని విస్మరిస్తుంది.

261. జనాభా పెరుగుదల ప్రభావాన్ని లెక్కలోకి తీసుకొని వాస్తవ ఆదాయాన్ని గణించాలంటే ?
జ. వాస్తవ తలసరి ఆదాయం గణించాలి. (ఇది ప్రజల జీవన ప్రమాణాన్ని సూచిస్తుంది).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



262. 1950-51 నుండి 1980-81 మధ్య (ప్రణాళికలు ప్రారంభమైన మొదటి మూడు దశాబ్దాలలో) భారత జాతీయాదాయ వృద్ధిరేటు స్థిరధరలలో ఎంత?

జ. 3.5%.

263. మొదటి మూడు దశాబ్దాలలో తక్కువగా ఉన్న 3.5% వృద్ధిరేటును ప్రొ. రాజ్‌కృష్ణ గారు ఏమని వ్యాఖ్యానించెను?

జ. హిందూ వృద్ధిరేటు (Hindu rate of growth).

264. 1980 నుండి 2000 మధ్య (తరవాత రెండు దశాబ్దాల కాలంలో) స్థిర ధరల్లో భారత జాతీయాదాయ వృద్ధిరేటు?

జ. 5.6% (Hindu వృద్ధిరేటును అధిగమించగలిగినది).

265. మనదేశంలో ఇప్పటివరకు అత్యధికజాతీయాదాయ వృద్ధిరేటు నమోదైన సంవత్సరం?

జ. 1988-89 (10.3%).

266. 1988-89 తరువాత అత్యధిక వృద్ధిరేటు నమోదైన 2వ సందర్భం?

జ. 2006-07 (పదవ ప్రణాళిక చివరి సంవత్సరం).

267. ఇప్పటివరకు మన దేశంలో 9 అంతకన్నా ఎక్కువ వృద్ధిరేటు నమోదైన సంవత్సరంలు ఎన్ని?

జ. 5. (1975-76, 1988-89, 2005-06, 2006-07, 2007-08).

268. మనదేశంలో ఏ సంవత్సరంలో అధిక ఋణాత్మక వృద్ధిరేటు నమోదు అయినది?

జ. 1979-80 (-6%).

269. ప్రణాళికల వారీగా పరిశీలించినపుడు అతి ఎక్కువ వృద్ధిరేటు నమోదైన ప్రణాళిక ఏది?

జ. పదవ ప్రణాళిక (7.8%).

270. అతి తక్కువ వృద్ధిరేటు నమోదైన ప్రణాళిక ఏది?

జ. మూడవ ప్రణాళిక (2.6%).

271. 2010-11 సంవత్సరానికి అంచనావేయబడిన వృద్ధిరేటు?

జ. 8.6 (ఇది గత సంవత్సరము 8%)

272. 2009-10 సం॥లో భారత తలసరి ఆదాయ వృద్ధిరేటు?

జ. 6.1 (ఇది గత సంవత్సరము 4.8%)

273. స్థిర ధరలలో 2008-09 సంవత్సరానికి అంచనా వేయబడిన భారత తలసరి ఆదాయం ?

జ. రూ॥ 31,800 (2004-05 ధరలలో).

274. స్థిర ధరలలో 2009-10 (Q) సంవత్సరంలో దేశ తలసరి ఆదాయం?

జ. రూ. 33,700

275. ప్రస్తుత ధరలలో 2009-10 సంవత్సరానికి అంచనావేయబడిన దేశ తలసరి ఆదాయం?

జ. రూ. 46,400 సుమారు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



276. ప్రస్తుత ధరలలో 2010-11 (A) సంవత్సరంలో దేశ తలసరి ఆదాయం?
   జ. రూ. 54,500 సుమారు.
277. మనదేశంలో జాతీయాదాయం పెరుగుదల కంటే తలసరి ఆదాయం పెరుగుదల తక్కువగా ఉండటానికి కారణం?
   జ. జనాభాపెరుగుదల.
278. జాతీయాదాయం కాని, తలసరి ఆదాయం కాని స్థిరధరల్లో కంటే, ప్రస్తుత ధరల్లో అధికంగా ఉండటానికి కారణం?
   జ. ధరల పెరుగుదల.
279. ప్రణాళికలు ప్రారంభం నాటికి (1950-51) జాతీయాదాయంలో సగం కంటే ఎక్కువ ఏరంగం నుండి లభించేది?
   జ. ప్రాథమిక రంగం (57%).
280. ప్రస్తుతం జాతీయాదాయంలో అత్యధిక వాటాను అందించే రంగం? (గ్రూప్ - 2, 2008)
   జ. తృతీయరంగం లేదా సేవారంగం (57%).
281. ప్రస్తుతం జాతీయాదాయంలో తృతీయరంగం నుండి లభ్యమయ్యే వాటా?
   జ. 1/2 వంతు కంటే అధికం.
282. ప్రస్తుత జాతీయాదాయంలో తృతీయరంగం తరువాత అధికవాటాను అందించే రెండవ రంగం?
   జ. ద్వితీయరంగం (25.76%).
283. జాతీయాదాయంలో ద్వితీయరంగం వాటా?
   జ. సుమారు 1/4 వంతు.
284. జాతీయాదాయంలో అతి తక్కువ వాటాను అందించే రంగం?
   జ. ప్రాథమిక రంగం (16.9%) 2009-10 నాటికి.
285. జాతీయాదాయంలో ప్రాథమిక రంగం వాటా?
   జ. 1/5 వంతు కంటే తక్కువ.
286. క్లార్క్, మరియు కుజ్‌నెట్స్‌ల పరికల్పన దేనిని తెలుపును?
   జ. అభివృద్ధి ప్రక్రియలో మొదట ప్రాథమికరంగం వాటా తగ్గి, ద్వితీయరంగం వాటా పెరిగెను. వృద్ధి మరికొంత జరిగిన తరువాత ప్రాథమికరంగం వాటా సుదీర్ఘంగా తగ్గి సేవలరంగం తనవాటాను పరిశ్రమలకంటే ఎక్కువగా పెంచుకొంటుంది.
287. ప్రస్తుతం జాతీయదాయంలో వివిధరంగాలందించే వాటాలను బట్టి అవరోహణక్రమం ఏ విధంగా ఉన్నది?
   జ. తృతీయరంగం, ద్వితీయరంగం, ప్రాథమికరంగం.
288. భారత ఆర్థికవ్యవస్థలో వచ్చిన నిర్మాణాత్మకమైన మార్పులను పరిశీలిస్తే ప్రధానంగా కనబడేలోపం?
   జ. జాతీయాదాయంలో ప్రాథమికరంగం నుంచి తగ్గినవాటా ద్వితీయరంగంచే కాక తృతీయరంగంచే భర్తీ చేయబడినది. (పారిశ్రామికీకరణ ముందు దశ నుండి పారిశ్రామికీకరణ దశనుచేరకుండానే పారిశ్రామికీకరణ తరువాత దశ అయిన సేవారంగంకు చేరినది.)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



289. ప్రాథమిక రంగంలో అత్యధిక వాటాను అందించే రంగం?

జ. వ్యవసాయం (12%).

290. ద్వితీయరంగంలో అత్యధిక వాటాను అందించేరంగం?

జ. మాన్యుఫ్యాక్చరింగ్ రంగం.

291. తృతీయరంగంలో అత్యధిక వాటాను అందించేరంగం?

జ. వర్తకం రవాణా కమ్యూనికేషన్ (26.55%).

292. 1950-51లో GDP లో ప్రభుత్వరంగం వాటా సుమారు?

జ. 8% సుమారు.

293. ప్రభుత్వ రంగం వాటా GDPలో ఎటువంటి ధోరణి కల్గిఉంది?

జ. ప్రణాళికల ప్రారంభంనుండి నూతన ఆర్థిక సంస్కరణల వరకు GDPలో ప్రభుత్వరంగం వాటా పెరుగుతూ వచ్చి (26%), సంస్కరణల తరువాత ప్రభుత్వ పాత్ర తగ్గుటవలన నెమ్మదిగా ప్రభుత్వ వాటా తగ్గుతున్నది. (2008-09 నాటికి 21%నికి చేరినది).

294. నేడు జాతీయాదాయంలో అత్యధిక వాటానుఅందించేరంగమేది (యాజమాన్యపరంగా) ? (గ్రూప్ - 2, 2008)

జ. ప్రైవేట్ రంగం (79%).

295. GDPలో ప్రభుత్వరంగ వాటాలో అధిక వాటాను అందించే ఉపరంగం?

జ. నాన్ డిపార్ట్‌మెంటల్ ఎంటర్‌ప్రైజెస్.

296. ప్రణాళికలు ప్రారంభమైన తరువాత నుంచి GDPలో గ్రామీణరంగం అందించే వాటా ధోరణి?

జ. తగ్గుతూ వచ్చింది.

297. ప్రస్తుతం ప్రాంతాల వారీగా చూసినపుడు GDPలో అత్యధికవాటాను అందించే ప్రాంతం?

జ. పట్టణ ప్రాంతం (1999-2000నాటికి 52%).

298. CSO నిర్వచనం ప్రకారం వ్యవస్థీకృతరంగమనగా?

జ. ఒక సంస్థ రిజిస్టర్డ్ చేయబడడం కానీ, ఏదైనా చట్టం క్రింద నమోదు అవటం కాని ఆస్తి, అప్పుల పట్టీని నిర్వహించటం కాని చేస్తే అది వ్యవస్థీకృతరంగం.

299. భారతజాతీయాదాయంలో వ్యవస్థీకృతరంగ వాటా ధోరణి?

జ. పెరుగుతూ వస్తుంది. (2007-08 నాటికి 43%).

300. నేడు జాతీయాదాయంలో అత్యధిక వాటాను అందించేరంగం?

జ. అవ్యవస్థీకృతరంగం (2007-08 నాటికి 57%).

301. రంగాలవారీగా పరిశీలించినపుడు అవ్యవస్థీకృతరంగం నుంచి ఎక్కువ వాటాను అందించేరంగం?

జ. వ్యవసాయరంగం (2007-08 నాటికి 91%).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



302. NCAERకు చెందిన (National Councile of Applied Economic Research)ఏ ఆర్థికవేత్తల గ్రామీణ GDPలో వచ్చిన నిర్మాణాత్మకమార్పులు అధ్యయనం చేసిరి?

జ. రాజేశ్‌శుక్లా మరియు సిద్ధిఖి.

303. రాజేశ్ శుక్లా మరియు సిద్ధిఖీల ప్రకారం గ్రామీణ GDPలో వ్యవసాయం వాటా?

జ. తగ్గుతూవస్తుంది. (పరిశ్రమలు, సేవల వాటా పెరుగుతూ వస్తుంది).

304. 2007-08 నాటికిగ్రామీణ GDPలో అత్యధిక వాటాను అందించేరంగం?

జ. వ్యవసాయం (42%).

305. 2007-08 నాటికిగ్రామీణ GDPలో అత్యల్ప వాటాను అందించేరంగం?

జ. సేవల రంగం (28.4%).

306. దేశ GDPలో మొదటిస్థానం సేవలరంగానిది కాగా, గ్రామీణ GDPలో అధిక వాటాను అందించే రంగం?

జ. వ్యవసాయం.

**ఆదాయ చక్రీయ ప్రవాహం :**

307. రెండు రంగాల నమూనాలో గలరంగాలు :?

జ. గృహరంగం, సంస్థల రంగం.

308. ఆదాయ చక్రీయ ప్రవాహం అనగా?

జ. గృహరంగం అందించే ఉత్పత్తి కారకాలకు సంస్థలరంగం ప్రతిఫలాలను చెల్లించగా సంస్థలరంగం అందించే వస్తుసేవలకు గృహ రంగం ప్రతిఫలాలు చెల్లించును. ఇలా రాబడులు, చెల్లింపుల రూపంలో ఒక రంగం నుండి మరొక రంగానికి ఆదాయం ప్రవహించుటమే ఆదాయ చక్రీయ ప్రవాహం.

309. వాస్తవ ప్రవాహం అనగా?

జ. గృహరంగం నుంచి ఉత్పత్తి కారకాలు సంస్థల రంగానికి, సంస్థలరంగంనుంచి వస్తుసేవలు గృహరంగంనకు ప్రవహించుటయే వాస్తవ ప్రవాహం.

310. ద్రవ్యప్రవాహం అనగా?

జ. సంస్థలనుంచి ఉత్పత్తి కారకాల ప్రతిఫలాలు గృహరంగానికి, గృహరంగం నుంచి వస్తుసేవలపై చేసే వ్యయం, సంస్థల రంగానికి ప్రవహించుటయే ద్రవ్యప్రవాహం.

311. రెండురంగాల ఆర్థికవ్యవస్థలో పొదుపులేదు అని ప్రమేయం చేయబడిన ఆర్థిక వ్యవస్థ?

జ. సంపూర్ణవ్యయ ఆర్థిక వ్యవస్థ.

312. సంపూర్ణ వ్యయ ఆర్థిక వ్యవస్థ అనగా?

జ. కుటుంబాలు తమకు వచ్చిన ఆదాయం అంతా వస్తుసేవల వినియోగంపై ఖర్చు పెట్టగా సంస్థలు తమకు వచ్చిన ఆదాయం అంతా ఉత్పత్తి కారకాలపై వ్యయం చేయును. (అనగా దీనిలో పొదుపు ఉండదు.)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



313. పొదుపులేని సాధారణ రెండు రంగాల నమూనాలో Identies (Equations) ?

జ. i) సంస్థలు ఉత్పత్తి చేసిన మొత్తం వస్తుసేవలు = మొత్తం వినియోగం.

ii) గృహరంగంకు వచ్చిన ఉత్పత్తి కారకాల ఆదాయం = సంస్థలు చేసిన ఉత్పత్తి కారకాల చెల్లింపులు

iii) సంస్థ ఆదాయం = గృహరంగ వ్యయం.

314. పొదుపు అనగా?

జ. కుటుంబాలు, సంస్థలు తమకు వచ్చిన ఆదాయంలో వ్యయం చేయికుండా ఉంచిన భాగం

315. కుటుంబరంగానికి వచ్చిన ఆదాయంలో కొంతభాగాన్ని పొదుపు చేయుట వలన?

జ. వినియోగ వ్యయం తగ్గి, ఆదాయ చక్రీయ ప్రవాహం తగ్గును,

316. పొదుపు అనేది దేనికి ప్రాతినిధ్యము వహిస్తుంది? (గ్రూప్ – 2, 2008)

జ. ఆదాయ ప్రవాహాన్ని తగ్గించును. (Withdrawal or Leakage to Circular flow of Income)

317. పెట్టుబడి అనగా?

జ. ఉత్పత్తి ప్రక్రియలో ఏ వస్తువులైతే ఇతర వస్తువుల ఉత్పత్తికి దోహదపడతాయో వాటిపై చేసే వ్యయము

318. మూలధన వస్తువులు లేదా పెట్టుబడి వస్తువులపై వ్యయంచేసేది.?

జ. సంస్థలరంగం.

319. వినియోగవస్తువులకి, పెట్టుబడి వస్తువులకి తేడా?

జ. రెండు వస్తువులను సంస్థలే ఉత్పత్తి చేస్తాయి, కాని వినియోగవస్తువులను సంస్థలు గృహరంగానికే విక్రయిస్తాయి. పెట్టుబడి వస్తువులను సంస్థలు ఇతరసంస్థలకు విక్రయిస్తాయి.

320. పెట్టుబడి అనేది?

జ. ఆదాయ ప్రవాహంలో ఆదాయంను పెంచును. (Investment is injection to circular flow of Income)

321. మూలధన మార్కెట్ అనగా ?

జ. బ్యాంకులు, బీమాసంస్థలు, వంటి విత్తసంస్థలు (దీనిలో గృహాలు చేసిన పొదుపు విత్తసంస్థలకుచేరగా విత్తసంస్థలనుండి సంస్థలు ఋణాలు తీసుకొని పెట్టుబడి పెడతాయి).

322. గృహరంగాలు చేసే పొదుపు ఋణాలుగా మారి సంస్థలకు పెట్టుబడిగా అందించే మార్గము?

జ. మూలధన మార్కెట్.

323. పొదుపు చేసే రెండురంగాల నమూనాలో ఆదాయం సమతౌల్యంలో ఉండేందుకు నిబంధన? (గ్రూప్ – 2, 2008)

జ. పొదుపు = పెట్టుబడి (S = I).

324. పొదుపు, పెట్టుబడిని అధిగమించినపుడు (S > I)?

జ. ఆదాయ ప్రవాహం తగ్గును.

325. పెట్టుబడి, పొదుపును అధిగమించినపుడు (I >S)?

జ. ఆదాయ ప్రవాహం పెరుగును.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



326. మూడు రంగాల ఆర్థికవ్యవస్థలో రంగాలేవి?

జ. గృహరంగం, సంస్థల రంగం, ప్రభుత్వ రంగం.

327. Closed Economy అనగా?

జ. విదేశీ వ్యాపారం లేని ఆర్థికవ్యవస్థను Cbsed Economy అందురు.

(రెండు రంగాల, మూడు రంగాల నమూనాలు Closed Economy కి చెందినవే)

328. మూడురంగాల ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వరంగం ఆదాయంను సంపాదించుకొనే మార్గాలు?

జ. గృహాలపైన, సంస్థల పైనా పన్ను విధింపు ద్వారా సంపాదిస్తాయి.

329. పన్ను విధింపు వలన ఆదాయ ప్రవాహం?

జ. తగ్గును (గృహాలు, సంస్థలు చేసే వ్యయం తగ్గిపోవును).

330. పన్నులు ఆదాయ ప్రవాహంనకు ఏవిధంగా పనిచేయును?

జ. ఆదాయ ప్రవాహాన్ని తగ్గించును. (Leakage to circular flow of Income)

331. ప్రభుత్వం పన్నుద్వారా వసూలుచేసిన ఆదాయాన్ని ఏవిధంగా వ్యయంచేయును?

జ. గృహరంగం అందించే ఉత్పత్తి కారకాలపై వ్యయంచేయుట ద్వారా (వేతనాలు, జీతాలు), గృహరంగంకు బదిలీ చెల్లింపులు ఇచ్చుట ద్వారా (ఉదా. పింఛను. నిరుద్యోగభృతి, స్కాలర్ షిప్పులు) అట్లాగే సంస్థల యొక్క వస్తుసేవలను కొనుగోలు చేయుట ద్వారా సంస్థలకు సబ్సిడీలను అందించుట ద్వారా ప్రభుత్వం వ్యయం చేయును.

332. ప్రభుత్వం చేసే వ్యయం వలన ఆదాయ ప్రవాహం?

జ. పెరుగును (Govt. Expenditure is injection to circular flow of Income).

333. మూడు రంగాల ఆర్థికవ్యవస్థలో ఆదాయ సమతౌల్యానికి నిబంధన?

జ. పొదుపు, పెట్టుబడులు సమానంగా ఉండుటతో పాటు పన్నులు, ప్రభుత్వ వ్యయం సమానంగా ఉండాలి (S=I మరియు T=G).

334. బదిలీ చెల్లింపులు అనగా ?

జ. ఇవి ఏకపక్షమైనవి. ప్రభుత్వం నుంచి సంస్థలకు, కుటుంబాలకు ద్రవ్యప్రవాహాలు ఉంటాయి కానీ కుటుంబాలు, సంస్థలనుంచి ప్రభుత్వానికి వాస్తవ ప్రవాహం ఉండదు.

335. నాలుగురంగాల ఆర్థికవ్యవస్థలో గల రంగాలేవి?

జ. కుటుంబాలు, సంస్థలు, ప్రభుత్వం, విదేశీవ్యాపారం (Rest.of the world)

336. అంతర్జాతీయ వ్యాపారం లేని ఆర్థికవ్యవస్థను ఏవిధంగా పిలుస్తారు?

జ. Autarky (ఇది Closed Economyలో ఉంటుంది).

337. Closed Economy + అంతర్జాతీయ వ్యాపాపరం = ?

జ. Open Economy.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



338. నాల్గు రంగాల ఆర్థికవ్యవస్థలో వస్తుసేవలను దిగుమతి చేసుకొంటే ఆదాయ ప్రవాహం?

జ. తగ్గును (దిగుమతుల వలన ఒక దేశ ఆదాయం ఇతరదేశాల్లోకి ప్రవహించును. ఫలితంగా ఆదాయం ప్రవాహం తగ్గును).

339. నాలుగు రంగాల ఆర్థికవ్యవస్థలో వస్తుసేవలను ఎగుమతి చేస్తే ఆదాయ ప్రవాహం?

జ. పెరుగును (ఎగుమతుల వలన విదేశస్తుల ఆదాయం ఒక దేశంలోకి వచ్చును. ఫలితంగా ఆదాయ ప్రవాహం పెరుగును)

340. నాల్గు రంగాల ఆర్థికవ్యవస్థలో ఆదాయ సమతౌల్యానికి నిబంధన?

జ. పొదుపు, పెట్టుబడులు, పన్నులు, ప్రభుత్వ వ్యయం సమానత్వంతోపాటు దిగుమతుల, ఎగుమతుల సమానత్వం ఉండాలి. (S+T+M = I+G+X)

**మానవాభివృద్ధి సూచి :**

341. ప్రపంచవ్యాప్తంగా మానవాభివృద్ధి సూచీని రూపొందించేది?

జ. UNDP (United Nations Development Programme).

342. మానవాభివృద్ధిని ఏ సంవత్సరం నుండి రూపొందిస్తున్నారు?

జ. 1990 నుండి.

343. మానవాభివృద్ధిని తయారు చేయుటలో సహాయ, సహకారాలు అందించినది?

జ. మహబూబ్ - ఉల్ -హక్, అమర్త్యసేన్, రిచర్డ్ జాలీ, గుస్తావో రానీస్, మేఘనాథ్ దేశాయ్.

344. మానవాభివృద్ధి రూపశిల్పిగా ఎవరిని పేర్కొంటారు?

జ. మహబూబ్ - ఉల్-హక్.

345. మానవాభివృద్ధి సూచీ నిర్మాణంలో తీసుకొనే అంశాలు ?

జ. మూడు 1) దీర్ఘకాల ఆరోగ్యవంతమైన జీవనము, (దీనిని ఆయుర్దాయంతో గణిస్తారు).

2) విజ్ఞానం (అక్షరాస్యతతో గణిస్తారు).

3) జీవన ప్రమాణం (దీనిని తలసరి GDPతో గణిస్తారు). 2010 HDR లో తలసరి GNI ని తీసుకొనెను.

346. UNDP వారు రూపొందించే HDIలో ఆయుర్దాయాలను ఎప్పటినుండి గణిస్తారు?

జ. పుట్టినప్పటినుండి.

347. UNDPవారు తీసుకొనే అక్షరాస్యతలో భాగాలేవి?

జ. ఎ) వయోజన అక్షరాస్యత రేటు (2010 HDR లో Means Years of Schooling)

బి) ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థూల నమోదు నిష్పత్తి. (Expected Years of Schooling)

348. UNDPవారు తీసుకొనే తలసరి GDP ఏరూపంలో ఉంది? (గ్రూప్ - 2, 2008)

జ. కొనుగోలు శక్తి సమానతలో గల అమెరికా డాలర్లు (PPP US $). (ప్రస్తుతం తలసరి GNI)

349. UNDPవారు HDI గణనలో ఆయుర్దాయంనకు ఇచ్చిన కనిష్ఠ, గరిష్ఠ విలువలు.?

జ. 25సం.లు, 85 సం.లు.( 2010 HDR లో 20, 83.2 సంవత్సరాలు).



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



350. UNDPవారు అక్షరాస్యత రేటుకి ఇచ్చిన కనిష్ఠ, గరిష్ఠ విలువలు?

జ. 0 మరియు 100. (ప్రస్తుతం EYS 0-20.6, MYS 0-13.2)

351. UNDP వారు తలసరి GDP (PPP US $) కిచ్చిన కనిష్ఠ గరిష్ఠ విలువలు?

జ. 100 నుంచి 40000 అమెరికా డాలర్లు. (ప్రస్తుతం 163 నుంచి 1,08,211)

352. అంశసూచిని గణించేందుకు ఉపయోగించే సూత్రం?

జ. వాస్తవ విలువ – కనిష్ఠవిలువ/ గరిష్ఠ విలువ – కనిష్ఠవిలువ.

353. HDI విలువ ఎప్పుడూ వీనిమధ్య ఉంటుంది?

జ. 0-1 మధ్య ఉంటుంది.

354. HDI విలువ ప్రాతిపదికగా ప్రపంచదేశాలను 2009 HDRలో ఏ విధంగా వర్గీకరించెను?

జ. 0.000 – 0.499 మధ్య విలువలు కల్గినవి అల్పమానవాభివృద్ధి దేశాలు.

0.500 – 0.799 మధ్య విలువలు కల్గినవి మధ్యస్థాయి మానవాభివృద్ధి దేశాలు.

0.800 – 0.899 మధ్య విలువలు కల్గినవి అధిక మానవాభివృద్ధిదేశాలు.

0.900 – 1.000 మధ్య విలువలు కల్గినవి అత్యధిక మానవాభివృద్ధిదేశాలు.

355. 2009 మానవాభివృద్ధి నివేదికలో ప్రపంచదేశాలను నాల్గు రకాలుగా వర్గీకరించెను. అదనంగా చేర్చినది ఏది?

జ. 0.900 నుంచి 1.00 మధ్య విలువ కల్గిన దేశాలను అత్యధిక మానవాభివృద్ధి కల్గిన దేశాలని వర్గీకరించెను.

356. 2005 గణాంకాల ఆధారంగా రూపొందించిన 2007 HDR లో 177 దేశాల్లో భారత HDI ర్యాంక్?

జ. 128.

357. 2006 గణాంకాల ఆధారంగా రూపొందించిన 2008 HDRలో 179 దేశాల్లో భారత HDI ర్యాంక్?

జ. 132.

358. 2007 గణాంకాల ఆధారంగా రూపొందించిన 2009 HDRలో 182 దేశాల్లో భారత HDI ర్యాంక్?

జ. 134 (0.612).

359. 2010 HDR ప్రధాన సందేశం?

జ. The Real Wealth of Nations : Pathways to Human Development

360. 2009, 2010 మానవాభివృద్ధి నివేదికల ప్రధాన రూపకర్త ?

జ. జెని క్లూగ్‌మన్.

361. 2010 HDRలో తీసుకున్న దేశాల సంఖ్య?

జ. 168 ఐక్యరాజ్యసమితి దేశాలు (192కు గాను), హాంకాంగ్, (మొత్తం కలిపి 169 దేశాలు.)

362. 2009 HDR లో అభివృద్ధి చెందిన దేశాలుగా వేటిని పేర్కొనెను?

జ. 0.9 కంటే ఎక్కువ మానవాభివృద్ధిసూచి గల Very high human developed countriesను అభివృద్ధి చెందిన దేశాలుగా పిలిచెను.

(మిగిలిన మూడు రకాల దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పిలిచెను.)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



363. 2010 HDR లో మొదటి 5 స్థానాలు పొందినదేశాలు?

జ. 1 నార్వే (0.938)

2 ఆస్ట్రేలియా

3 న్యూజిలాండ్

4 అమెరికా

5 ఐర్లాండ్

364. 2010 HDR లోని మానవాభివృద్ధి సూచీలో HDIలో చివరి 5 స్థానాలు పొందిన దేశాలు?

జ. 165 మోజాంబిక్

166 బురుండి

167 నైగర్

168 డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో

169 జింబాబ్వే(0.140)

365. ఇప్పటివరకుHDIలో 8 సార్లు మొదటి స్థానం పొందినదేశాలు?

జ. కెనడా, నార్వే.

366. 2010 HDRలో HDIర్యాంకులలో మొదటి 12 దేశాల్లో చోటు సంపాదించిన ఆసియా దేశం?

జ. జపాన్ (11వ ర్యాంక్).

367. 2010 HDRలో HDI ర్యాంకులలో భారతదేశం కంటే ముందంజలో ఉన్న భారత ఇరుగుపొరుగు దేశాలు?

జ. చైనా – (89వ ర్యాంక్).

శ్రీలంక – (91వ ర్యాంక్).

మాల్దీవులు – (107వ ర్యాంక్).

368. 2010 HDI ర్యాంకులలో భారతదేశం కంటే వెనుకంజలో ఉన్న భారత ఇరుగుపొరుగు దేశాలు?

జ. పాకిస్తాన్ – 125

బంగ్లాదేశ్ – 129

మయన్మార్ – 132

నేపాల్ – 138

ఆఫ్ఘనిస్థాన్ – 155

369. BRICS దేశాల్లో HDIలో ముందంజలో నున్న దేశం ?

జ. Russia 65వ ర్యాంక్, (Brazil -73, China - 89, South Africa - 110, India -119,).

370. భారతదేశం మానవాభివృద్ధి సూచిలో ఏరకం మానవాభివృద్ధి జాబితాలో కలదు?

జ. మధ్యస్థాయి మానవాభివృద్ధి దేశాలు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



371. 2010 మానవాభివృద్ధి సూచిలో భారత ఆయుఃప్రమాణం?

జ. 64.4 సం. (EYS - 10.3, MYS-4.4, తలసరి GNI (PPP US$) 3,337)

372. ఆర్థికవృద్ధి, మానవాభివృద్ధికి గల సంబంధం ఏ విధంగా ఉంది?

జ. సాదారణంగా ఎక్కువ వృద్ధిగల దేశాలలో ఎక్కువ మానవాభివృద్ధి, తక్కువ వృద్ధిగలదేశాలలో తక్కువ మానవాభివృద్ధి ఉంటుంది. అయితే ఈ సంబంధం ఎపుడూ ఇలానే ఉంటుందని చెప్పలేం. కొన్నిదేశాలలో అధిక ఆర్థికవృద్ధి ఉన్నప్పటికీ, అల్పమానవాభివృద్ధి ఉండవచ్చు. ఉదా : భారత తలసరి GNI కన్నా వియత్నాం తక్కువ తలసరిGNI కల్గి ఉన్నా, HDI లో భారత్‌కన్నా (119), వియత్నాం (113) ముందంజలో ఉంది.

373. మనదేశంలో జాతీయ మానవాభివృద్ధి నివేదిక (NHDR) ను తయారుచేసి ప్రచురించినది?

జ. ప్రణాళికా సంఘం (2001లో).

374. జాతీయ మానవాభివృద్ధి నివేదికలో (NHDR)లో HDIగణనలో తీసుకున్న అంశాలు?

జ. దీర్ఘకాలవంతమైన జీవనం, విద్యాసాదన, ఆర్థికసాదన (UNDP తీసుకున్న అంశాలు వలె).

375. ప్రణాళిక సంఘం రూపొందించిన NHDRలో 15 రాష్ట్రాలలో మొదటిస్థానం పొందిన రాష్ట్రం ?

జ. కేరళ (0.638).

376. ప్రణాళికా సంఘం రూపొందించిన NHDRలో 15 రాష్ట్రాలలో చివరిస్థానం పొందిన రాష్ట్రం?

జ. బీహార్ (0.367).

377. జాతీయ మానవాభివృద్ధి సూచీలో భారత HDI విలువ?

జ. 2001లో 0.472 (1981లో 0.302, 1991లో 0.381).

378. 2001 జాతీయ మానవాభివృద్ధినివేదికలో ఆంధ్రప్రదేశ్ HDIర్యాంక్?

జ. 10వ ర్యాంక్ (0.416) 1981లో 9వస్థానం 0.298.
1991లో 9వస్థానం 0.377.
2001లో 10వస్థానం 0.416.

379. 2001 జాతీయ మానవాభివృద్ధి నివేదిక ప్రకారం APమానవాభివృద్ధి సూచి (ఇండియాతో పోలిస్తే)?

జ. భారత్ కంటె (0.472), ఆంధ్రప్రదేశ్ (0.416) సూచీతక్కువగా ఉంది. (గ్రూప్ – 2, 2008)

380. NHDRలో ఆయుర్ధాయాన్ని ఎప్పటినుంచి గణించడం జరిగింది?

జ. 1 సంవత్సరం వయస్సునుండి ఆయుర్ధాయం తీసుకొనెను. (దీనికి 65%, శిశుమరణ రేటుకు 35% ప్రాధాన్యత ఇచ్చెను).

381. NHDRలో ఆర్థికసాధన అనే అంశాన్ని ఏ విధంగా తీసుకొనెను?

జ. నెలసరి తలసరి వినియోగ వ్యయం ఆధారంగా (కనిష్టం 65 రూ, గరిష్ఠం 325 రూ.).

382. 2001 NHDRలో మానవాభివృద్ధి సూచీ విలువలు కనిష్ఠ, గరిష్ఠవిలువ వీనిమధ్య ఉన్నవి?



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



జ. 0.367 – 0.638 మధ్య గలవు.

383. భారతదేశంలో వివిధ రాష్ట్రాలకు UNFPA (United Nations Fund for Population Activities) వారు తయారు చేసినHDIలో మొదటి, చివరిస్థానాలు పొందిన రాష్ట్రాలు?

జ. మొదటిస్థానం – కేరళ.

చివరి స్థానం – బీహార్.

384. మనదేశంలో వివిధ రాష్ట్రాలకు మహబూబ్ – ఉల్ – హక్ గణించిన HDIలో మొదటి చివరిస్థానాలు పొందిన రాష్ట్రాలు?

జ. కేరళ, మధ్యప్రదేశ్.

385. మహబూబ్ – ఉల్ – హక్ మనదేశంలో వివిధ రాష్ట్రాలకు HDI గణించి దేనిలో ప్రచురించెను?

జ. Human Development in South Asia 1997

386. బిస్వజిత్ గుహ HDI గణనలో UNDP వారు తీసుకొన్న మూడు అంశాలతో పాటు అదనంగా చేర్చిన అంశాలేవి?

జ. జీవన నాణ్యత, పేదరిక నిర్మూలన, పట్టణీకరణ.

387. బిస్వజిత్ గుహ ఎన్ని రకాల మానవాభివృద్ధి సూచీలను రూపొందించెను (1988–94 మధ్య కాలంలో)?

జ. 1) $HDI_1$ = ఆయుర్ధాయం, అక్షరాస్యత, తలసరిరాష్ట్ర ఆదాయం.

2) $HDI_2 = HDI_1$ + జీవననాణ్యత.

3) $HDI_3 = HDI_2$+పేదరిక నిర్మూలన.

4) $HDI_4 = HDI_3$ +పట్టణీకరణ.

388. బిస్వజిత్ గుహ HDIలను ఏ గ్రంథంలో పొందుపరిచెను?

జ. Human development of India - A Study of Inter-state disparity.

389. బిస్వజిత్ గుహ రూపొందించిన $HDI_1$, $HDI_2$లో మొదటి, చివరి స్థానాలు పొందిన రాష్ట్రాలు ?

జ. కేరళ, ఉత్తరప్రదేశ్.

390. గుహ రూపొందించిన $HDI_3$ $HDI_4$లలో మొదటి,చివరి స్థానాలు పొందినరాష్ట్రాలు?

జ. కేరళ, ఒరిస్సా.

391. UNFPA మహబూబ్ – ఉల్ – హక్, బిస్వజిత్ గుహ HDI 1 మరియు 2 లలో మన రాష్ట్రస్థానము?

జ. 9వ ర్యాంక్.

392. గుహ రూపొందించినHDI$_3$ మరియు HDI$_4$లలో మనరాష్ట్రం పొందినర్యాంకులు?

జ. 7వ ర్యాంక్, 6వ ర్యాంక్.

393. ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి సూచీని తయారు చేసినది?

జ. CESS (Centre for Economic and Social Studies).

394. మనదేశంలో ప్రణాళికా సంఘం తయారు చేయకపూర్వమే ఏరాష్ట్రం మొదటగా మానవాభివృద్ధి సూచీని

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



రూపొందించినది?

జ. మధ్యప్రదేశ్.

395. ఆంధ్రప్రదేశ్ Human Development Report లో (AP HDR) HDI గణనలో తీసుకున్న అంశాలు ?

జ. 1) అక్షరాస్యత (వయోజన అక్షరాస్యత + పాఠశాల అక్షరాస్యత).

2) ఆయుర్దాయం, (సంవత్సరం నుండి ఆయుర్దాయం + Infant Survival Rate).

3) తలసరి వినియోగ వ్యయం.

396. రాష్ట్ర మానవాభివృద్ధి సూచీలో మొదటిస్థానాన్ని పొందిన జిల్లా ?

జ. హైదరాబాద్ (0.717).

397. AP HDRలో HDIలో రెండవర్యాంక్‌ను పొందిన జిల్లా

జ. కృష్ణా (0.623).

398. AP HDRలో (2001) చివరిస్థానం పొందిన జిల్లా?

జ. మహబూబ్ నగర్ (0.397).

399. AP HDRలో HDI ర్యాంకలలో 22వస్థానంలో ఉన్న జిల్లా?

జ. విజయనగరం (0.402).

400. 2001 AP HDRలో ఆంధ్రప్రదేశ్ మానవాభివృద్ధి సూచీ విలువ?

జ. 0.537

401. ప్రాంతాల వారీగా పరిశీలించినపుడు రాష్ట్ర సగటు సూచీ కంటే ఎక్కువసూచీ కల్గిన ప్రాంతం?

జ. దక్షిణ కోస్తా ప్రాంతం.

402. 2005 నాటికి ఆంధ్రప్రదేశ్ శిశుమరణ రేటు?

జ. 57 (1991లో 73, 2002లో 62).

403. కేరళతో పోల్చినపుడు రాష్ట్రంలో శిశుమరణరేటు?

జ. చాలా ఎక్కువగా ఉంది. (2005లో కేరళ IMR - 14).

404. 2004-05లో రాష్ట్రంలో బాలకార్మికుల శాతం?

జ. 6.6% (1993-94లో 14.8%).

405. 2009 HDRలో లింగ సంబంధ అభివృద్ధి సూచీ GDIలో భారతర్యాంక్?

జ. 114 (155 దేశాలకు గాను).

406. 2009 HDRలో (Human Poverty Index)మానవ పేదరికసూచీ ($HPI_1$)లో భారత ర్యాంక్?

జ. 88 (135 దేశాలకుగాను).

407. ఆంధ్రప్రదేశ్‌లో GDIలో (లింగ సంబంధ అభివృద్ధి సూచి) మొదటి రెండు స్థానాల్లో ఉన్న జిల్లాలు ?



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



జ. 1st - Hyderabad, 2nd - Ranga Reddy.

408. AP రూపొందించిన HDRలో లింగ సంబంధ అభివృద్ధి సూచీలో చివరిస్థానంలో ఉన్న జిల్లాలు ?

జ. 22 Rank - Vizianagaram, 23 - Mahabubnagar.

409. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలవారీ చూసినప్పుడు మానవ పేదరిక సూచీ (HPI)లో మొదటిస్థానంలో ఉన్న జిల్లా (2001 నాటికి)?

జ. Hyderabad (0.213) (2nd place Ranga Reddy).

410. ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల వారీగా చూసినప్పుడు HPIలో చివరిస్థానంలో ఉన్న జిల్లా?

జ. విజయనగరం (0.597).

411. రాష్ట్రంలో 2001 నాటికి లింగసాధికారత కొలమాని సూచీ (GEMI)లో మొదటిస్థానంలో ఉన్న జిల్లా?

జ. కృష్ణా (0.659) (చివరి స్థానం – మహబూబ్‌నగర్ 0.546).

**రాష్ట్రాదాయం :**

412. జాతీయస్థాయిలో జాతీయాదాయాన్ని కేంద్ర గణాంకసంస్థ గణించగా మన రాష్ట్రంలో రాష్ట్రాదాయాన్ని గణించే సంస్థ ఏది? (గ్రూప్ – 2, 2008)

జ. రాష్ట్ర ఆర్థిక గణాంక సంస్థ (Directorate of Economics and Statistics - DES).

413. ఒక రాష్ట్ర భౌగోళిక సరిహద్దులలో సంవత్సర కాలంలో ఉత్పత్తి చేయబడిన వస్తుసేవల విలువను ఈ విధంగా పిలుస్తారు?

జ. GSDP (Gross State Domestic Product).

414. కలపబడిన స్థూల విలువ (Gross Value Added GVA) అనగా?

జ. ఉత్పత్తి చేసిన అన్ని వస్తుసేవల స్థూల విలువనుంచి ఉపయోగించిన మధ్యంతర స్థూల ఉత్పాదకాల విలువను తీసివేస్తే వచ్చేది GVA.

GVA - Gross value of output - value of intermediate inputs.

415. Gross value Added కి మరోపేరు?

జ. GSDP (Gross state Domestic Product).

416. కలుపబడిన నికర విలువ (Net Value Added) NVA ఏవిధంగా వస్తుంది?

జ. GVA - తరుగుదల / స్థిరమూలధన వినియోగవిలువ.

417. కలప బడిన నికర విలువ (NVA)కు మరొకపేరు?

జ. నికరరాష్ట్ర ఉత్పత్తి (NSDP Net State Domestic Product).

418. రాష్ట్ర తలసరి ఆదాయాన్ని ఎట్లు పొందవచ్చు?

జ. రాష్ట్ర ఆదాయం / రాష్ట్ర జనాభా (లేదా) $NVA_{FC}$/జనాభా.

419. స్థూల రాష్ట్ర ఉత్పత్తిని (GSDP)ఎన్ని విధాలుగా మదింపు చేస్తారు? (గ్రూప్ – 2, 2008)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



జ. మూడు 1) ఉత్పత్తి మదింపు పద్ధతి (Product Method.)

2) ఆదాయ మదింపు పద్ధతి (Income Method.)

3) వ్యయ మదింపు పద్ధతి (Expenditure Method.)

420. APలో రాష్ట్ర ఉత్పత్తి మదింపు సందర్భంగా ఆర్థిక వ్యవస్థను ఎన్ని రంగాలుగా విభజించిరి ?

జ. 9 ప్రధాన రంగాలుగా 17 ఉపరంగాలుగా విభజించిరి.

421. వ్యవసాయం, పశుపోషణ, అడవులు,చేపలు, గనులు తవ్వకం, (మొత్తం ప్రాథమిక రంగం) రిజిష్టర్ మాన్యుఫాక్చరింగ్ రంగంతో కల్పి 6 ఉప రంగాల్లో GSDని గణించేందుకు ఏ పద్ధతిని ఉపయోగిస్తున్నారు?

జ. ఉత్పత్తి మదింపు పద్ధతి.

422. వ్యయ మదింపు పద్ధతిని ఏ రంగంలో GSDPగణనకు ఉపయోగిస్తున్నారు?

జ. నిర్మాణ రంగం.

423. మిగిలిన 10 ఉపరంగాలలో (అన్ రిజిష్టర్డ్ మాన్యుఫాక్చరింగ్, విద్యుత్, గ్యాస్, నీటిసరఫరా, మొత్తం సేవారంగం) ఏ పద్ధతిని ఉపయోగిస్తున్నారు?

జ. ఆదాయ మదింపు పద్ధతి.

424, 2010-11 (A)లో GSDPలో తృతీయ రంగం అందించే వాటా?

జ. సుమారు 53.7%.

425. 2010-11 (A) లో GSDPలో తృతీయ రంగం తరువాత అధికవాటాను అందించే రంగం?

జ. ప్రాథమిక రంగం (24.5%).

426. 2010-11 (A) లో GSDPలో అతి తక్కువ వాటాను అందించే రంగం?

జ. ద్వితీయ రంగం (21.6%).

427. జాతీయాదాయాన్ని రాష్ట్రాదాయాన్ని సరిపోలిస్తే కనపడే అంశం?

జ. జాతీయ, రాష్ట్రస్థాయి రెండింటిలోను అధికవాటాను అందించేది తృతీయరంగమే. అయితే జాతీయస్థాయిలో ప్రాథమిక రంగం చివరిస్థానంలో ఉండగా, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ రంగం చివరిస్థానంలో గలదు.

428. GSDPలో ప్రాథమిక రంగంలో అధిక వాటాను అందించేది?

జ. వ్యవసాయం.

429. ద్వితీయ రంగంలో (GSDPలో) అధికవాటాను అందించే రంగం ?

జ. మాన్యుఫాక్చరింగ్ రంగం.

430. రాష్ట్రంలో నూతన ఆర్థిక సంస్కరణల తరువాత GSDP వృద్ధిరేటు తగ్గినా, తలసరి ఆదాయ వృద్ధిరేటు పెరుగటకు కారణం?

జ. జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉండుట.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



431. 2010-11(A) సంవత్సరంలో ప్రస్తుత ధరలలో GSDPఎంత?

జ. 5,65,000 కోట్లు.

432. 2010-11(A) సంవత్సరంలో స్థిరధరలలో GSDPఎంతగా అంచనావేయబడింది?

జ. 3,71,000 కోట్లు.

433. 2010-11(A) సం.లో స్థిరధరలలో GSDP వృద్ధిరేటు?

జ. 8.89 (అంతకుపూర్వం వరసగా 2సం. 5% వృద్ధిరేటును అధిగమించింది.

434. 2010-11(A) సం॥లో ప్రస్తుత ధరలలో రాష్ట్ర తలసరి ఆదాయం?

జ. 60,000 సుమారు

435. 2010-11(A) సం॥లో స్థిరధరలలో రాష్ట్ర తలసరి ఆదాయం?

జ. 39,200

436. 2010-11(A) సం॥లో రాష్ట్ర తలసరి ఆదాయం వృద్ధిరేటు? (స్థిర ధరలలో)

జ. 7.97 (దీనిముందు రెండు సం॥లో 4% పైగా ఉంది).

437. సం॥ కాలంలో ఒక జిల్లా భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేయబడే వస్తుసేవల ఆర్థిక విలువను ఈ విధంగా పిలుస్తారు?

జ. GDDP (Gross District Domestic Product).

438. 2009-10 సంవత్సరంలో (Q) అత్యధిక GDDPగల జిల్లా ఏది (ప్రస్తుత ధరల్లో)?

జ. హైదరాబాద్ (రెండవది విశాఖపట్నం).

439. 2009-10 సం॥లో (Q) అత్యల్ప GDDPగల జిల్లా ఏది? (ప్రస్తుత ధరల్లో)

జ. విజయనగరం.(రెండవది శ్రీకాకుళం)

440. 2009-10 (Q) సం॥లో స్థిర ధరలలో అత్యధిక, అత్యల్ప GDDPగల జిల్లాలు?

జ. హైదరాబాద్, శ్రీకాకుళం.

441. జిల్లా స్థూల ఉత్పత్తిని, జిల్లా జనాభాచే భాగించగా వచ్చేది?

జ. జిల్లా తలసరి ఆదాయం. (తలసరి GDDP)

442. ప్రస్తుత ధరలలో 2009-10 (Q)లో అత్యధిక తలసరి ఆదాయం కల్గిన జిల్లా?

జ. హైదరాబాద్ (రూ॥ 86,000/-)

443. ప్రస్తుత ధరలలో 2009-10(Q)లో అత్యల్ప తలసరి ఆదాయం కల్గిన జిల్లా?

జ. శ్రీకాకుళం (రూ॥ 33,700/-)

444. స్థిరధరలలో 2009-10 (Q)లో అత్యధిక తలసరి ఆదాయం కల్గిన జిల్లా ?

జ. హైదరాబాద్ (రూ॥ 64,600/-)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



445. స్థిరధరలలో 2009-10 (Q)లో అత్యల్ప తలసరి ఆదాయంకల్గిన జిల్లా ?

జ. శ్రీకాకుళం (రూ॥ 23,000/-.)

446. 2009-10 సం॥లో అత్యధిక రాష్ట్ర ఆదాయం (ప్రస్తుత ధరలలో) గల రాష్ట్రం?

జ. మహారాష్ట్ర (రెండవస్థానం ఉత్తరప్రదేశ్, మూడవస్థానం ఆంధ్రప్రదేశ్).

447. 2007-08 సం॥నికి అత్యల్ప రాష్ట్ర ఆదాయం (ప్రస్తుత ధరలలో) గల రాష్ట్రం?

జ. సిక్కిం (సమాచారం లభ్యమైన రాష్ట్రాలలో).

448. 2007-08 సం॥నికి అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రం (ప్రస్తుత ధరల్లో)?

జ. గోవా (రూ॥ 96,000).

449. పెద్ద రాష్ట్రాలలో 2009-10 సం॥నికి అత్యధిక తలసరి ఆదాయం కల్గిన రాష్ట్రం?

జ. హర్యానా (రూ॥ 77,800/-).

450. 2009-10 సంవత్సరానికి అతి తక్కువ తలసరి ఆదాయం గల రాష్ట్రం (ప్రస్తుత ధరల్లో)?

జ. బీహార్ (రూ॥ 14,600/-).

451. ఇండియాలో అతి ఎక్కువ తలసరి ఆదాయం పొందే కేంద్రపాలితప్రాంతం (2009-10 ప్రస్తుత ధరల్లో)?

జ. చండీగర్ (రూ॥ 1,28,700/-).

452. 2008-09(P) సం॥లో రాష్ట్రంలో GSDPలో స్థూల స్థిరమూలధన కల్పనశాతం?

జ. 29% (ఇదే సం.లో దేశంలో 35% గా ఉంది).

453. భారతదేశంలో వలే మనరాష్ట్రంలో ఏ దశకం నుంచి అధిక వృద్ధి రేటు నమోదు చేసుకోవడం ప్రారంభించినది?

జ. 1980 దశకం నుంచి.

454. 9వ ప్రణాళికలో GSDPవృద్ధిరేటు ఎంత నమోదైంది?

జ. 5.59%.

455. 10వ ప్రణాళికలో GSDP వృద్ధిరేటు ఎంత సాధించడమైంది?

జ. 8.33% (జాతీయస్థాయి వృద్ధి 7.8%కంటె ఎక్కువ).

456. 2010-11 (A)లో రాష్ట్ర వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగ, GSDP వృద్ధిరేట్లు వరసగా?

జ. వ్యవసాయం 8.39%, పరిశ్రమలు 7.79%, సేవలు 9.61% GSDP వృద్ధి 8.89%.

457. రాష్ట్రంలో రాష్ట్ర ఉత్పత్తికి సంబంధించిన గణాంకాలు ఏవిధానాలలో సేకరిస్తున్నారు?

జ. ఆవిర్భవించే ఆదాయం (Income Originating) పద్ధతిలో.

458. ఆవిర్భవించే ఆదాయం (Income Originating) విధానం అనగా?

జ. రాష్ట్ర భౌగోళిక ఎల్లలలో సృష్టించబడే ఆదాయంమాత్రమే లెక్కించబడును. రాష్ట్ర ప్రజలు ఇతర రాష్ట్రాలలో సంపాదించే



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



ఆదాయం దీనిలో లెక్కించరు. ఆచరణలో ఈ విధానంలోనే రాష్ట్ర ఉత్పత్తి లెక్కించబడుతుంది.

459. రాష్ట్ర ప్రజల జీవనప్రమాణాన్ని అంచనా వేసేందుకు గణించాల్సినది?

జ. రాష్ట్రతలసరి ఆదాయం.

460. ప్రస్తుతం రాష్ట్రంలో రాష్ట్ర ఆదాయాన్ని గణించేందుకు ఏ సంవత్సరాన్నీ ఆదార సంవత్సరంగా తీసుకుంటున్నారు?

జ. 2004-2005. (గ్రూప్ - 2, 2008)

461. ఆధార సంవత్సరాన్ని మార్చుటకుగల కారణాలేవి?

జ. ఎ) ఆర్థికవ్యవస్థ నిర్మాణంలో వచ్చే మార్పులు తెల్సుకొనేందుకు.

బి) అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చాలిసి ఉంది.

సి) అధ్యయన పద్ధతులను మెరుగుపరచుటకు.

డి) ఆర్థికవ్యవస్థలో వాస్తవ వృద్ధిని తెలుసుకొనుటకు.

462. 2001 నాటికి రాష్ట్రంలో మొత్తం వ్యవసాయంపై ఆధారపడేవారి శాతం?

జ. 62% (దీనిలో వ్యవసాయదారులు 22.70% కాగా వ్యవసాయ శ్రామికులు 39.60% కలరు).

463. రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడే వారి ధోరణులు ఎట్లా ఉన్నవి?

జ. వ్యవసాయదారుల శాతం తగ్గుతూ రాగా, వ్యవసాయ శ్రామికుల శాతం పెరుగుతూ వస్తుంది. మొత్తం మీద వ్యవసాయంపై ఆధారపడేవారి శాతం తగ్గుతూ వస్తుంది.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. జాతీయాదాయమనేది
   1) నిల్వ 2) ప్రవాహం 3) నిల్వ మరియు ప్రవాహం 4) ఏదీకాదు
2. సంపద అనేది
   1) నిల్వ 2) ప్రవాహం 3) నిల్వ మరియు ప్రవాహం 4) ఏదీకాదు
3. ఒక దేశంలో ఒక సంవత్సరకాలంలో శ్రమ, మూలదనం ఉపయోగించి, సహజవనరుల సహాయంతో ఉత్పత్తిచేసే వస్తుసేవల నికర విలువే జాతీయాదాయమని నిర్వచించినది
   1) పిగూ 2) మార్షల్ 3) సైమన్ కుజ్‌నెట్స్ 4) జాతీయాదాయ కమిటీ
4. ఒక నిర్ణీత కాలంలో ఒక వస్తువును రెండుసార్లు విలువకట్టకుండా జాగ్రత్తపడుతూ తయారైన అన్ని వస్తువుల విలువను అంచనావేస్తే అదే జాతీయాదాయమని నిర్వచించినది.
   1) పిగూ 2) మార్షల్ 3) సైమన్ కుజ్‌నెట్స్ 4) జాతీయాదాయ కమిటీ
5. "దేశంలో ఉత్పాదక వనరుల ద్వారా జనితమై, ఏటా తుది వినియోగదారులను చేరే వస్తుసేవల మొత్తం నికర విలువను లేదా మూలధనరాశికి జతచేయబడే నికర విలువను జాతీయాదాయం" అని నిర్వచించినది.
   1) పిగూ 2) మార్షల్ 3) సైమన్ కుజ్‌నెట్స్ 4) జాతీయాదాయ కమిటీ
6. స్థూల ఉత్పత్తికి, నికర ఉత్పత్తికి తేడా
   1) తరుగుదల 2) నికర ఎగుమతులు 3) నికర పరోక్షపన్నులు 4) నికర విదేశీకారకాదాయం
7. స్థిర మూలధన వినియోగాన్ని ఏవిధంగా పిలుస్తారు
   1) తరుగుదల 2) నికర ఎగుమతులు 3) నికర పరోక్షపన్నులు 4) నికర విదేశీకారకాదాయం
8. తరుగుదల దీనిలో కలిసి ఉంటుంది
   1) స్థూల ఉత్పత్తి 2) నికర ఉత్పత్తి 3) 1 మరియు 2 4) ఏదీకాదు
9. ఒకదేశ భౌగోళిక సరిహద్దులలో జరిగే ఉత్పత్తి
   1) దేశీయోత్పత్తి 2) జాతీయోత్పత్తి 3) నికరజాతీయోత్పత్తి 4) ఏదీకాదు
10. సంవత్సరకాలంలో ఒకదేశ పౌరులచే చేయబడే ఉత్పత్తి (దేశంలోపలగాని, దేశం వెలుపలగాని ఉత్పత్తి కాబడవచ్చు)
    1) దేశీయోత్పత్తి 2) జాతీయోత్పత్తి 3) నికరజాతీయోత్పత్తి 4) ఏదీకాదు
11. విదేశాలనుంచి వచ్చే కారకాదాయం నుంచి విదేశాలకు చెల్లించే కారకాదాయాన్ని మినహాయించగా వచ్చేది
    1) తరుగుదల 2) నికర ఎగుమతులు 3) నికర పరోక్షపన్నులు 4) నికర విదేశీకారకాదాయం
12. దేశీయోత్పత్తి, జాతీయోత్పత్తుల మధ్య తేడా
    1) తరుగుదల 2) నికర ఎగుమతులు 3) నికర పరోక్షపన్నులు 4) నికర విదేశీకారకాదాయం
13. విదేశీ నికర కారకాదాయం ధనాత్మకమైతే
    1) దేశీయోత్పత్తి కంటే జాతీయోత్పత్తి ఎక్కువ 2) జాతీయోత్పత్తి కంటే దేశీయోత్పత్తి ఎక్కువ
    3) దేశీయోత్పత్తి, జాతీయోత్పత్తికి సమానం 4) ఏదీకాదు
14. విదేశీ నికరకారకాదాయం ఋణాత్మకమైతే
    1) దేశీయోత్పత్తి కంటే జాతీయోత్పత్తి ఎక్కువ 2) జాతీయోత్పత్తి కంటే దేశీయోత్పత్తి ఎక్కువ
    3) దేశీయోత్పత్తి, జాతీయోత్పత్తికి సమానం 4) ఏదీకాదు

1.2 2.1 3.2 4.4 5.3 6.1 7.1 8.1 9.1 10.2 11.4 12.4 13.1 14.2



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



15. విదేశీ నికరకారకాదాయం శూన్యమయితే
   1) దేశీయోత్పత్తి కంటే జాతీయోత్పత్తి ఎక్కువ
   2) జాతీయోత్పత్తి కంటే దేశీయోత్పత్తి ఎక్కువ
   3) దేశీయోత్పత్తి, జాతీయోత్పత్తికి సమానం
   4) ఏదీకాదు
16. దేశీయోత్పత్తి + విదేశీ నికర కారకాదాయం (NFIA) =
   1) జాతీయోత్పత్తి 2) దేశీయోత్పత్తి 3) తరుగుదల 4) తలసరి ఆదాయం
17. జాతీయోత్పత్తి – విదేశీ నికరకారకాదాయం (NFIA) =
   1) జాతీయోత్పత్తి 2) దేశీయోత్పత్తి 3) తరుగుదల 4) తలసరి ఆదాయం
18. సంవత్సరకాలంలో జరిగే ఉత్పత్తిని మార్కెట్ ధరలచే హెచ్చిస్తే వచ్చే ఆదాయం
   1) మార్కెట్ ధరలలో ఆదాయం
   2) ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం
   3) తలసరి ఆదాయం
   4) వ్యష్టి ఆదాయం
19. ఉత్పత్తి కారకాలైన భూమికి బాటకం, శ్రమకు వేతనం, మూలధనానికి వడ్డీ, వ్యవస్థాపకునికి లాభం, లను కలపగా వచ్చే ఆదాయం
   1) మార్కెట్ ధరలలో ఆదాయం
   2) ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం
   3) తలసరి ఆదాయం
   4) వ్యష్టి ఆదాయం
20. మార్కెట్ ధరలలో ఆదాయానికి, ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయానికి తేడా
   1) తరుగుదల 2) నికర పరోక్షపన్నులు 3) నికర ఎగుమతులు 4) నికర విదేశీ ఆదాయం
21. నికర పరోక్షపన్నులనగా
   1) పరోక్షపన్నులు + సబ్సిడీలు
   2) పరోక్షపన్నులు – సబ్సిడీలు
   3) పరోక్షపన్ను రాబడి – పరోక్షపన్ను వసూలుకు అయ్యే వ్యయం
   4) ఏదీకాదు
22. మార్కెట్ ధరలలో ఆదాయం నుంచి నికర పరోక్షపన్నులు మినహాయిస్తే వచ్చేది
   1) తలసరి ఆదాయం
   2) వ్యష్టి ఆదాయం
   3) ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం
   4) GDP
23. ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయానికి నికరపరోక్ష పన్నులు చేరిస్తే వచ్చేది
   1) తలసరి ఆదాయం
   2) వ్యష్టి ఆదాయం
   3) మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం
   4) GDP
24. ఆదాయాన్ని ప్రస్తుత సంవత్సర ధరలలో గణిస్తే వచ్చేది
   1) వాస్తవాదాయం 2) నామమాత్రపు ఆదాయం 3) తలసరి ఆదాయం 4) వ్యష్టి ఆదాయం
25. జాతీయాదాయంను స్థిర సంవత్సర ధరలలో లెక్కిస్తే వచ్చేది
   1) వాస్తవాదాయం 2) నామమాత్రపు ఆదాయం 3) తలసరి ఆదాయం 4) వ్యష్టి ఆదాయం
26. భారతదేశంలో మొదట ఏ సంవత్సరాన్ని ఆధారసంవత్సరంగా తీసుకొనెను
   1) 1993-94 2) 1980-81 3) 1970-71 4) 1948-49
27. ప్రస్తుతం జాతీయాదాయాన్ని గణించేందుకు ఏ సంవత్సరాన్ని ఆధారసంవత్సరంగా తీసుకుంటున్నారు
   1) 1993-94 2) 2004-05 3) 1999-2000 4) 2008-09

15.3 16.1 17.2 18.1 19.2 20.2 21.2 22.3 23.3 24.2 25.1 26.4 27.2



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



28. వాస్తవాదాయాన్ని పొందేందుకు ఉపయోగించే సూత్రం

1) $\frac{\text{నామమాత్రపు ఆదాయం}}{\text{ధరలసూచి}}$ x 100 2) $\frac{\text{ధరలసూచి}}{\text{నామమాత్రపు ఆదాయం}}$ x 100

3) $\frac{\text{వాస్తవిక ఆదాయం}}{\text{ధరలసూచి}}$ x 100 4) $\frac{\text{ధరలసూచి}}{\text{వాస్తవిక ఆదాయం}}$ x 100

29. సంవత్సరకాలంలో ఒకదేశ భౌగోళిక సరిహద్దులలో జరిగే అంతిమ వస్తు, సేవల ఉత్పత్తిని ఈవిధంగా పిలుస్తారు.

1) $GDP_{MP}$ 2) $GDP_{FC}$ 3) $GNP_{MP}$ 4) $GNP_{FC}$

30. మార్కెట్ ధరలలో స్థూల దేశీయోత్పత్తి లక్షణం

1) ఇది ప్రవాహభావన 2) దీనిలో తరుగుదల కలిసి ఉంటుంది

3) ఈ ఉత్పత్తి దేశీయులచే, విదేశీయులచేగాని చేయబడి ఉండవచ్చు 4) పైవన్నీ

31. సంవత్సరకాలంలో ఆదేశ పౌరులచే (దేశం లోపలగాని, వెలుపలగాని) ఉత్పత్తిచేయబడిన అంతిమ వస్తుసేవలను వాటి మార్కెట్ ధరలచే హెచ్చిస్తే వచ్చేది

1) $GDP_{MP}$ 2) $GDP_{FC}$ 3) $GNP_{MP}$ 4) $GNP_{FC}$

32. మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తికి చెందినది

1) దీనిలో తరుగుదల కలిసి ఉంటుంది 2) దీనిలో నికర విదేశీ కారకాదాయం చేరిఉండును (NFIA)

3) ఈ ఉత్పత్తి దేశంలోపలగాని, దేశం వెలుపలగాని చేయబడి ఉండవచ్చు 4) పైవన్నీ

33. $GDP_{MP}$ + NFIA

1) $GDP_{FC}$ 2) $GNP_{FC}$ 3) $GNP_{MP}$ 4) ఏదీకాదు

34. $GNP_{MP}$ - NFIA

1) $GDP_{FC}$ 2) $GNP_{FC}$ 3) $GNP_{MP}$ 4) $GDP_{MP}$

35. GDP, GNP లలో ఏది ఎక్కువగా ఉంటుంది

1) ధరలపై ఆధారపడును 2) NFIA పై ఆధారపడును

3) నికర ఎగుమతులపై ఆధారపడును 4) నికర పరోక్ష పన్నులపై ఆధారపడును

36. GNP > GDP (Group-II 2008)

1) NFIA ధనాత్మకమైతే 2) NFIA ఋణాత్మకమైతే 3) NFIA శూన్యమైతే 4) ఏదీకాదు

37. GDP > GNP

1) NFIA ధనాత్మకమైతే 2) NFIA ఋణాత్మకమైతే 3) NFIA శూన్యమైతే 4) ఏదీకాదు

38. GNP = GDP

1) NFIA ధనాత్మకమైతే 2) NFIA ఋణాత్మకమైతే 3) NFIA శూన్యమైతే 4) ఏదీకాదు

39. GNP

1) GDP కంటే విశాలమైనది 2) GDP + NFIA

3) ఇది ప్రదేశం కంటే పౌరులకు ప్రాధాన్యత ఇచ్చును 4) పైవన్నియు

40. GDP

1) GNP కంటే సంకుచితమైన భావన 2) పౌరులకంటే ప్రదేశానికి ప్రాధాన్యతనిచ్చును

3) GNP - NFIA 4) పైవన్నియు

28.1 29.1 30.4 31.3 32.4 33.3 34.4 35.2 36.1 37.2 38.3 39.4 40.4



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in

## ECONOMY

41. GNP, GDP కి తేడా
1) తరుగుదల
2) NFIA (నికర విదేశీకారకాదాయం)
3) నికర ఎగుమతులు
4) నికర పరోక్ష పన్నులు

42. $GDP_{MP}$ నుంచి తరుగుదలను మినహాయిస్తే
1) $NDP_{FC}$ 2) $NDP_{MP}$ 3) $NNP_{MP}$ 4) $NNP_{FC}$

43. $NDP_{MP}$ + తరుగుదల
1) $NDP_{FC}$ 2) $GDP_{MP}$ 3) $GDP_{FC}$ 4) $NNP_{MP}$

44. $GDP_{MP}$ కి $NDP_{MP}$ కి తేడా
1) తరుగుదల
2) NFIA (విదేశీ నికరకారకాదాయం)
3) నికర ఎగుమతులు
4) నికర పరోక్ష పన్నులు

45. $GNP_{MP}$ నుంచి తరుగుదలను మినహాయిస్తే
1) $NDP_{MP}$ 2) $NDP_{FC}$ 3) $GNP_{FC}$ 4) $NNP_{MP}$

46. $NNP_{MP}$ + తరుగుదల
1) $GNP_{MP}$ 2) $GNP_{FC}$ 3) $NDP_{MP}$ 4) $NDP_{FC}$

47. $GNP_{MP}$ కి $NNP_{MP}$ కి తేడా
1) నికర ఎగుమతులు
2) నికర పరోక్ష పన్నులు
3) NFIA (నికర విదేశీకారకాదాయం)
4) తరుగుదల

48. $NNP_{MP}$ ని ఈవిధంగా పొందవచ్చు
1) $GNP_{MP}$ - తరుగుదల
2) $NDP_{MP}$ + NFIA
3) $GDP_{MP}$ + NFIA – తరుగుదల
4) పైవన్నియు

49. $GNP_{MP}$ ని ఈవిధంగా పొందవచ్చు
1) $GDP_{MP}$ + NFIA
2) $NNP_{MP}$ + తరుగుదల
3) $NDP_{MP}$ + తరుగుదల + NFIA
4) పైవన్నీ

50. $GNP_{MP}$ కి $GNP_{FC}$ కి తేడా
1) తరుగుదల 2) నికర ఎగుమతులు 3) నికర పరోక్ష పన్నులు 4) నికర విదేశీకారకాదాయం

51. $GDP_{MP}$ కి $GDP_{FC}$ తేడా
1) తరుగుదల 2) నికర పరోక్షపన్నులు 3) నికర విదేశీకారకాదాయం 4) నికర ఎగుమతులు

52. $NNP_{MP}$ కి $NNP_{FC}$ కి తేడా
1) నికర ఎగుమతులు 2) తరుగుదల 3) నికర విదేశీకారకాదాయం 4) నికర పరోక్షపన్నులు

53. $NDP_{MP}$ కి $NDP_{FC}$ కి తేడా
1) నికర పరోక్షపన్నులు 2) నికర విదేశీకారకాదాయం 3) తరుగుదల 4) నికర ఎగుమతులు

54. నికర పరోక్ష పన్నులనగా
1) పరోక్షపన్నులు – సబ్సిడీలు
2) పరోక్షపన్నులు + సబ్సిడీలు
3) నికర ఎగుమతులు – సబ్సిడీలు
4) నికర ఎగుమతులు + సబ్సిడీలు

41.2 42.2 43.2 44.1 45.4 46.1 47.4 48.4 49.4 50.3 51.2 52.4 53.1
54.1



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



55. $GDP_{FC}$ =
1) $GDP_{MP}$ – పరోక్షపన్నులు + సబ్సిడీలు 2) $GDP_{MP}$ + పరోక్షపన్నులు – సబ్సిడీలు
3) $GDP_{MP}$ – ఎగుమతులు + దిగుమతులు 4) $GDP_{MP}$ + ఎగుమతులు – దిగుమతులు

56. $GDP_{MP}$ =
1) $GDP_{FC}$ – పరోక్షపన్నులు + సబ్సిడీలు 2) $GDP_{FC}$ + పరోక్షపన్నులు – సబ్సిడీలు
3) $GDP_{FC}$ – ఎగుమతులు + దిగుమతులు 4) $GDP_{FC}$ + ఎగుమతులు – దిగుమతులు

57. $NNP_{FC}$ =
1) $NNP_{MP}$ – పరోక్షపన్నులు + సబ్సిడీలు 2) $NNP_{MP}$ + పరోక్షపన్నులు – సబ్సిడీలు
3) $NNP_{MP}$ – ఎగుమతులు + దిగుమతులు 4) $NNP_{MP}$ + ఎగుమతులు – దిగుమతులు

58. $NNP_{MP}$ =
1) $NNP_{FC}$ – పరోక్షపన్నులు + సబ్సిడీలు 2) $NNP_{FC}$ + పరోక్షపన్నులు – సబ్సిడీలు
3) $NNP_{FC}$ – ఎగుమతులు + దిగుమతులు 4) $NNP_{FC}$ + ఎగుమతులు – దిగుమతులు

59. సాధారణంగా జాతీయాదాయం అనగా
1) $NNP_{MP}$ 2) $NNP_{FC}$ 3) $GNP_{MP}$ 4) $GNP_{FC}$

60. జాతీయాదాయమనగా
1) మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం – పరోక్షపన్నులు + సబ్సిడీలు
2) మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం + పరోక్షపన్నులు – సబ్సిడీలు
3) ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం – పరోక్ష పన్నులు + సబ్సిడీలు
4) ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయం + పరోక్ష పన్నులు – సబ్సిడీలు

61. జాతీయాదాయం నుంచి కార్పోరేట్ పన్నులు, పంచిపెట్టబడని లాభాలు, సాంఘీకభద్రతా విరాళాలు, మినహాయించి బదిలీచెల్లింపులను చేరిస్తే వచ్చేది
1) GNP 2) GDP 3) వ్యష్టి ఆదాయం 4) వ్యయార్హ ఆదాయం

62. ఎటువంటి ఉత్పాదక కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఏకపక్షంగా పొందే ప్రతిఫలాలను ఏమంటారు
1) పంచిపెట్టబడని లాభాలు 2) బదిలీ చెల్లింపులు
3) కార్పోరేట్‌పన్నులు 4) వేతనాలు

63. బదిలీ చెల్లింపులలో లేనిది
1) నిరుద్యోగభృతి 2) విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు 3) వృద్ధాప్య పింఛన్‌లు 4) బోనస్

64. క్రింది వానిలో బదిలీచెల్లింపు ఏది ?
1) రిటైరైన వ్యక్తులకిచ్చే పింఛన్‌లు 2) శరణార్థులకు చేసే సహాయం
3) వరదల సమయంలో అందించే సహాయం 4) పైవన్నియు

65. జాతీయాదాయ గణనలో మినహాయించబడేది
1) కార్మికులకిచ్చే బోనస్ 2) గృహిణిసేవలు 3) విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు 4) 2 మరియు 3

66. వ్యయార్హ ఆదాయం అనగా
1) వ్యష్టి ఆదాయం – పరోక్షపన్నులు 2) వ్యష్టి ఆదాయం – ప్రత్యక్షపన్నులు
3) వ్యష్టి ఆదాయం – కార్పోరేట్ పన్నులు 4) వ్యష్టి ఆదాయం – అన్ని రకాల పన్నులు

55.1 56.2 57.1 58.2 59.2 60.1 61.3 62.2 63.4 64.4 65.4 66.2



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



67. దేశ జాతీయాదాయాన్ని జనాభాచే భాగిస్తే వచ్చేది

1) వృష్టి ఆదాయం 2) వ్యయార్హ ఆదాయం 3) తలసరి ఆదాయం 4) NNP

68. తలసరి ఆదాయం పెరగాలంటే

1) జాతీయాదాయం పెరగాలి 2) జనాభా తగ్గాలి 3) 1 మరియు 2 4) ఏదీకాదు

69. వాస్తవిక తలసరి ఆదాయం పొందేందుకు

1) $\frac{\text{వాస్తవ జాతీయాదాయం}}{\text{జనాభా}}$ 2) స్థిర ధరలలో తలసరి ఆదాయం

3) $\frac{\text{నామమాత్రపు తలసరి ఆదాయం}}{\text{ధరల సూచి}} \times 100$ 4) పైవన్నియు

70. తలసరి ఆదాయ వృద్ధిరేటును పొందేందుకు

1) జాతీయాదాయ వృద్ధిరేటు + జనాభా వృద్ధిరేటు 2) జాతీయాదాయ వృద్ధిరేటు - జనాభా వృద్ధిరేటు

3) $\frac{\text{జాతీయాదాయ వృద్ధిరేటు}}{\text{జనాభా}}$ 4) జాతీయాదాయ వృద్ధిరేటు x జనాభా వృద్ధిరేటు

71. ఒకదేశ జాతీయాదాయ వృద్ధిరేటు 7.8, జనాభా వృద్ధిరేటు 1.5 కాగా తలసరి ఆదాయ వృద్ధిరేటు

1) 5.2 2) 6.3 3) 9.3 4) ఏదీకాదు

72. జాతీయాదాయాన్ని మదించేందుకు ఉపయోగించే పద్ధతి

1) ఆదాయమదింపు పద్ధతి 2) ఉత్పత్తి మదింపు పద్ధతి 3) వ్యయమదింపు పద్ధతి 4) పైవన్నీ

73. ఉత్పత్తి మదింపు పద్ధతిని ఈవిధంగా పిలుస్తారు

1) value added method 2) industrial origin method

3) net output method 4) పైవన్నీ

74. సైమన్ కుజ్‌నెట్స్ ఉత్పత్తి మదింపు పద్ధతిని ఈవిధంగా పిలెచెను

1) ఉత్పత్తి పద్ధతి 2) ఉత్పత్తి సేవా పద్ధతి 3) వాల్యూయేడెడ్ పద్ధతి 4) పైమూడు

75. ఒక రంగంలో జరిగిన ఉత్పత్తి మరొకరంగంలో ఉత్పత్తికారకంగా వినియోగించబడినప్పుడు gross value added కనుగొనేందుకు

1) gross value added = gross value output + value of intermediatary inputs

2) gross value added = gross value output - value of intermediatary inputs

3) gross value added = gross value output - all inputs 4) ఏదీకాదు

76. Gross value added కి Net value added కి తేడా

1) తరుగుదల 2) స్థిర మూలధన వినియోగం 3) 1 మరియు 2 4) ఏదీకాదు

77. ఉత్పత్తి మదింపు పద్ధతిలో ఒకే వస్తువును రెండుసార్లు విలువకట్టకుండా ఉండేందుకు

1) అంతిమ వినియోగ వస్తువులనే లెక్కించాలి 2) వాల్యూయేడెడ్ పద్ధతిని అవలంబించాలి

3) స్థిర ధరలలోనే లెక్కించాలి 4) 1 మరియు 2

67.3 68.3 69.4 70.2 71.2 72.4 73.4 74.2 75.2 76.3 77.4



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



78. ఉత్పత్తి మదింపు పద్ధతిలో ధరల పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు తీసుకోవలసిన జాగ్రత్త
1) స్థిర ధరలలో ఉత్పత్తిని గణించుట 2) ప్రస్తుత ధరలలో గణించినప్పటికీ ధరలసూచీతో సర్దుబాటు చేయుట
3) అంతిమ వస్తువులను లెక్కలోనికి తీసుకొనుట 4) 1 మరియు 2

79. ఉత్పత్తి మదింపు పద్ధతిలో జాతీయాదాయాన్ని గణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త
1) మధ్యంతర వస్తువులను చేర్చరాదు 2) స్వయం వినియోగాన్ని చేర్చాలి
3) పాత వస్తువుల ఉత్పత్తిని లెక్కించరాదు 4) పైవన్నియు

80. ఆదాయ మదింపు పద్ధతిని ఈవిధంగా పిలుస్తారు.
1) factor share method 2) distributed share method
3) consumption and investment method 4) 1 మరియు 2

81. బాటకం, వేతనాలు, వడ్డీ, లాభం మరియు మిశ్రమ ఆదాయాలు చేర్చుటద్వారా ఏ పద్ధతిలో జాతీయాదాయాన్ని పొందవచ్చు
1) ఆదాయ మదింపు పద్ధతి 2) వ్యయ మదింపు పద్ధతి 3) ఉత్పత్తి మదింపు పద్ధతి 4) వాల్యూయేడెడ్ పద్ధతి

82. మిశ్రమ ఆదాయమనగా
1) దేశ, విదేశాలనుంచి వచ్చే ఆదాయం
2) సొంత ఆస్తులు, సొంత మూలధనంపై వచ్చే ప్రతిఫలం, తానే శ్రామికునిగా పనిచేస్తే వచ్చే వేతనం
3) శ్రామికుని వేతనాలు, ఉద్యోగస్తుని జీతాలు 4) ఏదీకాదు

83. క్రిందివానిలో శ్రామికుని ఆదాయంలో భాగం
1) బోనస్, సాంఘీక భద్రతా చెల్లింపుతో కూడిన వేతనాలు, జీతాలు
2) యజమాని ఉద్యోగస్తునికిచ్చే సాంఘీక భద్రతా చెల్లింపు
3) సంస్థ ఉద్యోగస్తునికందించే ఉచిత విద్య, వైద్యం, వస్త్రాలు, ఇతర సదుపాయాలు 4) పైవన్నియు

84. మూలధన ఆదాయంలో భాగము
1) డివిడెండ్లు 2) పన్ను విధించకపూర్వం పంచిపెట్టబడని లాభాలు
3) పొదుపు డిపాజిట్లు, బాండ్లు పై వడ్డీ, వాణిజ్య బ్యాంకుల నికరవడ్డీ 4) పైవన్నియు

85. ఆదాయ మదింపు పద్ధతిలో మినహాయించే అంశం
1) బదిలీ చెల్లింపుల ద్వారా వచ్చే ఆదాయం 2) గాలివాటు లాభాలు
3) చట్టవ్యతిరేక ద్రవ్యం 4) పైవన్నియు

86. ఆదాయమదింపు పద్ధతి గణనలో చేర్చవలసిన అంశం
1) లాటరీలవల్ల వచ్చిన మొత్తం 2) స్మగ్లింగ్ ఆదాయం
3) సొంతంగా ఉంటున్న బిల్డింగ్‌పై చెల్లించవలసిన బాటకం 4) నిరుద్యోగభృతి

87. వ్యయ మదింపు పద్ధతికి మరొక పేరు
1) Income disposable method 2) Consumption and Investment method
3) Final product method 4) పైవన్నీ

88. వ్యయ మదింపు పద్ధతిలో GDP లో భాగం
1) $C + I + G$ 2) $C + I + G + (X - M)$
3) $C + I + G + (X - M) + NFIA$ 4) అన్నియు

78.4 79.4 80.4 81.1 82.2 83.4 84.3 85.4 86.3 87.4 88.2



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



89. నికర ఎగుమతులు అనగా

1) ఎగుమతులు + దిగుమతులు
2) ఎగుమతులు – దిగుమతులు
3) ఎగుమతి ఆదాయం నుండి దిగుమతి వ్యయం మినహాయిస్తే వచ్చేది
4) ఎగుమతులు – పన్నులు

90. వ్యయ మదింపు పద్ధతిలో GNP లో భాగాలు

1) C + I + G
2) C + I + G + (X - M)
3) C + I + G + (X - M) + NFIA
4) C + I + G + (X - M) - NFIA

91. ఆర్థిక వ్యవస్థలో జరిగే మొత్తం దేశీయ వ్యయం

1) వినియోగ వ్యయం (C), ప్రైవేట్ వ్యయం (I), ప్రభుత్వ వ్యయం (G)
2) వినియోగ వ్యయం (C), ప్రైవేట్ వ్యయం (I), ప్రభుత్వ వ్యయం (G), నికర విదేశీ వ్యయం (X - M)
3) వినియోగ వ్యయం (C), ప్రైవేట్ వ్యయం (I), ప్రభుత్వ వ్యయం (G), విదేశీ వ్యయం (X - M), విదేశీ నికర కారక వ్యయం
4) పైవన్నీ

92. వ్యయ మదింపు పద్ధతిలో ఆదాయాన్ని గణించేటప్పుడు తీసుకోని అంశం

1) షేర్లు, బాండ్లపై చేసే వ్యయం
2) సెకెండ్ హ్యాండ్ గూడ్స్‌పై చేసే వ్యయం
3) బదిలీ చెల్లింపులపై చేసే వ్యయం
4) పైవన్నియు

93. జాతీయాదాయ గణనలో మినహాయించవలసినది

1) లాటరీల ద్వారా వచ్చే ఆదాయం
2) పాత యంత్రం అమ్మితే వచ్చే ఆదాయం
3) షేర్ అమ్మకం వలన వచ్చిన ఆదాయం
4) పైవన్నియు

94. జాతీయాదాయ గణనలో క్రింది వానిలో తీసుకోవలసిన అంశం ఏది ?

1) షేర్లు అమ్మేటప్పుడు ఏజెంట్ తీసుకునే కమీషన్
2) పాత కారు అమ్మేటప్పుడు ఏజెంట్ కమీషన్
3) సుప్రీంకోర్టు జడ్జీకిచ్చే జీతం
4) పైవన్నియు

95. భారతదేశంలో ఏ పద్ధతిలో జాతీయాదాయాన్ని గణిస్తున్నారు (Group-II 2008)

1) ఆదాయ మదింపు పద్ధతి
2) వ్యయ మదింపు పద్ధతి
3) ఉత్పత్తి మదింపు పద్ధతి
4) పైవన్నియు

96. కేంద్ర గణాంక సంస్థ (CSO) ఆర్థిక వ్యవస్థను ఎన్ని ప్రధాన రంగాలుగా విభజించింది

1) 2
2) 3
3) 4
4) 5

97. "కేంద్ర గణాంక సంస్థ" (CSO) ఆర్థిక వ్యవస్థను 3 ప్రధాన రంగాలుగా విభజించినది. అవి

1) వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలు
2) ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలు
3) కుటుంబ, సంస్థల, ప్రభుత్వ రంగాలు
4) దేశీయ, విదేశీ, పొదుపు రంగాలు

98. ప్రాథమిక రంగంలో భాగమైన అంశం

1) వ్యవసాయం
2) అటవీసంపద, మత్స్య సంపద
3) మైనింగ్ మరియు క్వారియింగ్
4) పైవన్నియు

99. CSO విభజనలో గల ద్వితీయ రంగంలో భాగాలు

1) మాన్యు ఫాక్చరింగ్
2) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా
3) నిర్మాణము
4) పైవన్నియు

89.2 90.3 91.2 92.4 93.4 94.4 95.4 96.2 97.2 98.4 99.4



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



100. పారిశ్రామిక రంగం అనగా
1) ద్వితీయ రంగం + గనుల తవ్వకం
2) ప్రాథమిక రంగం + గనుల తవ్వకం
3) ద్వితీయ రంగం + వర్తకం, హోటళ్ళు, రెస్టారెంట్లు
4) పైవన్నియు

101. గనుల త్రవ్వకం దీనిలో భాగం
1) ప్రాథమిక రంగం
2) ద్వితీయ రంగం
3) తృతీయ రంగం
4) పైవన్నియు

102. గనుల త్రవ్వకం దీనిలో భాగం (Group-II 2008)
1) వ్యవసాయ రంగం
2) పరిశ్రమల రంగం
3) సేవల రంగం
4) పైవన్నియు

103. గనుల త్రవ్వకం దీనిలో భాగం
1) ప్రాథమిక రంగం
2) పరిశ్రమల రంగం
3) సేవల రంగం
4) 1 మరియు 2

104. భారతదేశంలో ఉత్పత్తి మదింపు పద్ధతి ఏ రంగంలో అవలంభిస్తున్నారు
1) ప్రాథమిక రంగం
2) రిజిష్టర్డ్ మాన్యుఫాక్చరింగ్ రంగం
3) నిర్మాణ రంగం (పట్టణాల్లో)
4 పైవన్నియు

105. ఆదాయ మదింపు పద్ధతి భారతదేశంలో ఏఏ రంగంలో అవలంభిస్తున్నారు
1) అన్ రిజిష్టర్డ్ మాన్యుఫాక్చరింగ్ రంగం
2) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా
3) సేవా రంగం
4) పైవన్నియు

106. భారతదేశంలో వ్యయమదింపు పద్ధతిని ఏ రంగంలో అవలంభిస్తున్నారు
1) నిర్మాణము (పట్టణాల్లో)
2) నిర్మాణం (గ్రామీణప్రాంతాల్లో)
3) మాన్యుఫాక్చరింగ్ (రిజిష్టర్డ్)
4) మాన్యుఫాక్చరింగ్ (అన్ రిజిష్టర్డ్)

107. భారతదేశంలో జాతీయ, తలసరి ఆదాయాలను మొదటిసారిగా గణించినది (Group-II 2008)
1) దాదాబాయ్ నౌరోజీ
2) P.C. మహల నోబిస్
3) V.K.R.V. రావు
4) అట్కిన్‌సన్

108. దాదాబాయ్ నౌరోజీ పేదరిక సమస్య ప్రాధాన్యతను నొక్కి చెప్పేందుకు జాతీయాదాయ లెక్కలను దీనిలో ప్రచురించెను
1) Poverty and un British Rule in India
2) Poverty in India
3) National Income in India
4) Planning and the poor

109. దాదాబాయ్ నౌరోజీ 1867-68 సంవత్సరానికి సంబంధించి జాతీయాదాయాన్ని అంచనావేసినప్పుడు జాతీయ, తలసరి ఆదాయాలు వరుసగా
1) రూ॥ 1689 కోట్లు, రూ॥ 62
2) రూ॥ 250 కోట్లు, రూ॥ 30
3) రూ॥ 240 కోట్లు, రూ॥ 25
4) రూ॥ 340 కోట్లు, రూ॥ 20

110. స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయాదాయాన్ని అంచనా వేసినవారు
1) విలియండిగ్బీ
2) ఫిండ్లే షిరాస్
3) ఆర్.సి.దేశాయ్
4) పైవారందరూ

111. "Wealth and Taxable capacity of India" అనే గ్రంథంలో జాతీయాదాయాన్ని అంచనా వేసినవారు
1) విలియండిగ్బీ
2) కె.టి.షా మరియు కంబట్టా
3) R.C. దేశాయ్
4) V.K.R.V. రావు

112. "Consumer Expenditure in India" అనే గ్రంథంలో జాతీయాదాయాన్ని అంచనావేసినది
1) విలియండిగ్బీ
2) కె.టి.షా మరియు కంబట్టా
3) R.C. దేశాయ్
4) V.K.R.V. రావు

100.1 101.1 102.2 103.4 104.4 105.4 106.2 107.1 108.1 109.4 110.4 111.2 112.3



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



113. స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయాదాయాన్ని శాస్త్రీయ పద్ధతిలో అంచనావేసిన ఘనత వీరికి దక్కింది
1) దాదాబాయ్ నౌరోజీ 2) V.K.R.V. రావు 3) P.C. మహల్ నోబిస్ 4) R.C. దేశాయ్

114. V.K.R.V. రావు అంచనాలలో (1931-32 సం॥కి) భారత జాతీయ, తలసరి ఆదాయాలు వరుసగా
1) రూ॥ 340 కోట్లు, రూ॥ 20 2) రూ॥ 1689 కోట్లు, రూ॥ 62
3) రూ॥ 8,710 కోట్లు, రూ॥ 225 4) రూ॥ 2,364 కోట్లు, రూ॥ 74

115. V.K.R.V రావుగారు జాతీయాదాయాన్ని గణించేందుకు ఉపయోగించిన పద్ధతులు
1) ఉత్పత్తి పద్ధతి మాత్రమే 2) ఉత్పత్తి, ఆదాయ పద్ధతి 3) ఉత్పత్తి, వ్యయపద్ధతి 4) ఆదాయ, వ్యయ పద్ధతి

116. స్వాతంత్ర్యానంతరం దేశం మొత్తానికి జాతీయాదాయాన్ని గణించిన జాతీయాదాయ కమిటీ అధ్యక్షుడు
1) పి.సి. మహల్ నోబిస్ 2) డి.ఆర్. గాడ్గిల్ 3) వి.కె.ఆర్.వి. రావు 4) సైమన్ కుజెనెట్స్.

117. భారత ప్రభుత్వం "జాతీయాదాయ కమిటీని" (High powered expert commettee) నియమించిన సంవత్సరం
1) 1949 2) 1951 3) 1954 4) 1965

118. జాతీయాదాయ కమిటీకి ఈ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన వీరి సహాయం లభించింది
1) సైమన్ కుజెనెట్స్ 2) J.R.N. స్టోన్ 3) డెర్క్సన్ 4) పై ముగ్గురు

119. 1948-49 సంవత్సరానికి జాతీయాదాయ కమిటీ అంచనా వేసినపుడు భారత తలసరి ఆదాయం
1) రూ॥ 20 2) రూ॥ 62 3) రూ॥ 225 4) రూ॥ 2,225

120. కేంద్ర గణాంక సంస్థ (CSO) యొక్క ప్రధాన కార్యాలయం ఎచ్చట కలదు
1) ముంబాయి 2) న్యూఢిల్లీ 3) కోల్‌కత్తా 4) పూనె

121. కేంద్ర గణాంక సంస్థ (CSO) జాతీయాదాయంను "National Accounts Statastics" (NAS) పేరుతో ఎప్పటినుంచి ప్రచురిస్తుంది
1) 1975 2) 1985 3) 1970 4) 1980

122. 1975 నుంచి కేంద్ర గణాంక సంస్థ ప్రచురించే "National Accounts Statastics" ను ఈ విధంగా పిలుస్తారు
1) White paper 2) Blue paper 3) Yellow paper 4) Red paper

123. రాష్ట్ర గణాంక వివరాల సేకరణలో ఒక ఏజెన్సీకి, మరొక ఏజెన్సీకి తేడాని సరిదిద్దేందుకు ఎవరి అధ్యక్షతన "జాతీయ గణాంక కమీషన్" నియమించబడింది
1) అమర్త్యసేన్ 2) రంగరాజన్ 3) సురేష్ టెండూల్కర్ 4) సుబ్బారావు

124. ప్రస్తుతం దేశంలో జాతీయాదాయాన్ని లెక్కించేది
1) NSSO 2) CSO 3) Planning Commision 4) Finance commision

125. జాతీయాదాయాన్ని గణించేటప్పుడు ఎదుర్కొనే సమస్య
1) సేవల లెక్కింపు సమస్య 2) ద్రవ్య మార్కెట్‌లోకి రాని వస్తు సేవల సమస్య
3) ఆదాయ లెక్కలు సక్రమంగా నిర్వహించకపోవుట 4) పైవన్నియు

126. ఈ అంశం ద్వారా జాతీయాదాయ ప్రాముఖ్యతను గ్రహించవచ్చు
1) ఆర్థిక వ్యవస్థలో వచ్చే వ్యవస్థాపరమైన మార్పులు గ్రహించేందుకు
2) వివిధ దేశాల ఆర్థిక స్థితిగతులు సరిపోల్చేందుకు
3) ఒకదేశంలో వేరువేరు కాలాల్లో ఆర్థిక పురోగాభివృద్ధిని సరిపోల్చేందుకు 4) పైవన్నియు

113.2 114.2 115.2 116.1 117.1 118.4 119.3 120.2 121.1 122.1 123.2 124.2 125.4 126.4



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



127. 1950 నుంచి 1980 మధ్యకాలంలో భారత జాతీయాదాయ వృద్ధిరేటు సుమారు 3.5% మాత్రమే ఉందని వ్యాఖ్యానించినది
1) దాదాబాయ్ నౌరోజి 2) పి.సి.మహల్ నోబిస్ 3) ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ 4) రంగరాజన్

128. హిందూ వృద్ధిరేటు అనగా
1) మొదటి మూడు దశాబ్దాల కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 3.5% ఉండుట
2) మొదటి మూడు దశాబ్దాల కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 4.5% ఉండుట
3) మొదటి మూడు దశాబ్దాల కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 5.5% ఉండుట
4) మొదటి మూడు దశాబ్దాల కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 6.5% ఉండుట

129. మనదేశంలో ఇప్పటివరకు జాతీయాదాయ వృద్ధిరేటు అత్యధికంగా నమోదైన సంవత్సరం
1) 2006-07 2) 2005-06 3) 2007-08 4) 1988-89

130. స్థిర ధరలలో 1988-89లో జాతీయాదాయ వృద్ధిరేటు
1) 10.3% 2) 9.7% 3) 12% 4) 13%

131. 1988-89 తర్వాత అత్యదిక వృద్ధిరేటు నమోదైన 2వ సందర్భమేది ?
1) 2006-07 2) 2005-06 3) 2007-08 4) 1988-89

132. ఇప్పటివరకు మనదేశంలో 9%, అంతకంటే ఎక్కువశాతం వృద్ధి నమోదైన సందర్భాలు
1) 2 2) 3 3) 5 4) 6

133. మనదేశంలో ఏ సంవత్సరంలో అతి ఎక్కువ ఋణాత్మక వృద్ధిరేటు నమోదైంది
1) 1979-80 2) 1972-73 3) 1965-66 4) 1957-58

134. ప్రణాళికల వారీగా పరిశీలించినప్పుడు అతి ఎక్కువ వృద్ధిరేటు నమోదైన ప్రణాళిక
1) 1వ 2) 8వ 3) 9వ 4) 10వ

135. అతి తక్కువ వృద్ధిరేటు నమోదైన ప్రణాళిక ఏది ?
1) 1వ 2) 2వ 3) 3వ 4) 9వ

136. 2010-11 సంవత్సరంలో అంచనావేయబడిన వృద్ధిరేటు
1) 5.7% 2) 8.6% 3) 7.7% 4) 9.5%

137. స్థిర ధరలలో భారత తలసరి ఆదాయం 2009-10 సంవత్సరంలో అంచనావేయబడిన మొత్తం
1) సుమారు రూ॥20,000 2) రూ॥33,000 3) రూ॥28,000 4) రూ॥50,000

138. 2010-11అడ్వాన్స్‌డ్ అంచనాలో ప్రస్తుత ధరలలో భారత తలసరి ఆదాయం
1) రూ॥60,000 2) రూ॥54,000 3) రూ॥29,000 4) రూ॥31,000

139. 2009-10 లో సత్వర అంచనాల్లో స్థిర ధరలలో భారత జాతీయాదాయం
1) 29,00,000 కోట్లు 2) 39,00,000 కోట్లు 3) 35,00,000 కోట్లు 4) 45,00,000 కోట్లు

140. ప్రస్తుత ధరలలో 2009-10 సంవత్సరానికి అంచనావేయబడిన భారత తలసరి ఆదాయం
1) రూ॥ 40,000 2) రూ॥ 46,000 3) రూ॥ 54,000 4) రూ॥ 39,000

141. ప్రస్తుతం జాతీయాదాయంలో అత్యధిక వాటానందించే రంగం (Group-II 2008)
1) ప్రాథమిక రంగం 2) ద్వితీయ రంగం 3) తృతీయ రంగం 4) స్థానిక రంగం

142. ప్రస్తుతం జాతీయాదాయంలో తృతీయరంగం నుంచి లభ్యమయ్యే వాటా సుమారు (Group-II 2008)
1) 50 శాతం పైన 2) 60 శాతం పైన 3) 70 శాతం పైన 4) 80 శాతం పైన

127.3 128.1 129.4 130.1 131.1 132.3 133.1 134.4 135.3 136.2 137.2 138.2 139.2
140.3 141.3 142.1



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



143. ప్రస్తుతం జాతీయాదాయంలో వివిధ రంగాలు అందించే వాటాలను బట్టి అవరోహణ క్రమంలో
1) ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలు 2) ద్వితీయ, ప్రాథమిక, తృతీయ రంగాలు
3) ద్వితీయ, తృతీయ, ప్రాథమిక రంగాలు 4) తృతీయ, ద్వితీయ, ప్రాథమిక రంగాలు

144. 1950-51లో జాతీయాదాయంలో అత్యధిక వాటానందించే ప్రాథమికరంగం యొక్క నేటి స్థానం
1) ప్రథమ స్థానం 2) ద్వితీయ స్థానం 3) తృతీయ స్థానం 4) చెప్పలేము

145. ఉపరంగాల వారీగా పరిశీలించినపుడు జాతీయాదాయంలో అత్యధిక వాటాను అందించే రంగం
1) వ్యవసాయం 2) మాన్యుఫాక్చరింగ్
3) వర్తకం, హోటళ్ళు, రవాణా, సమాచారం 4) ఫైనాన్స్, భీమా, రియల్ ఎస్టేట్

146. 2009-10 (Q) సత్వర అంచనాలలో జాతీయాదాయంలో ప్రాథమికరంగం వాటా సుమారు (Group-II 2008)
1) 17% 2) 25% 3) 30% 4) 35%

147. జాతీయాదాయంలో ప్రాథమికరంగం వాటా
1) 1/4వ వంతు 2) 1/5వ వంతు 3) 1/3వ వంతు 4) 1/2వ వంతు

148. జాతీయాదాయంలో అటవీసంపద వాటా సుమారు
1) 5% 2) 4% 3) 6% 4) 1% కంటే తక్కువ

149. జాతీయాదాయంలో 2006-07 నాటికి మాన్యుఫాక్చరింగ్ వాటా సుమారు
1) 15% 2) 20% 3) 25% 4) 10%

150. 1950-51లో GDP లో ప్రభుత్వరంగం వాటా సుమారు
1) 5% 2) 8% 3) 10% 4) 15%

151. నూతన ఆర్థిక సంస్కరణల వరకు GDP లో ప్రభుత్వరంగం వాటా
1) తగ్గుతూ వచ్చింది 2) పెరుగుతూ వచ్చింది 3) స్థిరంగా ఉంది 4) ఏదీకాదు

152. నేటికీ జాతీయాదాయంలో అత్యధిక వాటా ఈ రంగం నుంచి లభ్యమవుతుంది
1) ప్రైవేట్ రంగం 2) ప్రభుత్వ రంగం 3) మిశ్రమ రంగం 4) స్థానిక రంగం

153. GDPలో ప్రభుత్వరంగం వాటాలో అధిక వాటాను అందించేది
1) ప్రభుత్వ పాలన 2) డిపార్ట్‌మెంటల్ ఎంటర్ ప్రైజెస్
3) నాన్ డిపార్ట్‌మెంటల్ ఎంటర్ ప్రైజెస్ 4) ఏదీకాదు

154. ప్రణాళికలు ప్రారంభమయిన తరువాత GDP లో గ్రామీణరంగం అందించే వాటా
1) తగ్గుతూ వచ్చింది 2) తగ్గుతున్నప్పటికీ సగంకంటే ఎక్కువ వాటాను అందిస్తుంది
3) తగ్గుతూ వచ్చుటయే కాక సగంకంటే తక్కువ వాటాను అందిస్తుంది
4) పెరుగుతూ వచ్చింది

155. ప్రస్తుతం GDP లో ఎక్కువ వాటాను అందించే రంగం
1) గ్రామీణరంగం 2) పట్టణరంగం 3) మెట్రోపాలిటిన్ సిటీస్ 4) స్థానిక రంగం

156. "కేంద్ర గణాంక సంస్థ" ప్రకారం ఒక సంస్థ ఏదైనా చట్టం కింద నమోదయి ఉండుటగాని, ప్రతి సంవత్సరం ఆస్తి అప్పుల పట్టీని తయారుచేస్తుండటం గాని చేసే సంస్థ
1) అవ్యవస్థీకృత రంగం 2) వ్యవస్థీకృత రంగం 3) సొంత వ్యాపారం 4) ఏదీకాదు

143.4 144.3 145.3 146.1 147.2 148.4 149.1 150.2 151.2 152.1 153.3 154.3 155.2 156.2



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



157. స్వాతంత్ర్యానంతరం NDP లో వ్యవస్థీకృత రంగం వాటా
1) పెరుగుతూ వచ్చింది 2) పెరుగుతూ వస్తున్నప్పటికీ NDPలో సగంకంటే తక్కువగా ఉంది
3) పెరుగుతూ వస్తున్నప్పటికీ NDPలో సగంకంటే ఎక్కువగా ఉంది 4) తగ్గుతూ వస్తుంది

158. రంగాల వారీగా పరిశీలించినపుడు జాతీయాదాయంలో అతి తక్కువ వాటా ఏ వ్యవస్థీకృత రంగం నుంచి లభిస్తుంది
1) వ్యవసాయరంగం 2) పరిశ్రమల రంగం 3) సేవారంగం 4) 2 మరియు 3

159. గ్రామీణ GDPలో వచ్చిన నిర్మాణాత్మక మార్పులను అధ్యయనం చేసినవారు. (NCAER కి చెందినవారు)
1) అబ్రహం మరియు గురుస్వామి 2) మహేంద్రదేవ్ మరియు రవి
3) రాజేశ్‌శుక్లా మరియు సిద్ధిఖి 4) పైవారందరూ

160. 2007-08 నాటికి గ్రామీణ GDPలో అత్యధిక వాటాను అందించే రంగం
1) వ్యవసాయం 2) పరిశ్రమలు 3) సేవలు 4) స్థానికరంగం

161. 2007-08 నాటికి గ్రామీణ GDPలో అత్యల్ప వాటాను అందించే రంగం
1) వ్యవసాయం 2) పరిశ్రమలు 3) సేవలు 4) స్థానికరంగం

162. గ్రామీణ GDPలో నిర్మాణాత్మకమైన మార్పులు
1) సంభవిస్తున్నాయి 2) సంభవించలేదు
3) సంభవిస్తున్నప్పటికీ వ్యవసాయమే ప్రథమ స్థానంలో ఉంది
4) సంభవిస్తున్నప్పటికీ సేవలరంగం ప్రథమ స్థానంలో ఉంది

163. రెండు రంగాల నమూనాలో (Two sector Model) రంగాలు
1) దేశీయరంగం, విదేశీరంగం 2) వ్యవసాయరంగం, పారిశ్రామికరంగం
3) పొదుపురంగం, పెట్టుబడిరంగం 4) గృహరంగం, సంస్థలరంగం

164. రెండు రంగాల ఆర్థిక వ్యవస్థకు (Two sector Model) సంబంధించి లక్షణమేది
1) నియమిత ఆర్థిక వ్యవస్థ (closed economy) 2) ప్రభుత్వ పాలన ఉండదు
3) ఈ నమూనా వాస్తవానికి దూరంగా ఉంటుంది 4) పైవన్నియు

165. రెండు రంగాల నమూనాలో గృహరంగం నుంచి ఉత్పత్తి కారకాలు సంస్థల రంగానికి ప్రవహించగా, సంస్థల రంగం నుంచి వస్తుసేవలు గృహరంగానికి ప్రవహించడాన్ని
1) వాస్తవ ప్రవాహం 2) ద్రవ్య ప్రవాహం 3) ఉత్పత్తి కారక, వస్తు మార్కెట్ 4) 1 మరియు 3

166. రెండు రంగాల నమూనాలో సంస్థల నుంచి కుటుంబాలకు కారక ప్రతిఫలాలు ప్రవహించగా, కుటుంబాల నుంచి సంస్థలకు వస్తుసేవలపై వ్యయం ప్రవహించడాన్ని ఈ విధంగా పిలుస్తారు
1) వాస్తవ ప్రవాహం 2) ద్రవ్య ప్రవాహం
3) కారక మరియు వస్తుసేవలపై చేసే వ్యయ ప్రవాహం 4) 2 మరియు 3

167. రెండు రంగాల నమూనాలో కుటుంబాలు, సంస్థలు తమకొచ్చిన ఆదాయాన్నంతా వ్యయం చేయకుండా పొదుపుచేసే స్థితి
1) సంపూర్ణ వ్యయ ఆర్థిక వ్యవస్థ 2) మిత వ్యయ ఆర్థిక వ్యవస్థ
3) పొదుపు, పెట్టుబడుల ఆర్థిక వ్యవస్థ 4) 2 మరియు 3

157.2 158.1 159.3 160.1 161.3 162.3 163.4 164.4 165.4 166.4 167.4



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



168. రెండు రంగాల నమూనాలో పొదుపు అనేది (Group-II 2008)
1) ఆదాయ ప్రవాహాన్ని తగ్గిస్తుంది (leakage to circular flow of income)
2) ఆదాయ ప్రవాహాన్ని పెంచుతుంది (Injection to circular flow of income)
3) ఆదాయ ప్రవాహాన్ని పెంచును మరియు తగ్గించును 4) ప్రభావం చూపదు

169. రెండు రంగాల నమూనాలో పెట్టుబడి
1) ఆదాయ ప్రవాహాన్ని తగ్గిస్తుంది (leakage to circular flow of income)
2) ఆదాయ ప్రవాహాన్ని పెంచుతుంది (Injection to circular flow of income)
3) ఆదాయ ప్రవాహాన్ని పెంచును మరియు తగ్గించును 4) ప్రభావం చూపదు

170. రెండు రంగాల నమూనాలో ఆదాయం సమతౌల్యంలో ఉండేందుకు నిబంధన (Group-II 2008)
1) పొదుపు > పెట్టుబడి (S > I) 2) పెట్టుబడి > పొదుపు (I > S)
